16-5Pg1exHMNWJQE.qxd:16-5Pg1exHMNWJQE.qxd 1/1/02 6:49 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం : fb.com/vaartha
Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
16-5-2024 గురువారం సంపుటి: 30 సంచిక: 106 పేజీలు: 12 వెల: 6.50

జెసి ప్రభాకర్‌రెడ్డికి తీవ్ర అస్వస్థత 2లో

గర్భస్థ శిశువుకూ జీవించే హక్కుంది: సుప్రీం 5లో

# 81.86% పోలింగ్

దర్శి(అసెంబ్లీ): 90.91%
తిరుపతి: 63.32%
ఒంగోలు(లోక్‌సభ): 87.06%
విశాఖ: 71.11%
4శాతం పెరిగిన ఓటింగ్: సిఇఓ మీనా

**విజయవాడ,మే15,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ఎన్నికల్లో చివరి లెక్కలను అనుసరించి 81.86శాతం పోలింగ్ నమోదైందని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి(సీఈవో) ముఖేష్ కుమార్ మీనా తెలిపారు. దాదాపు తమ




అంచనాలకుఅనుగుణంగానే పోలింగ్ శాతం ఉందన్నారు. ఈవీఎంల ద్వారా 80.66 శాతం, పోస్టల్ బ్యాలెట్‌తో 1.2శాతం పోలింగ్ నమోదైందని చెప్పారు. బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో తుదిపోలింగ్ శాతం వివరాలను అధికారికంగా ఆయన వెల్లడించారు. 3500కేంద్రాల్లో సాయంత్రం ఆరు గంటలు దాటిని తరువాత కూడా పోలింగ్ కొనసాగిందని వివరించారు, అఖరి పోలింగ్ కేంద్రంలో రాత్రి రెండుగంటలకు ముగిసిందని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇవిఎం >>2



బుధవారం వివరాలు వెల్లడిస్తున్న హేమచంద్రారెడ్డి

## నేటి నుంచి ఎపి ఇఎపి సెట్ పరీక్షలు

**గుంటూరు విద్య,మే 15,ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ ఇంజనీరింగ్ అగ్రికల్చర్ ఫార్మసీ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ 2024పరీక్షలు రాష్ట్రవ్యాప్తంగా గురువారం నుంచి ఆన్‌లైన్ విధానంలో ప్రారంభం కానున్నాయి. జెఎన్‌టియుకె ఈ ఏడాది ఈ పరీక్షలు నిర్వహించనుంది. గత ఏడాది అనంతపురం జెఎన్‌టియు నిర్వహించింది. ఇప్పటికే పరీక్షల నిర్వహణకు అవసరమైన సమగ్ర ఏర్పాట్లను పూర్తిచేసినట్లు జెఎన్‌టియుకె ఉపకులపతి జివిఆర్ ప్రసాదరాజు వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 16,17తేదీల్లో అగ్రికల్చర్ ఫార్మసీ విభాగాలకు జరిగే పరీక్షలకు 87,419మంది హాజరుకానున్నారు. ఈనెల 18నుంచి 23వరకు జరిగే ఇంజనీరింగ్ పరీక్షలకు 2,73,010 మంది అభ్యర్థులు హాజరుకానున్నారు. అగ్రికల్చర్ ఫార్మసీ, ఇంజనీరింగ్ రెండు విభాగాలకు సంబంధించి రాష్ట్రవ్యాప్తంగా 1211మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. మొత్తం 3,61,640మంది ఈఏపి ఈసెట్‌కు హాజరుకానున్నారు. బాపట్లలోని బాపట్ల ఇంజనీరింగ్‌కళాశాల్లో 1195మంది, చీరాల సెయింట్ ఆన్స్ ఇంజనీ >>2

## తాడిపత్రిలో 144 సెక్షన్

**తాడిపత్రి, మే 15, ప్రభాతవార్త:** తాజా మాజీ ఎమ్మెల్యేల మధ్య తలెత్తిన ఉద్రిక్త వాతావరణంతో మంగళవారం సాయంత్రం పట్టణం అట్టుడికి పోయింది. పోలీసులు విఫలయత్నం చేసినా దాదాపు 3 గంటల పాటు రాళ్లదాడులు కొనసాగడంతో ఏమి జరుగుతోందో తెలియని పరిస్థితి నెలకొంది. పోలీసులు కట్టడి చేయలేకపోయినా అల్లరిమూకలకు ఒపిక నశించి వెనుదిరిగారని పట్టణ వాసులు పేర్కొంటున్నారు. చివరికి డీఐజీ, ఎస్పీ స్థాయి పోలీసు ఉన్నతాధికారులు రంగప్రవేశం చేసి పెద్ద ఎత్తున పోలీసు బలగాలను మోహరించడంతో ఉద్రిక్త వాతావరణం >>2

# ఇంకా తొలగని ఉద్రిక్తత

భయాందోళనల్లో ప్రజలు
భారీగా పోలీసులు, కేంద్ర బలగాల మొహరింపు
పల్నాడు, అనంతపురం, తిరుపతిలో 144 సెక్షన్ అమలు
అఖిలప్రియ బాడీగార్డ్ హత్యకు యత్నం
ముగ్గురు ఎమ్మెల్యేల గృహ నిర్బంధం



బుధవారం పల్నాడులో గస్తీ కాస్తున్న పోలీసులు,



తాడిపత్రి పట్టణంలో మొహరించిన పోలీసులు

**ప్రభాతవార్త / న్యూస్ నెట్‌వర్క్**

ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికలు గతంలో ఎన్నడూ లేని విధంగా విభిన్నమైన రీతిలో ఉద్రిక్త వాతావ రణంలో కొనసాగాయి. ప్రచారపర్వం ప్రారం భమైన నాటి నుంచి పోలింగ్ ముగిసే వరకు యుద్ధ వాతావరణం నెలకొంది. పోలింగ్ ముగి సిన మరుక్షణం నుంచి పరస్పరదాడులు మొదలయ్యాయి. ముఖ్యంగా రాయలసీయ, పల్నాడు జిల్లాల్లో పరిస్థితి ఉద్రిక్తతంగా మారింది. ఏ క్షణంలో ఎక్కడ అల్లర్లు జరుగుతాయో అన్న భయంతో ప్రజలు బయటకు రావడం లేదు. దీనితో పలు ప్రాంతాలు కర్ఫ్యూ వాతావరణాన్ని తలపించాయి. రాష్ట్రంలో జరుగుతున్న విధ్వంసకాండను చూసి ఎన్నికల కమిషన్ సైతం ఆందోళన వ్యక్తం చేసింది. రాష్ట్రంలో జరుగుతున్న విధ్వంసకాండపై వివరణ ఇవ్వడానికి న్యూఢిల్లీ రావాలని రాష్ట్ర డిజిపికి. చీఫ్ సెక్రటరీకి నోటీసులు పంపించింది. పెద్ద సంఖ్యలో కేంద్ర బలగాలను రాష్ట్రానికి పంపించింది. రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో 144 నిషేదాజ్ఞలు అమలుచేస్తున్నారు. బుధవారం కూడా చెదురుముదురు ఘటనలు చోటుచేసుకున్నాయి. వెంటనే పోలీసు బలగాలు అక్కడికి చేరుకుని పరిస్థితిని చక్కదిద్దాయి. పల్నాడులో సిట్టింగ్ వైసీపీ ఎమ్మెల్యేలు ముగ్గురిని పోలీసులు గృహ నిర్బంధం చేశారు, వారిని ఇంటినుంచి బయటకు రాకుండా భారీ బందోబస్తును ఏర్పాటుచేశారు. గురజాలలో కాసు మహేశ్‌రెడ్డి, నరసరావుపేటలో గోపిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మాచర్లలో పిన్నెల్లి రామకృష్ణారెడ్డితోపాటు ఆయన సోదరుడు వెంకట్రామిరెడ్డిని తెల్ల >>2




# అర్జెంటుగా రండి

సిఎస్, డిజిపికి ఇసి సమన్లు

ఎన్నికల అనంతర పరిణామాలపై ఆగ్రహం

**విజయవాడ,మే15,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ఎన్నికల అనంతరం రాజకీయంగా ప్రధాన పార్టీల నడుమ పరస్పర హింసాత్మకదాడులు చోటు చేసుకుంటున్నాయి. పోలింగ్ ముగిసి మూడు రోజులవుతున్నా, ఇవి పెచ్చుమీరడంతో కేంద్ర ఎన్నికల సంఘం రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి(సీఎస్) కెఎస్ జవహర్‌రెడ్డి, డీజీపీ హరీశ్‌కుమార్ గుప్తాకు >>2

# నా స్నేహితుల్లో ఎక్కువ మంది ముస్లింలే..

## దేశంలో చిన్న పార్టీలకు మనుగడలేదు: మహారాష్ట్ర ప్రచారంలో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, మే 15:** చిన్నపార్టీలకు దేశంలో మనుగడలేదని, మహారాష్ట్రలోని శివసేన పార్టీ పరిస్థితి ఎలా ఉందో ఓటర్లుగమనించాలని ప్రధాని నరేంద్రమోడీ పేర్కొన్నారు. మండు వేసవిలో మహారాష్ట్రలో ప్రచారానికి వచ్చిన మోడీ శివసేన లక్ష్యంగా విమర్శలు గుప్పించారు. బాలాసాహెబ్ థాకరే పార్టీ స్థాపించినపుడే కాంగ్రెస్ వెంటనడిస్తే శివసేనకు ఇక పతనమేనని స్పష్టంచేసారని మోడీ గుర్తుచేసారు. మహారాష్ట్ర ప్రజలు నకిలీ శివసేనను శిక్షించాలని నిర్ణయించుకున్నారని, కాంగ్రెస్‌ముందు మోకరిల్లిన శివసేన నిజమైన శివసేన కానేకాదనిమోడీ ఉద్ధవ్‌థాకరేనుద్దేశించి పరోక్ష విమర్శలుచేసారు. చిన్న పార్టీలన్నీ కూడా ఎన్నికల తర్వాత కాంగ్రెస్ పార్టీలో విలీనం అయిపోతాయని మోడీ ప్రకటించారు. పీడిత తాడితప్రజల హక్కుల పరిరక్షణకు మోడీ చౌకీదార్‌గా పనిచేస్తారని, వారిని ఎట్టిపరిస్థి తుల్లోను అణిచివేతకు గురికానీయబోమని అన్నారు. బడ్జెట్‌ను మతప్రాతిపదికన విభజించడం ప్రమాదకరమైనదని అయితే కాంగ్రెస్‌కు మైనార్టీ అంటే వారికి ఎంతో ప్రియమైన ఓటుబ్యాంకుగా భావిస్తారని అన్నారు. హిందూ ముస్లింలమధ్య చీలిక తెచ్చి సార్వత్రిక ఎన్నికల్లో లబ్దిపొందాలని



చూస్తున్నారని తనపై విపక్షాలు చేస్తున్న విమర్శలకు మోడీ కౌంటర్ ఇచ్చారు. దేశప్రజలు తనకు ఓటువేస్తారనే విశ్వాసం తనకు ఉందని హిందూ ముస్లిం అంటూ మాట్లాడినరోజే నేను నా ప్రజాజీవితంలో తన సామర్థ్యం కోల్పోయినట్లవుతుందని ప్రకటించారు. హిందూ ముస్లింలను వేరువేరుగాచూడలేనని, అది నా అభిమతమని అన్నారు. తాను ముస్లింలకు వ్యతిరేకి కాదని, జొరబాటుదారులు, అధిక సంతానం ఉన్నవారు అన్న పదాలపై మోడీ స్పందించారు. తాను ఎప్పుడూ కూడా నిరుపేద కుటుంబానికి సంబంధించే మాట్లాడానని, హిందూముస్లిం చీలికవ్యాఖ్యలుచేసే అదే నా ప్రజాజీవితం >>2

# హింసాకాండపై ఇసికి మంత్రుల ఫిర్యాదు

**విజయవాడ,మే15,ప్రభాతవార్తప్రతినిధి:** నేరాలు చేయడం, హింసాత్మక ఘటనలకు పాల్పడటం వాటిని, ఇతరులపైకి నెట్టడం టీడీపీకి సర్వసాధారణంగా మారిందని మంత్రులు అంబటి రాంబాబు. జోగి రమేష్, మెరుగు నాగార్జున, మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య(నాని), ఎంఎల్‌సీ లేళ్ళ అప్పిరెడ్డి ఆరోపించారు. వ్యవస్దలను మేనేజ్‌జేయడంలో ఆరితేరిన చంద్రబాబు ఈసీ, పోలీసు వ్యవస్దను తన చెప్పు చేతల్లో పెట్టుకుని ఆడిస్తున్నాడన్నారు. ఈసీ ఏకపక్షంగా మారిందన్నారు. పోలింగ్ తరువాత హింసాత్మక ఘటనలపై పోలీసు, ఈసీ పెదవి విప్పడం లేదన్నారు. తాము రాష్ట్రంలో అల్లరుల విషయంపై ఈసీకి ఫిర్యాదు చేసామన్నారు. ఈసీ రాజ్యాంగ వ్యవస్దను నాశనం చేస్తుందన్నారు. అల్లర్లపై పోలీసు వ్యవస్ద దరిద్రంగా ఉన్నందునే డీజీపీని ఢిల్లీ రమ్మన్నారనే విషయం గుర్తుంచుకోవాలన్నారు. ఎన్నికల తరువాత అరాచకాలు సృష్టించి టీడీపీ సీఎం జగన్ ఘన విజయాన్ని నియంత్రించలేదన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో ఎన్నికల ఫలితం స్పష్టం కావడంతో టీడీపీ వర్గాలు ఢీలా పడ్డారన్నారు. అల్లర్లు జరగకుండా చూడాలని ఈసీని కోరామన్నారు. మేము గెలుపు బాటలో ఉన్నామని, తాము ఎవ్వరికి జంకవలసిన అవసరంలేదన్నారు. అయినప్పటికి చాలా ఓర్పుగా వ్యవహరిస్తున్నామన్నారు. వైకాంగ్రెస్ గెలుపు ఖాయమైందన్నారు. అనుకున్న లక్ష్యాలకు అనుగుణంగా మేజార్టీ సీట్లు సాధిస్తామన్నారు. సీఎం ప్రజలపై పెట్టుకున్న నమ్మకం ఒమ్ముకాదన్నారు. అంబటి రాంబాబు మాట్లాడుతూ సత్తెనపల్లిలో ఎన్ని అరాచకాలు చేసినా తాను ఘన విజయం సాధిస్తానన్నారు.

## హింసాత్మక ఘటనలకు పాల్పడిన వారిపై

# కఠిన చర్యలు

## డిజిపి హరీశ్ కుమార్ గుప్తా



**విజయవాడ,మే15,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఎన్నికల తరువాత హింసాత్మక ఘటనలకు బాధ్యులెవ్వరైన ఉపేక్షించేది లేదని ఏపీ డీజీపీ హరీశ్‌కుమార్ స్పష్టం చేసారు. ఎన్నికల అనంతరం కొన్ని నియోజకవర్గాల్లో అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకుంటున్నాయని తెలిపారు. వీటిని దాదాపు పూర్తి అదుపు చేసామన్నారు. ఇటువంటి ఘటనలను ప్రోత్సహించే వారు ఎటువంటి ఉన్నత స్దాయి హోదాలో ఉన్నా సహించమన్నారు. బుధవారం డీజీపీ హరీష్ కుమార్ బుధవారం రాష్ట్రంలో ఎన్నికల అనంతర శాంతి భద్రతల పరిస్దితులపై సమీక్షను నిర్వహించారు. హింసాత్మ ఘటనలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని రేంజీ డిఐజీలు ,ఎస్పీలు, క్షేత్రస్దాయి ఉద్యోగులకు ఆదేశాలు జారీ చేసారు. చట్టంను అతిక్రమించిన వారు ఎంతటి వారైనా ఉపేక్షించవద్దని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు. సమస్యాత్మక ప్రాంతాల్లో ఇప్పటికే అదనపు భద్రతా బలగాలను పంపించినట్లు డీజీపీ తెలిపారు. ఆయా ప్రాంతాల్లో 144 సెక్షన్ విధించి, రాజకీయ పార్టీల నేతలను హౌస్ అరెస్ట్ చేసి వారి భద్రతలను కట్టుదిట్టం చేసినట్లు వివరించారు. జమ్మలమడుగు, తాడిపత్రి, పల్నాడు, తిరుపతి, ఏలూరు ప్రాంతాల్లో అధికార, ప్రతిపక్షాల మధ్య దాడులు తీవ్ర ఉద్రిక్తతలకు దారి తీసాయి. దీంతో పోలీసులు గట్టి చర్యలు చేపట్టారు. పలు ప్రాంతాల్లో బాధ్యులను అదుపులోకి తీసుకుని కేసులు నమోదు చేసారు. పల్నాడు ఘటనలకు సంబంధించి మాచర్ల ఎంఎల్ఏ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి. నరసరావుపేట ఎంఎల్ఏ కాసు మహేశ్‌రెడ్డి. గురజాల ఎంఎల్ఎలను గృహ నిర్బంధంలో ఉన్నారు. సామాన్యుల జీవనానికి ఎటువంటి ఆటంకాలు కలిగించబోమన్నారు. తెనాలిలో ఓటరును కొట్టిన ఎంఎల్ఏ అన్నాబత్తుని పైన క్రిమినల్ కేసు నమోదు చేసినట్లు తెలిపారు. సున్నిత ప్రాంతాల్లో శాంతిభద్రతలను అదుపులో ఉంచడానికి చర్యలు తీసుకున్నామన్నారు. అల్లర్లుకు కారణమైన పలువురిని అదపులోకి తీసుకున్నామన్నారు.

## సిసోడియా రిమాండు పొడిగింపు 2లో

## విశాఖలో 22,23న అంతర్జాతీయ జీవవైవిధ్య దినోత్సవం 3లో

## రెండు ప్రమాదాల్లో నలుగురు మృతి

చిత్తూరు జిల్లాలో దుర్ఘటనలు

**చిత్తూరు, మే 15 ప్రభాతవార్త:** చిత్తూరు జిల్లాలో వివిధ ప్రాంతాల్లో జరిగిన రోడ్డు ప్రమాదాల్లో బుధవారం నలురువు వ్యక్తులు మృతి చెందారు. చిత్తూరు రూలర్ మండలం ఎన్ఆర్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలో చిత్తూరు-తిరుత్తణి రోడ్డులో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు ప్రాణాలు కొల్పోగా బంగారుపాళ్యం మండలం మొగిలి వద్ద బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు మృతి చెందారు. వివరాలిలా వున్నాయి. చిత్తూరు రూరల్ మండలం చిత్తూరు-తిరుత్తణి రహదారిలో తాళంబేడు క్రాస్ వద్ద ఈచర్ వాహనం ద్విచక్రవాహనంను ఢీకొనడంతో జిడినెల్లూరు మండలం ఆవులకొండ గ్రామంకు చెందిన అగ్జర్‌ఆలీ(19), గాజీ అబ్బాస్(20)లు మృతి చెందారు. వీరు ద్విచక్రవాహనంలో చిత్తూరు నుండి ఎన్ఆర్ పేటకు వస్తుండగా వేగంగా వెళ్తున్న టాటా ఎసి వాహనంను ఓవర్‌టేక్ చేసుకొంటూ ముందుకు వెళ్తున్న సమయంలో ఎదురుగా వస్తున్న ఈచర్ వాహనం ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో అగ్జర్ ఆలీ, గాజీ అబ్బాస్‌లు అక్కడికక్కడే మృతి చెందారు. బంగారుపాళ్యం మండలం మొగిలివద్ద బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందారు. బంగారుపాళ్యం మండల పరిధిలో చిత్తూరు-బెంగళూరు రహదారిలో మొగిలి వద్ద ముందు గడ్డి వేసుకొని ఒక >>2

# కోట చేరే రాజు ఎవరో?



పోటెత్తిన ఓటు దేనికి సంకేతం!
అర్థరాత్రి దాకా ఓటింగ్ సరికొత్త రికార్డు
తెలంగాణ జిల్లాల నుంచి వెల్లువలా వచ్చిన ఓటర్లు



**ప్రభాతవార్త / న్యూస్ నెట్‌వర్క్**

ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికల పోలింగ్ రికార్డు స్థాయిలో జరిగింది. అర్థరాత్రి రెండు గంటల వరకు పోలింగ్ కొనసాగిందంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. దర్శిలో ఏకంగా 90.91 శాతం పోలింగ్ నమోదు అయ్యింది. అనకాపల్లి, అనంతపురం, నంద్యాల, పల్నాడు, బాపట్ల, ప్రకాశం, చిత్తూరు, కోనసీమ, కాకినాడ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణ, సత్యసాయి జిల్లాలో 80 నుంచి 87 శాతం వరకు పోలింగ్ జరిగింది. ఏడు గంటలకు పోలింగ్ ప్రారంభం అయితే తెల్లవారు జామున ఆరుగంటల నుంచి కేంద్రాల వద్ద క్యూలు ఏర్పడ్డాయి. గిరిజన ప్రాంతాల్లో ఐదు నుంచి పది కిలోమీటర్లు నడిచివెళ్లి మరీ ఓట్లు వేశారు. ఇక హైదరాబాద్‌తో పాటు తెలంగాణలోని వివిధ జిల్లాల నుంచి ఓటర్లు వెల్లవలా తరలివెళ్లారు. ఎక్కడ చూసినా పండుగ సందడి కనిపించింది. ఓటర్లు కసిగా మరీ ఓట్లు వేశారన్న విషయం పోలింగ్ శాతాన్ని బట్టి అర్థం చేసుకోవచ్చు. అయితే ఈ ఓట్లు ఎవరికి పడ్డాయన్న విషయంలో భిన్నమైన వాదనలు కొనసాగుతున్నాయి. ప్రధాన రాజకీయ పక్షాలైన వైసీపీ, తెలుగుదేశం, బిజెపి, జనసేన, కాంగ్రెస్ పార్టీలు ఎవరికి తమకు అనుకూలంగా పోలింగ్ జరిగిందని అంచనాలు వేసుకుంటున్నారు. జగన్ అమలుచేసిన సంక్షేమ పథకాలకు ఓటర్లు ఆకర్శితులై పోలింగ్‌లో పాల్గొన్నారని అధికారపార్టీకి చెందిన నేతలు, ఆ పార్టీఅభిమానులు పేర్కొంటున్నారు. >>2

16-5pg2exHMNWJQE.qxd:16-5pg2exHMNWJQE.qxd 1/1/02 6:50 AM Page 1





పెరిగిన ధరలకు వ్యతిరేకంగా గువాహాతిలో బుధవారం ఆందోళన చేస్తున్న విద్యార్థులు

# ఇంకా తొలగని ఉద్రిక్తత

>> వారు జామునుంచి హౌస్ అరెస్ట్ చేశారు. బయటివారిని లోనికి రాకుండా కట్టడి చేశారు. పరిస్థితి పూర్తిగా అదుపులోకి వచ్చే వరకు హౌస్ అరెస్టు కొనసాగుతాయని పోలీసు అధికారులు స్పష్టం చేశారు. నిషేధాజ్ఞలు అమలులో ఉండ టంతో ముగ్గురి కంటే ఎక్కువ మంది గుమికూడి ఉండకూడదని ఎస్పీ బిందుమాధవ్ హెచ్చరిం చారు. ఆళ్లగడ్డలో అఖిల ప్రియ బాడీగార్ నిఖిల్‌పై రాత్రి సమయంలో హత్యాయత్నం జరిగింది. రోడ్డుపై నిలబడి ఉన్న అతనిని కారుతో వచ్చి ఢీకొట్టారు. దీనితో ఆయన పైకి ఎగిరి కారు వెనుక పడ్డారు. వెంటనే కారులో నుంచి దిగిన ముగ్గురు దుండగులు ఇనుపరాడ్లతో దాడి చేశారు. కారు ఢీకొట్టడం వల్ల గాయాలు అయినా తట్టుకుని నిఖిల్ లేచి పరిగెత్తి ఇంట్లోకి వెళ్లిపోయారు. తీవ్రగాయాలు కావడంతో నిఖిల్‌ను నంద్యాలలోని ఆసుపత్రికి తరలించారు. కారుతో ఢీకొట్టిన దృశ్యాలు రికార్డు కావడంతో పోలీసులు నిందితులను పట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఈ ఘటనకు సంబం ధించి ఎవీ సుబ్బారెడ్డితో పాటు అయిదుగురిపై పోలీసులు కేసు నమోదు చేశారు. మరోపక్క సచివాలయంలో డీజీపీ హరీశ్‌కుమార్ గుప్త, ఇంటెలిజెన్స్ ఏడీజీ కుమార్ విశ్వజిత్‌లతో చీఫ్ సెక్రటరీ జవహర్‌రెడ్డి రాష్ట్రంలో శాంతిభద్రతలపై సమీక్ష నిర్వహించారు. పోలింగ్ అనంతరం జరిగిన ఘటనలపై ఎన్నికల కమిషన్ సీరియస్ కావడంతో ఈ సమీక్షను నిర్వహించారు. న్యూఢిల్లీలో ఎన్నికల కమిషన్‌కు వివరణ ఇవ్వడానికి రాష్ట్రంలో జరిగిన ఘటనపై చర్చిం చారు. ఎక్కడ లోపం జరిగిందన్న అంశంపై ప్రధానంగా చర్చ జరిగింది. తిరుపతిలోని పద్మావతి మహిళాయూనివర్శిటీ పరిధిలో జరిగిన ఘర్షణల్లో గాయపడి ఆసుపత్రిలో చేరిన చంద్రగిరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బుధవారం డిశ్చార్జి అయ్యారు. తనపై పథకం ప్రకారం దాడి చేశారని. ఉప ఎన్నికల కోసం తనను అంతమొందించాలని కుట్రపన్నా రని ఆయన ఆరోపించారు. తనపై కత్తితోను, సుత్తితోను దాడికి ప్రయత్నించారని, సుత్తి దెబ్బ తలపై కాకుండా భుజంపై తగలడంతో ప్రాణాపాయం తప్పిందని ఆయన అన్నారు. గన్‌మెన్ లేకపోతే తాను వారి దాడిలో చని పోయి ఉండేవాడినని నాని అన్నారు. కాగా తన భర్తపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తూ తిరుపతిలో నాని భార్య సుధారెడ్డి ఎదుట బైఠాయించారు. వైఎస్సార్ కడప జిల్లా జమ్మలమడుగులో ఇరువర్గాల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొనడంతో ఉద్రిక్తత ఏర్పడింది. భారీగా మోహరించిన పోలీసులు 144 సెక్షన్ విధించి పరిస్థితిని చక్కదిద్దారు. నిడిజువ్విలో వైసీపీ అభ్యర్థి సుధీర్‌రెడ్డి, దేవగుడిలో బీజేపి అభ్యర్థి ఆదినారాయణరెడ్డిని, కడపలో తెలుగుదేశం పార్టీకి చెందిన భూపేష్‌రెడ్డిని గృహ నిర్బంధం చేశారు. కాగా వరుసగా జరుగుతున్న ఘటనలను దృష్టిలో ఉంచుకుని కడపలో అభ్యర్థులకు హైసెక్యూరిటీ కల్పించారు. ఆదినారాయణరెడ్డికి, భూపేష్‌రెడ్డికి, డాక్టర్ మూలే సుధీర్‌రెడ్డికి 2 ప్లస్ 2 నుంచి 4 ప్లస్ 4కు భద్రత పెంచారు. రాష్ట్రంలో దాడులు జరుగుతుండం చూడాలని, అల్లర్లకు కారణమైన బాధ్యులపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతూ వైసీపీ నేతలు ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, మంత్రులు మేరుగ నాగార్జున, అంబటి రాంబాబు, మాజీ మంత్రి పేర్నినానిలు డిజిపి హరీష్‌కుమార్ గుప్తను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఏలూరు తూముకుంట వద్ద తెలుగుదేశం, వైసీపీ వర్గాలు బాహాబాహీకి దిగాయి. పోలింగ్ కేంద్రం వద్ద జరిగిన వివాదం చివరకు ఘర్షణలకు దారితీసింది. ఈ ఘటనలో ఇద్దరికి తీవ్రగాయాలు కావడంతో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మళ్లీ అక్కడ ఇరువర్గాలు చేరడంతో లాఠీ ఛార్జి చేసి ఇరువర్గాలను పోలీసులు చెదరగొట్టారు.

# కోట చేరే రాజు ఎవరో?

>> అభివృద్ధి కొరవడిందని, అరాచకం పెరిగిందని అధికార పార్టీకి చరమగీతం పాడేందుకు వెల్లువలా ఓటర్లు తరలివచ్చారని ప్రతిపక్షాలు భావిస్తున్నాయి. అయితే ఓటర్లు మాత్రం ఎవరి పక్షాన నిలబడ్డారన్న విషయం తెలియకుండా గుంబనంగా పోలింగ్‌లో పాల్గొన్నారు. జగన్ పథకాల వల్ల ఎక్కువగా దిగువ స్థాయి, దిగువ మధ్యతరగతి కుటుంబాలకు ప్రయోజనం కలిగింది. విద్యాదీవెన వంటి పథకాల ప్రభావంతో ప్రభుత్వ పాఠశాలలకు అడ్మిషన్లు పెరిగాయి. వివిధ వృత్తిపనివారికి ప్రభుత్వం నుంచి నేరుగా డబ్బు వారి ఖాతాల్లో జమ అయ్యింది. ఈ పథకాల అమలుకు అధికార పార్టీ పెద్ద మొత్తంలో అప్పులు తీసుకువచ్చిందని కొనసాగించింది. ముఖ్యం గా వాలంటీర్ల వ్యవస్థతో 40 శాతం ప్రభుత్వ పాలన సాధారణ ప్రజల ఇంటి గుమ్మానికి వచ్చి చేరింది. దైనందిన పనులను వదిలిపెట్టి ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే సామాన్యులు ఇంటిపట్టునే ఉండి వాలంటీర్ల సహకారంతో ప్రయోజనాలు పొందారు. దాదాపుగా ప్రతి కుటుంబానికి ఏదో ఒక పథకం ద్వారా లబ్ది జరిగింది. ఎన్నికల ప్రచారంలో భాగంగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రజలతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహిస్తే మెజారిటీ కుటుంబాలు తమకు ప్రభుత్వ పథకాల వల్ల ఎంతో ప్రయోజనం కలిగిందని స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలో జగన్మోహన్‌రెడ్డి సభలకు ప్రజలు వెల్లువెత్తారు. ముఖ్యంగా ప్రకాశం జిల్లా మేదరమెట్లలో ఏర్పాటుచేసిన సభకు రికార్డు స్థాయిలో ప్రజలు హాజరయ్యారు. సభా ప్రాంగణంలోకి చేరుకునే పరిస్థితి లేకపోవడంతో చెన్నయ్ - కలకత్తా హైవేపై సుమారు నాలుగైదు కిలోమీటర్ల మేర లక్షలాది మంది ప్రజలు నిలబడి పోవలసి వచ్చింది.

ఇక ఈ ఎన్నికల్లో ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలిపోకుండా చూసే ఉద్దేశ్యంతో తెలుగుదేశం, జనసేన, బిజేపీలు కూటమిగా ఏర్పడి రంగంలో దిగాయి. చంద్రబాబునాయుడు, పవన్‌కల్యాణ్, పురందేశ్వరి విరామం లేకుండా ఎన్నికల ప్రచారాన్ని కొనసాగించారు. యువతకు ఉద్యోగాలు రాకపోవడం, అభివృద్ధి కొరవడటం, రాజధాని ఏర్పాటుచేయలేకపోవడం, నాసిరకం మద్యం ఏరులై పారడం, ఇసుక మాఫియా ఆగడాలు పెరిగిపోవడం, రోడ్లు ఛిద్రమైపోవడం వంటి సమస్యలను ప్రధాన అజెండాగా ప్రజల వద్దకు వెళ్లారు. ఎన్నికల ముందు చంద్రబాబు అరెస్ట్ కావడంతో ప్రజల్లో సానుభూతి కొంత అనుకూలంగా మారిందని అంచనాలు వేశారు. అదేవిధంగా ల్యాండ్ టైటిలింగ్ చట్టం కొంత అధికారపార్టీకి వ్యతిరేక పవనాలు వీచేలా చేసింది. తమ భూములకు సంబంధించిన ఒరిజినల్ డాక్యుమెంట్లు ఇవ్వకుండా ప్రభుత్వం తన వద్ద పెట్టుకుని బ్యాంకుల నుంచి రుణాలు పొందుతుందని ప్రతిపక్షాలు హోరెత్తించాయి. దీనితో మధ్యతరగతి, సంపన్న వర్గాలు తీవ్ర ఆందోళనకు గురయ్యాయి. అదేవిధంగా రైతులపై కూడా ఈ ప్రభావం చూపించింది. ఈ వర్గాలు అధికారపార్టీకి వ్యతిరేకంగా ఓటింగ్ చేశారని ప్రచారం జరుగుతోంది. ఇక పోలింగ్ నాడు ఓటింగ్ సరళిని పరిశీలిస్తే ఉదయం ఏడు గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు దిగువ స్థాయి కుటుంబాలు, మహిళలు ఎక్కువగా పాల్గొన్నారు. వీరిలో అధిక శాతం మంది ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా నేరుగా డబ్బు వారి ఖాతాల్లో జమ అయి లబ్ది పొందిన వారే. ఇక మధ్యాహ్నం నుంచి ఒక్కసారిగా పెరిగిన ఓటింగ్‌లో ఎక్కువ మంది అధికార పార్టీకి వ్యతిరేకంగా ఓటింగ్ చేశారని అంచనాలు వేస్తున్నారు. అదేవిధంగా రాష్ట్రేతర ప్రాంతాల నుంచి, విదేశాల నుంచి వచ్చిన వారిలో మెజారిటీ ఓటర్లు ప్రభుత్వ ఖైరికి వ్యతిరేకంగా ఓటింగ్‌లో పాల్గొన్నారని భావిస్తున్నారు. మధ్యాహ్నం వరకు 30 నుంచి 35 శాతం ఓటింగ్ జరిగితే ఆ తరువాత ఒక్కసారిగా పోలింగ్ సరళి పెరుగుతూ వచ్చింది. ఆరు గంటలు దాటిన తరువాత 3,500 కేంద్రాల్లో ఓటింగ్ జరిగిం దంటే ఆ ప్రభావం ఏమేరకు చూపుతుందో అర్థం కాని పరిస్థితి ఏర్పడింది. ఎన్నికల పోలింగ్ వరకు వేసుకున్న అంచనాలు పోలింగ్ తరువాత తారు మారు అయ్యాయి. వెల్లువెత్తిన సైలెంట్ ఓటింగ్ ఎవరికిపట్టం కడుతుందో, ఎవరిని ముంచుతుం దో అన్న విషయంపై చర్చ జోరుగా సాగుతోంది.




లక్నోలో బుధవారం మీడియా సమావేశానంతరం అభివాదం చేస్తున్న ఖర్గే, అఖిలేష్ తదితరులు

# 81.86% పోలింగ్

>>లన్నీ 350 స్ట్రాంగ్ రూమ్‌ల్లో భద్రపరిచామన్నారు. స్ట్రాంగ్ రూముల వద్ద మూడు అంచల భద్రత కల్పించామన్నారు. అభ్య ర్థులకు చెందిన వ్యక్తి కూడా అక్కడ కాపలా ఉండవచ్చునన్నారు. పోలింగ్ కొన్ని చోట్ల ఆలస్యమైందన్నారు. అబ్జర్వర్లంతా పరిశీలన చేసారన్నారు. రీపోలింగ్‌పై ఏమీ చెప్పలేదని సీఈవో వివరించారు. గత ఎన్నికలతో పోలిస్తే 2.09 శాతం పోలింగ్ పెరిగిందని మీనా తెలిపారు. గత ఎన్నికల కన్నా ఒక శాతం పోస్టల్ బ్యాలెట్లు అధికంగా వచ్చాయన్నారు. ఈ పర్యాయం అసెంబ్లీతో పోలిస్తే పార్లమెంటుకు 227 ఓట్లు అధికంగా నమోదయ్యాయన్నారు. 2014లో 78.41శాతం, 2019లో 79.77శాతం నమోదైందని చెప్పారు. ఈ ఎన్నికల్లో అత్య ధికంగా దర్శి అసెంబ్లీ నియోజకవర్గంలో 90.91శాతం, అత్యల్పంగా తిరుపతిలో 63.32 శాతం నమోదైనట్లు వివరించారు. తిరుపతిలో బోగస్ ఓట్లు తొలిగించినందువలన అక్కడ ఓటింగ్ శాతం తగ్గిందన్నారు. లోక్‌సభ స్థానాల్లో అత్యధికంగా ఒంగోలులో 87.06శాతం, అత్యల్పంగా విశాఖ లోక్‌సభలో 71.11 శాతం పోలింగ్ నమోదైనట్లు సీఈవో తెలిపారు. తుది ధృవీకరణను అనుసరించి జిల్లా వారిగా అరకులో 73.68శాతం, శ్రీకాకుళం 74.43 శాతం, విజయనగరం 81.50 శాతం. విశాఖ 71.11శాతం. అనకాపల్లి 82.03శాతం, కాకినాడ 8.30శాతం. అమలాపురం 83.85 శాతం, రాజమండ్రి 80.93శాతం, నర్సాపురం 82.59 శాతం. ఏలూరు 83.63శాతం, కృష్ణాజిల్లా (మచిలీపట్టణం) 84.05శాతం, ఎన్టీఆర్ జిల్లా (విజయవాడ), 79.ప37శాతం. గుంటూరు 78.81శాతం, నర్సరావుపేట 85.65 శాతం. బాపట్ల 85.48శాతం, ఒంగోలు 87.06 శాతం. నంద్యాల 80.61శాతం, కర్నూలు 76.80శాతం, అనంతపురం 80.51 శాతం, హిందుపురం 84.70. కడప 79.57శాతం. నెల్లూరు 79.05శాతం, తిరుపతి 79.10శాతం, రాజంపేట 79.09శాతం, చిత్తూరు 85.77శాతం పోలింగ్ నమోదైనట్లు వివరించారు.

# అర్జెంటుగా రండి

>> సమన్లు జారీ చేసింది. వీరిద్దరు వ్యక్తిగతంగా గురువారం నాటికి ఢిల్లీ వచ్చిన ఎన్నికల సంఘానికి వివరణ ఇవ్వాలని ఆదేశించింది. పోలింగ్ అనంతరం తాడిపత్రి, తిరుపతి, చంద్రగిరి పల్నాడు జిల్లా మాచర్ల, కారంపూడి, అనంతపురం జిల్లా తాడిపత్రి తదితర ప్రాంతాల్లో హింసాత్మక చర్యలు చోటు చేసుకున్నాయి. ఆయా ఘటనలకు సంబంధించి మాచర్ల ఎంఎల్‌ఏ పిన్నెల్లి రామరామకృష్ణారెడ్డిని గృహ నిర్బంధంలో ఉంచారు. మంత్రి అంబటి రాంబాబు, తెనాలి ఎంఎల్‌ఏ అన్నాబత్తుల తదితరలను పోలీసులు గృహనిర్భందంలో ఉంచారు. చంద్రగిరి టీడీపీ అభ్యర్థి పులివర్తి నానిపై హత్యాయత్నం జరిగినట్లు టీడీపీ ఆరోపణలు చేసింది. రాష్ట్రంలో పలు చోట్ల టీడీపీ, వైకాంగ్రెస్ పార్టీ వర్గాల నడుమ కవ్వింపులు, ప్రతి కవ్వింపులు జరుగుతున్నాయి, ఘర్షణలు ముదురుతున్నాయి. టీడీపీ, వైకాంగ్రెస్‌పార్టీలు ఈ ఘటనలపై ఒకరిపై ఒకరు ప్రత్యారోపణలు చేసుకుంటూ పోలీసులకు ఫిర్యాదులు చేసారు. ఈ క్రమంలో కేంద్ర ఎన్నికల సంఘానికి తెలుగుదేశం, వైకాంగ్రెస్ నాయకులు ఫిర్యాదు చేసారు. దీంతో కేంద్ర ఎన్నికల సంఘం స్పందించి, ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీజీపీకి సమన్లు జారీ చేసింది.

# నేటి నుంచి ఎపి ఇంపి సెట్ పరీక్షలు

>> రింగ్ కళాశాల్లో 2940మంది అభ్యర్థులు హాజరుకా నున్నారు. గుంటూరులోని మిట్టపల్లి, మలినేని, ప్రియదర్శిని, ఎన్నారై, ఆర్‌విఆర్‌జేసి, సెయింట్ మేరీస్, విజ్ఞాన్ లారా, కళ్ళం, కిట్స్, మలినేని పెరుమాళ్ళు ఇంజనీరింగ్ కళాశాలల్లో, ఆయాన్ డిజిటల్ చల్లావారిపాలెం, ఆర్‌వి ఇనిస్టి ట్యూట్, ఆయాన్ డిజిటల్ పేరేచర్ల, బాలాజీ ఇన్ఫరే మ్రషన్, కేంద్రాల్లో మొత్తం 25,595మంది పరీక్షలకు హాజరుకానున్నారు. నరసరావుపేట లోని నరసరావుపేట ఇంజనీరింగ్ కళాశాల, తిరుమల ఇంజనీరింగ్ కళాశాల కేంద్రాల్లో 9625మంది పరీక్షలకు హాజరు కానున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 142పరీక్షా కేంద్రాల ద్వారా పరీక్షలు జరగనున్నాయి.

ఆయా తేదీల్లో ఉదయం 9నుంచి 11గంటల వరకు ఉదయం షిఫ్ట్‌లోను, మధ్యాహ్నం 2నుంచి 5గంటల వరకు మధ్యాహ్నం షిఫ్ట్‌లో ఈ పరీక్షలు జరగను న్నాయి. అభ్యర్థులు పరీక్షలు ప్రారంభానికి అర్ధగంట ముందుగానే ఆయా కేంద్రానికి చేరుకోవాలని నిర్వాహకులు తెలిపారు.

# జెసి ప్రభాకర్‌రెడ్డికి తీవ్ర అస్వస్థత

## హైదరాబాద్‌లో చికిత్స

**అనంతపురం, మే 15 ప్రభాతవార్త బ్యూరో :** టిడిపి నేత, తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డికి తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. తాడిపత్రి పట్టణంలో టిడిపి, వైసీపీ కార్యకర్తల మధ్య తీవ్ర ఉద్రిక్తత పరిస్తితులు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో మంగళవారం పోలీసులు ప్రయోగించిన బాష్పవాయువుతో జెసి ప్రభా కర్‌రెడ్డి తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. జెసి ప్రభాకర్‌రెడ్డిని మెరుగైన చికిత్స కోసం హైద రాబాద్‌లోని కాంచన ఆసుపత్రికి తరలించిన బంధువులు, సికింద్రాబాద్‌లోని కిమ్స్ సవేరా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

# రెండు ప్రమాదాల్లో నలుగురు మృతి

>> ట్రాక్టర్ వెళ్తుండగా వెనుక అట్ట డబ్బాల లోడ్ లారీ దాని వెనుక కట్టెల లోడ్ లారీ వెళ్తోంది. ఈ క్రమంలో వెనుక వెళ్తున్న కట్టెల లోడ్డు లారీ అదుపు తప్పి ముందు వెళ్తున్న అట్టె డబ్బల లారీపై వెళ్ళడంతో ఈ ప్రమాదం జరిగింది. కట్టెల లోడ్డు లారీ వేగంగా వచ్చి ముందు వెళ్తున్న అట్టల డబ్బా లారీని ఢీకొనడంతో ఆ లారీ దానికి ముందు గడ్డి వేసుకొని వెళ్తున్న ట్రాక్టర్‌ను ఢీకొంది. ఈ ప్రమాదంలో ట్రాక్టర్‌లో గడ్డి లోడ్డుతో పాటు ప్రయాణిస్తున్న ఇద్దరు ప్రయాణికులు మృతి చెందారు. మృతి చెందిన ఇద్దరు బంగారుపాళ్యం మండలం కీరమంద గ్రామంకు చెందినట్లు సమాచారం. ట్రాక్టర్‌తో పాటు రెండు లారీల్లో భారీగా లోడ్ వుండటంతో లారీల్లో వున్న అట్టె పెట్టలు, కట్టెలు, ట్రాక్టర్‌లో వున్న గడ్డి చెల్లాచెదురు అయ్యింది. వీటి మధ్యలో ఎవరైనా పడిపోయారనే విషయం తెలియకపోవడంతో పోలీసులు కట్టెలు, అట్టె బాక్సులు తొలగించి గాలింపు చర్యలు చేపట్టారు. మొగిలి వద్ద ఒకేసారి మూడు వాహనాలు ఢీకొనడంతో ట్రాఫిక్‌కు తీవ్ర ఇబ్బంది ఏర్పడటంతో పలమనేరు డిఎస్పీ రఘువీర్, బంగారుపాళ్యం సర్కిల్ ఇన్స్‌పెక్టర్ లక్ష్మయ్యలు సంఘటనా స్థలం చేరుకొని మృతదేహాలను వెలికి తీసి పోస్టుమార్టం నిమిత్తం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించే పనిలో నిమగ్నం అయ్యారు. చిత్తూరు రూరల్ మండలం ఎన్‌ఆర్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన రోడ్డు ప్రమాద ఘటనపై ఎస్‌ఐ సుబ్బమ్మ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# నా స్నేహితుల్లో ఎక్కువ మంది ముస్లింలే..

>> లో నిరర్ధకరోజు అన్నారు. అధికసంతానం అంటే ఇక ముస్లింనే అన్నట్లు భావించాలా అని ప్రశ్నిం చారు. ఎక్కడైతేపేదరికం ఉందో అక్కడ అధిక సంతానం కూడా ఉంటుందని, వారి సామాజికవర్గం ఏదైనాకాని అదే బాధఉంటుందని, అంతేకానీ హిందూ ముస్లింలను వేరుచేసినట్లు భావిం చరాదన్నారు. గోద్రా అల్లర్ల తర్వాత తన ప్రతిష్టను ముస్లిం సామాజికవర్గంలో తన శత్రువులే దిగజా ర్చారని మోడీ ఆరోపించారు. ఈ ఎన్నికల్లో ముస్లింలు మీకు ఓటువేస్తారా అన్న అంశంపైనా స్పందించిన మోడీ భారత ప్రజలు తనకు ఓటువేసి గెలిపిస్తారనిచెప్పారు. ఇప్పటికీ నాకుముస్లింలలో అనేకమంతి స్నేహితులున్నారని, గోద్రాఅల్లర్లతోనే నా ప్రతిష్టకు మచ్చతెచ్చారని మోడీ చెప్పారు. ఎప్పుడైతే హిందూ ముస్లిం అంటూ వేరుచేసి మాట్లాడతానో అదే నా ప్రజాజీవితంలో చివరిరోజు అవుతుందని మోడీ అన్నారు.

# తాడిపత్రిలో 144 సెక్షన్

>> చల్లబడింది. పట్టణాన్ని పోలీసులు జల్లడ పడుతుండటంతో అల్లరి మూకలు కనుమరుగయ్యాయి. పట్టణంలో 144 సెక్షన్‌ను తూచా తప్పకుండా అమలు చేయాలనే ఆదేశాల మేరకు పోలీసులు కఠినంగా వ్యవహరిస్తున్నారు. పట్టణ ప్రవేశ మార్గాల్లో వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించి అనుమతిస్తున్నారు. ఘర్షణకు కారణమైన ప్రధాన పార్టీల నాయకుల కోసం పోలీసులు గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. సంఘటనలు చోటు చేసుకున్న పట్టణ ప్రధాన ప్రదేశాలను పోలీసులు తమ ఆధీనంలోకి తీసుకొని కఠిన ఆంక్షలు విధించారు. క్రమంగా ప్రశాంత వాతావరణం నెలకొల్పేలా చర్యలు తీసుకుంటున్నట్లు పోలీసు ఉన్నతాధికారులు పేర్కొంటున్నారు.

# సిసోడియా రిమాండు పొడిగింపు

**హైదరాబాద్, మే 15, ప్రభాతవార్త:** ఢిల్లీ లిక్కర్ స్కాంలో అరెస్టయి తీహాడ్ జైల్లో ఏడాదికి పైగా వున్న ఢిల్లీ మాజీ డిప్యూటీ సిఎం మనీష్ సిసోడియా రిమాండును సిబిఐ ప్రత్యేక కోర్టు (రౌస్ అవెన్యూ కోర్టు) మరోమారు పొడిగించింది. సిసోడియా రిమాండు గడువు బుధవారంతో ముగియడంతో వర్చువల్‌గా ఆయనను సిబిఐ ప్రత్యే క కోర్టు న్యాయమూర్తి కావేరి బవేజ ఎదుట హాజరు పరిచారు. ఈ సందర్భంగా ఈడీ అధికారుల తరపున వాదనలు వినిపించిన న్యాయవాదులు సిసోడియాకు బెయి ల్ ఇవ్వరాదని కోరారు. లిక్కర్ స్కాంలో సిసోడియా కీలక నిందితుడని వారు వాదించారు అయితే ఈ వాదనలను సిసోడియా తరపు న్యాయవాది ఖండించారు. ఇరు వర్గాల వాదనలు విన్న న్యాయమూర్తి సిసోడియా రిమాండును ఈ నెల 30వ తేదీ వరకు పొడిగించారు. మరోవైపు ఇదే కేసులో నిందితుడుగా వున్న అరుణ్ పిళ్లై చేసి న అప్పీల్ ఆధారంగా ఢిల్లీ హైకోర్టు జారీచేసిన ఆదేశాలకు అనుగుణంగా సిసోడియాపై వున్న అభియోగాలకు సంబంధించిన వాదనలు వాయిదా పడింది.

## వారం - వర్జ్యం

తేది : 16-05-2024, గురువారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
వైశాఖమాసం, ఉత్తరాయనం,
వసంత ఋతువు, శుక్లపక్షం,
అష్టమి ఉ.6.23, మఖ సా.6.13,
వర్జ్యం రా.3.14-5.03,
దు.ఉ.10.03-10.55, 2) మ.3.13-4.05
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం :** ఋణ యత్నాలు కలిసి వస్తాయి. వాహన సౌఖ్యం పొందుతారు.

**వృషభం :** విదేశీ యత్నాలు అనుకూల దిశలో పయనిస్తాయి. దూరప్రాంతంలో ఉన్న బంధువులతో ఫోన్ సంభాషణలు సాగిస్తారు.

**మిథునం:** శుభకార్యప్రయత్నాలు సానుకూల పడతాయి. అకౌంట్స్ విషయంలో ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తారు.

**కర్కాటకం :** విదేశీయానాలు చేయాలనే ఆలోచనలు బలపడతాయి. ఆరోగ్యం సాధారణంగా ఉంటుంది.

**సింహం :** అతికష్టం మీద చేపట్టిన కార్యక్రమాలు పూర్తి చేస్తారు. ఆరోగ్యం విషయంలో జాగ్రత్తలు అవసరం.

**కన్య :** భూ వివాదాలు పరిష్కారదశకు చేరుకుంటాయి. ఉద్యోగానికై చేసే దరఖాస్తులు లాభిస్తాయి.

**తుల :** ఆర్థిక పరిస్థితి ఆశాజనకంగా ఉంటుంది. ఉద్దేశ్యపూర్వకంగానే స్పెక్యులేషన్కు దూరంగా ఉంటారు.

**వృశ్చికం:** సంఘంలో గౌరవం పెరుగుతుంది. పెద్ద పెద్ద వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి.

**ధనుస్సు:** ఋణ యత్నాలు కలిసి వస్తాయి. వ్యాపారాలు ప్రోత్సాహ కరంగా ఉంటాయి.

**మకరం :** చేపట్టిన నూతన బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తారు. వృత్తిలో వృద్ధి ఉంటుంది.

**కుంభం :** దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని నూతన అంశాలను పరిగణలోనికి తీసుకుంటారు.

**మీనం :** కుటుంబంలోని సర్దుబాట్లను వెనువెంటనే చేయాలని నిర్ణయించుకుంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

### SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:15/05/24

DAY - SINGAM SERIES Dr No:239
1st Prize Rs.100000/- 592386
2nd Prize Rs.7000/- 15121
3rd Prize Rs.3500/-
02582 06091 06423 24852 25672
32380 56182 56914 76512 95486
4th Prize Rs.200/-
1959 3834 4014 4605 6107 7859 8258
8912 9016 9812
5th Prize Rs.100/-
1615 3505 4118 6726 7608 8630 8839
9687 9701 9726
6th Prize Rs.50/-
0501 1614 2635 4055 5453 7045 9208
0551 1706 2732 4127 5503 7204 9289
0562 1716 2794 4267 5539 7532 9337
0621 1850 2819 4556 5620 7548 9424
0681 1866 2915 4641 5741 7604 9491
0696 1876 3175 4672 5797 7688 9714
0703 2018 3232 4685 5858 7981 9722
0712 2050 3265 4863 5889 8245 9763
0801 2130 3292 5136 6039 8549 9775
1278 2167 3376 5225 6123 8606 9911
1424 2250 3513 5286 6308 8643
1477 2382 3766 5326 6559 8813
1479 2409 3800 5364 6581 8815
1537 2535 3841 5369 6696 8847
1538 2547 3856 5423 6704 8980

DAY - KUIL SERIES Dr No:239
1st Prize Rs.100000/- 267694
2nd Prize Rs.7000/- 70095
3rd Prize Rs.3500/-
00879 02166 03826 09205 22169
46159 65784 67732 78383 86527
4th Prize Rs.200/-
1497 1687 1836 3538 4281 4814 6326
6800 8075 8527
5th Prize Rs.100/-
0559 0854 1614 2790 3963 5339 5817
6844 7657 8340
6th Prize Rs.50/-
0211 1970 3693 5189 6517 8227 9307
0525 2208 3803 5245 6659 8234 9370
0551 2327 3835 5286 6890 8252 9476
0609 2473 3863 5314 6906 8315 9511
0751 2829 3931 5322 6920 8336 9537
0843 2891 3989 5374 7071 8421 9590
0935 3036 4064 5380 7125 8432 9608
1014 3218 4187 5396 7333 8436 9691
1027 3278 4303 5420 7421 8505 9866
1046 3298 4341 5544 7438 8632 9929
1078 3299 4364 6037 7682 8643
1219 3338 4589 6065 7696 8860
1276 3345 4734 6121 7698 8904
1886 3412 4804 6219 7742 8960
1965 3428 4986 6437 7866 9061

### ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:15/05/24

DAY - ROSA SERIES Dr No:239
1st Prize Rs.100000/- 883955
2nd Prize Rs.7000/- 15522
3rd Prize Rs.3500/-
08428 22866 31853 46530 47478
53508 62568 85179 89889 94875
4th Prize Rs.200/-
0834 0995 2723 3182 3340 4984 5710
6501 8063 9245
5th Prize Rs.100/-
0296 1122 1220 1934 2006 2491 3050
5346 5493 6083
6th Prize Rs.50/-
0030 0906 2704 4199 6013 7510 8722
0110 0986 2791 4301 6031 7554 8796
0182 0998 2960 4388 6185 7614 8864
0208 1035 2968 4568 6320 7682 8889
0249 1194 3205 4650 6322 7731 8971
0318 1739 3313 4656 6386 7763 9363
0387 1781 3327 4817 6417 7911 9416
0441 2008 3359 5030 6500 8075 9423
0451 2350 3403 5155 6723 8147 9508
0518 2406 3445 5168 6896 8347 9966
0615 2460 3587 5315 7083 8361
0663 2477 3638 5449 7101 8368
0816 2618 3674 5600 7130 8499
0843 2622 3781 5712 7332 8528
0851 2657 3903 5771 7337 8635

DAY - DEAR SERIES Dr No:239
1st Prize Rs.100000/- 124451
2nd Prize Rs.7000/- 43022
3rd Prize Rs.3500/-
10736 13894 19036 22321 26430
36193 39263 55633 91475 97185
4th Prize Rs.200/-
3199 4096 4455 4567 4587 4707 6677
7740 8673 9409
5th Prize Rs.100/-
0043 1723 3728 4014 5566 6381 7004
7055 7134 8290
6th Prize Rs.50/-
0016 1826 3652 4819 5881 7574 9080
0219 1877 3702 4824 5944 7812 9135
0371 1889 3722 4850 5957 8208 9174
0684 2056 3740 4851 5958 8220 9181
1042 2155 3827 5049 5996 8251 9228
1134 2237 4034 5058 6108 8334 9332
1317 2331 4349 5097 6155 8602 9378
1347 2484 4454 5130 6158 8609 9478
1351 2492 4463 5285 6420 8755 9770
1361 2499 4503 5320 6480 8760 9911
1415 2565 4514 5417 6781 8803
1447 2844 4528 5568 6986 8814
1506 3149 4606 5642 7016 8837
1708 3605 4672 5671 7191 8970
1716 3622 4699 5707 7547 8987

### THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:15/05/24

DAY - THANGAM SERIES Dr No:239
1st Prize Rs.100000/- 948163
2nd Prize Rs.7000/- 30667
3rd Prize Rs.3500/-
00413 39264 50474 50726 51008
61475 66612 81184 84842 98635
4th Prize Rs.200/-
0429 0581 0759 0807 2056 3943 4028
5969 6481 9913
5th Prize Rs.100/-
0085 3594 3791 4739 5376 5641 6522
7042 9092 9602
6th Prize Rs.50/-
0242 2136 3087 4262 5499 7150 9006
0388 2213 3285 4285 5542 7160 9062
0536 2216 3342 4321 5704 7170 9079
0605 2239 3349 4358 5778 7242 9108
0706 2277 3354 4446 5882 7245 9149
0926 2287 3434 4481 5898 7454 9210
1058 2318 3857 4507 6035 7745 9534
1071 2341 3871 4777 6069 7925 9561
1247 2410 3913 4907 6287 8029 9815
1456 2471 3950 5060 6476 8143 9879
1457 2716 3981 5080 7002 8185
1643 2794 4007 5133 7030 8494
1785 2973 4030 5174 7110 8515
1891 3015 4211 5180 7131 8834
2072 3033 4216 5384 7140 8868

DAY - VAIRAM SERIES Dr No:98
1st Prize Rs.50000/- 719418
2nd Prize Rs.7000/- 51235
3rd Prize Rs.3500/-
12117 13039 23167 45209 48915
64058 67545 76121 79378 92640
4th Prize Rs.200/-
0017 0056 0418 0425 6182 6904 8052
8056 8256 8601
5th Prize Rs.100/-
0487 1371 1580 1670 2935 3596 4488
5335 5455 9392
6th Prize Rs.50/-
0155 1627 2676 4758 6538 7644 8772
0211 1640 2770 4763 6542 7677 8907
0331 1650 3019 4828 6571 7818 9537
0479 1710 3043 4931 6580 7829 9586
0490 1804 3195 4982 6651 7834 9613
0495 1814 3302 5101 6699 7858 9623
0581 1834 3383 5346 6885 7992 9744
0724 2003 3568 5510 6921 8079 9825
0743 2133 3741 5772 6922 8097 9856
0759 2270 3910 5962 6940 8200 9909
0786 2297 4038 6148 7159 8241
0827 2356 4077 6212 7361 8402
0981 2441 4115 6429 7410 8486
1309 2533 4256 6478 7470 8542
1510 2670 4404 6516 7641 8627

### NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:15/05/24

DAY - NALLANERAM SERIES Dr No:239
1st Prize Rs.50000/- 353627
2nd Prize Rs.7000/- 23660
3rd Prize Rs.3500/-
00198 06545 21835 36339 42210
45714 54260 72556 87941 95213
4th Prize Rs.200/-
0776 1658 1881 2271 3098 3658 4677
5286 5535 7923
5th Prize Rs.100/-
0158 0177 0407 0443 0451 2490 4799
6811 6955 7449
6th Prize Rs.50/-
0161 1727 2855 3696 5278 7210 9226
0222 1822 2871 3861 5449 7437 9269
0226 1957 2909 3944 5512 7494 9339
0236 2045 2917 4068 5727 7536 9347
0445 2055 3004 4424 5921 7633 9442
0471 2161 3039 4472 6000 7888 9655
0556 2425 3061 4687 6233 7972 9740
0667 2433 3091 4703 6432 8003 9843
0694 2461 3105 4712 6606 8048 9854
0732 2485 3300 4802 6611 8049 9983
0903 2511 3510 4849 6630 8064
1078 2655 3574 5006 6655 8068
1161 2765 3614 5061 6676 8505
1425 2803 3651 5089 6828 8527
1521 2823 3680 5227 6994 8587

DAY - MANI SERIES Dr No:98
1st Prize Rs.50000/- 468738
2nd Prize Rs.7000/- 43393
3rd Prize Rs.3500/-
09257 13719 52531 56153 56607
60767 63855 75198 78376 95181
4th Prize Rs.200/-
0026 0274 0582 1171 1255 2907 5908
8459 8905 9302
5th Prize Rs.100/-
0329 1167 1247 1769 2035 3864 6133
6406 9118 9988
6th Prize Rs.50/-
0172 1602 3576 5330 6526 7754 9006
0392 1796 3678 5345 6554 7842 9196
0426 1966 3732 5401 6570 7865 9238
0448 2083 3763 5534 6716 7956 9386
0479 2235 3880 5584 6781 7973 9575
0546 2262 4301 5661 6929 8059 9685
0699 2385 4385 5668 6943 8235 9697
0790 2651 4412 5841 6970 8273 9745
0795 2695 4449 5854 7193 8691 9756
0843 2761 4577 6003 7238 8807 9821
1009 2940 4638 6011 7376 8808
1095 3119 4645 6119 7527 8848
1470 3140 4669 6205 7544 8884
1475 3251 4789 6476 7733 8914
1508 3392 4885 6521 7737 8985

### KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:15/05/24

DAY - KUMARAN SERIES Dr No:239
1st Prize Rs.50000/- 653169
2nd Prize Rs.7000/- 62940
3rd Prize Rs.3500/-
00565 10295 17230 24329 29545
40738 49306 62752 66277 72663
4th Prize Rs.200/-
0393 1790 3865 4024 4361 4370 5832
6339 6777 8390
5th Prize Rs.100/-
0466 1047 1201 1264 1789 2754 4163
7416 7893 8603
6th Prize Rs.50/-
0109 1185 3227 5007 6816 7860 9291
0136 1433 3318 5102 6919 8049 9497
0173 1490 3415 5112 6971 8092 9507
0203 1599 3518 5368 7047 8124 9648
0220 1614 3634 5450 7164 8197 9699
0307 1748 3759 5482 7200 8436 9761
0398 1764 3826 5640 7266 8526 9810
0507 2329 3969 5876 7570 8676 9908
0537 2352 4044 5949 7632 8707 9934
0656 2387 4105 6067 7714 8756 9953
0739 2400 4133 6185 7743 8975
0895 2569 4142 6234 7806 8988
0976 2659 4178 6644 7813 9205
1085 3060 4300 6677 7822 9221
1181 3084 4946 6695 7851 9248

DAY - VISHNU SERIES Dr No:239
1st Prize Rs.50000/- 265154
2nd Prize Rs.7000/- 12522
3rd Prize Rs.3500/-
09044 11953 14080 15601 17529
23617 25019 43433 83288 89092
4th Prize Rs.200/-
0832 1042 2292 3523 4782 5883 6603
6833 9609 9649
5th Prize Rs.100/-
0934 1003 1677 3259 4122 6112 6419
7654 9669 9803
6th Prize Rs.50/-
0130 1282 2879 4003 5734 7458 8950
0152 1351 2891 4008 5788 7502 9066
0481 1353 3096 4056 5803 7504 9076
0605 1399 3126 4119 5854 7630 9237
0721 1491 3141 4549 6060 7646 9321
0751 1589 3154 4551 6090 7741 9509
0760 1839 3156 4723 6671 7840 9673
0866 1863 3169 4838 6832 7943 9822
0920 1969 3179 4866 7030 7964 9904
0936 2095 3389 4955 7041 8061 9994
0980 2227 3514 5162 7139 8217
1059 2346 3530 5172 7298 8276
1171 2805 3791 5639 7325 8609
1174 2829 3834 5681 7420 8760
1280 2873 3899 5729 7427 8905

### SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:15/05/24

SWARNALAXMI SERIES Dr No:239
1st Prize Rs.50000/- 735812
2nd Prize Rs.7000/- 37841
3rd Prize Rs.3500/-
16489 25391 33565 41298 52851
53408 69274 71627 83699 94556
4th Prize Rs.200/-
0129 1015 1198 1204 2596 3319 5875
6114 8933 9710
5th Prize Rs.100/-
0000 1111 3127 3551 5966 6341 6901
7953 8371 9382
6th Prize Rs.50/-
0028 1293 2992 5154 6275 7691 8987
0105 1401 3117 5268 6315 7774 9082
0206 1625 3204 5287 6358 7779 9335
0295 1699 3294 5300 6520 7781 9373
0313 1725 3794 5496 6576 7811 9520
0406 1760 4032 5640 6577 7837 9600
0420 1799 4034 5706 6748 7908 9675
0526 1885 4285 5774 6805 8006 9832
0628 1934 4562 5927 6841 8198 9876
0662 2044 4567 6034 6897 8228 9903
0928 2166 4667 6101 7018 8542
0950 2231 4737 6121 7158 8548
1032 2354 4999 6128 7171 8556
1078 2362 5094 6142 7238 8682
1167 2393 5114 6214 7277 8953

DAY - LION SERIES Dr No:98
1st Prize Rs.50000/- 523973
2nd Prize Rs.7000/- 82739
3rd Prize Rs.3500/-
19469 29354 35597 41587 59782
64321 74538 79804 88245 93930
4th Prize Rs.200/-
0772 1528 2409 3174 4453 4532 5428
7838 8585 8837
5th Prize Rs.100/-
0522 1258 4380 4553 4738 6827 8991
9109 9522 9561
6th Prize Rs.50/-
0032 1326 2567 4008 5698 7839 9249
0134 1456 2573 4189 6245 7906 9258
0145 1463 2607 4410 6267 8080 9490
0198 1552 2627 4414 6286 8104 9493
0232 1613 2646 4470 6758 8133 9604
0311 1817 2711 4599 6819 8143 9612
0354 1901 2829 4609 7055 8153 9738
0508 1910 2895 4903 7123 8205 9837
0629 1925 3157 5028 7183 8339 9923
0707 1969 3267 5085 7369 8513 9970
0861 2064 3284 5137 7456 8672
0868 2268 3444 5212 7532 8721
0882 2317 3703 5241 7637 8754
0950 2332 3715 5359 7789 8810
1209 2556 3846 5527 7792 8945

16-5pg3exHNWMJQE.qxd:16-5pg3exHNWMJQE.qxd 1/1/02 5:52 AM Page 1



# చిలకలూరిపేట బస్సు ప్రమాదంపై సిఎం జగన్ దిగ్భ్రాంతి




**విజయవాడ,మే15,ప్రభాతవార్తప్రతినిధి:** పల్నాడు జిల్లాలోని చిలకలూరుపేట సమీపంలో జరిగిన ఘోర బస్సు ప్రమాదంలో ఆరుగురు మరణించిన ఘటనపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్‌జగన్ మోహన్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మరణించిన వారి కుటుంబాలకు సంతాపం తెలిపారు. బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తామని చెప్పు కొచ్చారు. బాధిత కుటుంబాలకు సహాయంగా నిలుస్తామన్నారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. చిలకలూరిపేట సమీపంలోని పసుమర్రులో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఓటు హక్కును విని యోగించుకుని హైదరాబాద్‌కి ప్రైవేట్ బస్సులో తిరిగి వెళ్తున్న సమయంలో టిప్పర్ ఢీ కొట్టడంతో ప్రమాదం జరిగింది. చిలకలూరిపేట బస్సు ప్రమాద ఘటనలో మృతి చెందిన ఆరో వ్యక్తిని పోలీసులు గుర్తించారు. గొనెశపూడికి చెందిన శీనుగా గుర్తించారు. బస్సు డ్రైవర్ సీటు వెనుకున్న బెర్తులో శ్రీను పడుకున్నాడు..శ్రీను బంధువులకు సమాచారం అందించిన పోలీసులు.. ఇప్పటి వరకు బస్సు ప్రమాదంలో మరణించిన వారి పూర్తి వివరాలను పోలీసులు సేకరించి..వారి వారి బంధువులను సమాచారం అందించారు. 1.ఉప్పుగుండూరి కాశీ, 2.ఉప్పుగుండూరి లక్ష్మీ, 3.ముప్పురాజు ఖ్యాతి సాయి శ్రీ, 4. శీను, 5.అంజి (బస్ డ్రైవర్), 6.హారిసింగ్(టిప్పర్ డ్రైవర్) కాగా ఈ బస్సు క్లీనర్ కోసం పోలీసులు ఆరా తీస్తున్నారు.

# కొల్హాపూర్, షిరిడీలకు నేడు చంద్రబాబు

**విజయవాడ,మే15,ప్రభాతవార్తప్రతినిధి:** విపక్షనేత చంద్రబాబు గురువారం మహారాష్ట్రలోని కొల్హాపూర్,షిరిడీకి వెళ్ళనున్నారు. కొల్హాపూర్‌లో ఆయన శ్రీమహాలక్ష్మి ఆలయాన్ని సందర్శిస్తారు. అక్కడ కుటుంబ సమేతంగా పూజలు నిర్వహిస్తారు. మధ్యాహ్నానికి షిరిడీకి వెళ్తారు.అక్కడ సాయిబాబును దర్శించుకుని ప్రార్ధనలు చేసారు. సార్వత్రిక ఎన్నికలు పూర్తయి, కౌంటింగ్ ఇంచుమించు మరో పక్షం రోజులు వ్యవధి ఉంది.

దీంతో రాజకీయ కార్యకలపాలకు దూరంగా ఆధ్యాత్మిక కార్యక్రమాలో పాల్గొనే దిశలో కార్యచరణ రూపొందించుకున్నట్లు సమాచారం. ఈ క్రమంలో ఆయన కొల్హాపూర్, షిరిడీ వెళ్తున్నారు.

ఏపీ ముఖ్యమంత్రి జగన్ ఈ నెల 17 నుంచి వచ్చే నెల1వ తేది వరకు విదేశీపర్యటనకు వెళ్తున్నారు.

# టిడిపి నేత జెసి ప్రభాకర్‌రెడ్డిపై ఇడి చార్జిషీట్ దాఖలు?

## - తెరపైకి మనీ లాండరింగ్ కేసు

**అనంతపురం, మే 15 ప్రభాతవార్త బ్యూరో** అనంతపురం జిల్లా తాడిపత్రికి చెందిన టిడిపి నేత, మున్సిపల్ చైర్మన్‌పై ఈడి ఉక్కుపాతం మోపింది. బిఎస్-4 వాహనాల మనీ లాండరింగ్ స్కామ్ కేసులో జెసి ప్రభాకర్‌రెడ్డిపై ఈడి ఛార్జ్ షీట్‌ఫైల్ చేసినట్లు సమాచారం. విశ్వసనీయవర్గాల సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. హైదరాబాద్‌లోని డైరెక్టరేట్ ఎన్‌ఫోర్స్‌మెంట్, మనీలాండరింగ్ నిరోధక చట్టంలోని నిబంధనల ప్రకారం విశాఖపట్నం లోని ప్రత్యేక కోర్టులో ఈ కేసుకు సంబంధించి 17 మంది నిందితులు, సంస్థలపై ప్రాసిక్యూషన్ ఫిర్యాదును దాఖలు చేసింది. బిఎస్-4 నిబంధనలకు అనుగుణంగా లేని వాహనాలను ఏప్రిల్ 1, 2017 నుంచి భారతదేశంలో విక్రయించరాదని, రిజిస్ట్రేషన్ చేయకూడదని 2017లో సుప్రీం కోర్టు ఆదేశించినట్లు తెలియవచ్చింది. అయినప్పటికి జెసి ప్రభాకర్‌రెడ్డి సి.గోపాల్‌రెడ్డితోపాటు పలువురు వ్యక్తులు అశోక్ లేలాండ్ లిమిటెడ్ నుంచి బిఎస్-3 వాహనాలను జటాధార ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్, సి.గోపాల్ రెడ్డి అండ్ కో పేరుతో భారీ తగ్గింపుతో కొనుగోలు చేసి, మోసపూరితంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారు అని ఆరోపణలు ఉన్నాయి. నకిలీ పత్రాల ఆధారంగా బిఎస్-4 వాహనాలుగా అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారని ఇసి చార్జ్‌షీట్‌లో పేర్కొంది. అక్రమ రిజిస్ట్రేషన్లలో ఎక్కువ భాగం నాగాలాండ్‌లో జరుగగా, కొన్ని కర్ణాటక, ఆంధ్రప్రదేశ్‌లో కూడా జరిగాయని తెలిపింది. జటాధార ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ పేరిట 50 వాహనాలు, సి.గోపాల్‌రెడ్డి పేరిట 104 వాహనాలు రిజిస్టర్ అయినట్లు ఈడి విచారణలో తేలింది. ఈ వాహనాల్లో చాలా వరకు వాటిని బిఎస్-4 వాహనాలుగా ఉపయోగించడం ద్వారా వారి రవాణా వ్యాపారంలో వారు మరింత ఉపయోగించుకున్నారు. అలాంటి కొన్ని వాహనాలను బిఎస్-4 వాహనాలుగా చూపి విక్రయించారు. అని ఆరోపణలు ఉన్నాయి. ఈ వాహనాలను సొంతం చేయడం, నడపడం, విక్రయించడం ద్వారా 38 కోట్ల రూపాయలు ఆర్జించారని చార్ జ్షీట్‌లో పేర్కొన్నట్లు



సమాచారం. ఈడి అంతకు ముందు, జెసి ప్రభాకర్‌రెడ్డి, సి.గోపాల్‌రెడ్డి, వారి కుటుంబ సభ్యులకు చెందిన 68 కోట్ల చరాస్తులు, 28.6 కోట్ల రూపాయల స్థిరాస్తులను ఇడి అటాచ్ చేసింది అని తెలియ వచ్చింది. ఎన్నికల నేపథ్యంలో తాడిపత్రిలో మంగళవారం టిడిపి, వైసీపీ వర్గాలు రాళ్ల రువ్వుకోవటం, పోలీసులు భాష్పవాయువు ఉపయోగించడం తెలిసిందే. ఈ పరిస్థితుల్లో ఆ స్వస్థతకు గురైన జెసి ప్రభా కర్‌రెడ్డి అస్వస్థతకు గురైన జెసి ప్రభాకర్‌రెడ్డి బుధవారం హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేరి చికిత్స పొందుతున్నారు. ఈ పరిస్థితుల్లో ఈడి జెసి ప్రభాకర్‌రెడ్డిపై చార్ జ షీట్ దాఖలు చేయడం చర్చనీయాంశం అయింది.

# విశాఖలో 22,23 తేదీల్లో అంతర్జాతీయ జీవవైవిధ్య దినోత్సవాలు

**విజయవాడ, మే 15,ప్రభాతవార్తప్రతినిధి:** ఈ నెల 22,23 తేదీల్లో విశాఖపట్నంలో అంతర్జాతీయ జీవవైవిధ్య దినోత్సవ వేడుకలను నిర్వహించనున్నట్టు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జీవవైవిధ్య మండలి (ఏపి స్టేట్ బయో డైవర్సిటీ బోర్డ్) సభ్య కార్యదర్శి బివిఏ కృష్ణ మూర్తి తెలియజేశారు. విశాఖపట్నం ఆంధ్ర విశ్వ కళా పరిషత్ జూబ్లి ఆడిటోరియంలో ఈ అంతర్జాతీయ జీవవైవిధ్య దినోత్సవ జాతీయ స్థాయి వేడుకలను "ప్రణాళికలో భాగం అవ్వండి" ( బి పార్ట్ ఆఫ్ ది ప్లాన్) అనే నినాదంతో నిర్వహించ నున్నట్టు ఆయన తెలిపారు. ఈ వేడుకల్లో జీవ వైవిధ్యం ఆవశ్యకత దాని పరిరక్షణకు మానవాళి తీసుకోవాల్సిన జాగ్ర త్తలు, చర్యలు వంటి అంశాలపై ప్రసంగిస్తారని పేర్కొన్నారు. అంతేగాక అంతర్జాతీయ జీవ వైవిధ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర బయో డైవర్సిటీ బోర్డు ఆధ్వర్యంలో జీవ వైవిధ్యాన్ని కాపాడుకోవాల్సిల ఆవశ్యకతపై ప్రజల్లో ముఖ్యంగా యువత విద్యార్థుల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు ఎగ్జిబిషన్ స్టాల్స్ ఏర్పాటు, బయో డైవర్సిటీ కన్సర్వేషన్ అవా ర్డులను అందించడం జరుగుతుందని ఎపి బయో డైవర్సిటీ బోర్డు సభ్య కార్యదర్శి కృష్ణ మూర్తి తెలియజేశారు. ఇందుకు సంబంధించి ఈ నెల 21వ తేదీన ఉదయం 9 గం.ల నుండి విశాఖ పట్నం ఇందిరాగాంధీ జంతు ప్రదర్శనశాల పారులో 9-10 తరగతుల విద్యార్థిణీ విద్యా ర్తులకు వ్యాసరచన, చిత్రలేఖనం, వక్తృ త్వం పోటీలను నిర్వహించడం జరుగు తుందన్నారు. జీవ వైవిద్యానికి సంబంధించి కొంత సంక్షిప్త సమాచారం. భూమిపై జీవాల మధ్య భేదాన్నే 'జీవవైవిధ్యం' అంటాం. నేడు మన భూమిపై ఉన్న అనేక మిలియన్ల వివిధ జాతుల జీవ వైవిధ్యం సుమారు 3.5 బిలియన్ సంవత్సరాల పరిణామం. మన జీవనశైలితో పర్యావరణం కాలుష్యం చెందడంతో భూగోళం వేడెక్కి పోతుంది. దీంతో జీవవైవిధ్యం దెబ్బ తింటోంది. ఎన్నో జీవజాతులు అంతరించి పోతున్నాయి. ఇది వరకు ప్రతి ఇంటిలో పిచ్చుకలు ఉండేవి. రాను రాను అవి కనుమరు గైపోతున్నాయి. ప్రపంచంలోని 12మహా జీవవైవిధ్య ప్రాంతాలలో భారత దేశం ఒకటి. సుమారు 45 వేల వృక్ష జాతులు, దాదాపు 77 వేల జంతు జాతులు మన దేశంలో ఉన్నాయి. కానీ ఇదంతా గతం కొన్ని దశాబ్దాల్లో 50 శాతానికి పైగా అరణ్యాలు, 70 శాతానికి పైగా నీటి వనరులు కనుమరుగై పోయాయి. విస్తారంగా ఉన్న ఫచ్చిక బయళ్ళను మన జీవన శైలితో రూపు మాపేశాము. సముద్రతీరాలను అతలా కుతలం చేసేశాము. ఇవన్నీ చాలవన్నట్టు అరణ్యాల్లోని వన్యప్రాణుల్ని వేటాడి కొందరు అంతమొం దిస్తున్నారు. వ్యవసాయంలో రసాయనికి ఎరువులకు, కీటక నాశనులకు ప్రాధాన్యత పెరిగింది. మందుల కంపెనీల లాభాపేక్ష వాటిని అధికంగా, విచక్షణా రహితంగా వాడేలా చేసింది. దీంతో మన నేలను, దానిపై నివసించే విలువైన జీవ సంపదను కోల్పోవాల్సి వచ్చింది.మన దేశంలో ఆదివాసులు (గిరిజనులు, కొండజాతి ప్రజలు) ఎక్కడున్నారో అక్కడ జీవవైవిధ్యం ఎక్కువగాను, పదిలంగానూ అక్కడే జీవ వైవి ద్యం కూడా ఎక్కువగా ఉంది. ఎన్నో పంటలలో వైవిధ్యాలు, రకాలు, ఆదివాసులు నివాసాలున్న ప్రాంతాల్లోనే అధికం, ఇటీవల జన్యుమార్పిడి కూడా జీవవైవిధ్యాన్ని దెబ్బతీస్తోంది. వీటిని రూపొందించే ప్రవేశపెట్టే విషయాల్లో తగు జాగ్రత్తలు తీసుకోవాలి. రక్షణ సంబంధమైన నియంత్రణలను పాటించాలి. జన్యుమార్పిడి వల్ల వచ్చే ప్రభావాలు స్వల్ప కాలంలో దీర్ఘకాలంలో ఎలా ఉంటాయో పూర్తి అధ్యయనం చేయకుండా వీటిని ఏజీవ జాతుల్లో నూ ప్రవేశ పెట్టకూడదు. తొందరపడితే ప్రస్తుతం మనుగడలోని జీవజాతికే ప్రమాదం వాటిల్లుతుందనడంలో ఎటువంటి సందేహం లేదు. మనం జీవ వైవిద్యాన్ని కాపాడు కోవాలంటే మన జీవనశైలిని మార్చుకోవాలి. రసాయన కాలుష్యాన్ని అరికట్టి భూతాపాన్ని తగించాలి. జంతువుల్ని మొక్కల్ని పరిరక్షించు కోవాలి. చాలా మంది జంతువుల చర్మాలతో చేసే వస్తువుల్ని వాడుతుంటారు. దీన్ని మానుకోవాలి. మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం.

# ఉపాధ్యాయులకు బిఐఎస్ శిక్షణ కార్యక్రమం



**విజయవాడ, మే 15, ప్రభాత'వార్త' :** విజ్ఞాన శాస్త్రాన్ని ప్రమాణాల ద్వారా నేర్చుకోవడంపై ఉపాధ్యాయులకు శిక్షణా కార్యక్రమాన్ని విశాఖ పట్నంలో మొదలుపెట్టి ఆంధ్రరాష్ట్ర మంతటా కొనసాగిస్తామని ఏపి రాష్ట్ర బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ మిస్టరీ ఆఫ్ కన్స్యూమర్స్ స్టేట్ ఆఫీస్ విజయవాడ కార్యాలయం అధికారులు బుధవారం తెలిపారు. నాణ్యమైన వస్తువుల వినియోగంపై అవగాహనా సదస్సు లుంటాయన్నారు. నేషనల్ స్టాండర్డ్స్ బాడీగా దేశంలోనాణ్యమైన పర్యావరణ వ్యవస్తను పెంపొందించడానికి అనేక విధులు, సేవ లందిస్తున్న బిఐఎస్ కార్యకలాపాల్లో జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయిలో ప్రమాణాల సూత్రీకరణ, అనుగుణ్యత అంచనా పథకాలు (ఉత్పత్తి ధృవీకరణ, సిస్టంస్ సర్టిఫికేషన్, రిజిస్ట్రేషన్ మరియు హాల్‌మార్కింగ్) పరీక్ష మరియు శిక్షణనిస్తున్నామన్నారు. విజయవాడ బిఐఎస్ 277 ప్రభుత్వ పాఠశాలల్లో స్టాండర్డ్స్ క్లబ్‌నుస్థాపించిందన్నారు. ఈ సందర్భంగా విశాఖలోనిర్వహించిన కార్యక్రమంలో 60 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ పాఠశాల విద్య ప్రాంతీయ జాయింట్ డైరెక్టర్ జోన్ 1 బి విజయభాస్కర్ ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న బిఐఎస్ అధికారులను ప్రశంసించారు.

కార్యక్రమంలో బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ డిప్యూటి డైరెక్టర్ డి వివేక్ వర్ధన్‌రెడ్డి, సెక్షన్ ఆఫీసర్ భావనారాయణ,

తదితరులు పాల్గొని మీడియాకు వివరాలందించారు. ఈ సందర్భంగా వారు ఐఎస్ఐ మార్క్ చేయబడ్డ వస్తువులు, హాల్‌మార్చ్ చేయబడ్డ బంగారు ఆభరణాల ధృవీకరణకోసం బిఐఎస్ కేర్ యాప్‌ను వినియోగించాలని కోరారు.

# గురుకుల కళాశాలల్లో ప్రవేశానికి 20 నుంచి 23 వరకు కౌన్సెలింగ్

**గుంటూరు విద్య, మే 15,ప్రభాతవార్త :** ఏపి గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలోని గురుకుల పాఠశాలలు,జూనియర్,డిగ్రీ కళా శాలల్లో ప్రవేశాలకు నిర్వహించిన పరీక్షా ఫలితాలను కార్యదర్శి నరసింహారావుతో కలసి కమీషనర్ సురేష్‌కుమార్ విడుదల చేశారు. ఎంపికైన విద్యార్థుల వివరాలను వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచారు.ప్రవేశ పరీక్షలో పొందిన మార్కులు,రిజర్వేషన్, పాఠశాల ప్రాధాన్యత ఆధారంగా అభ్యర్ధులను ఎంపిక చేశారు.రాష్ట్ర వా ్యప్తంగా 38సాధారణ, 12మైనార్టీ పాఠశాలల్లో 5వ తరగతిలో 3,195సీట్లు ఉండగా,6నుంచి 8వ తరగతి వరకు ఖాళీగా ఉన్న 575సీట్లలో ప్రవేశాలు కల్పించనున్నారు.మూడు మైనార్టీ,ఏడు సాధారణ జూనియర్ కళాశాలల్లో కలిపి 1,149,నాగార్జునసాగర్‌లోని డిగ్రీ కళాశాలల్లో 152సీట్లు భర్తీ చేయనున్నారు.ఎంపికైన విద్యార్థులకు ఈనెల 16నుంచి పాఠశాలల్లో ప్రవేశాలు కల్పిస్తామని కార్యదర్శి నరసింహారావు తెలిపారు. జూనియర్ కళాశాలల్లో 20నుంచి 22వ తేది వరకు,డిగ్రీకి 23వ తేదిన కౌన్సిలింగ్ నిర్వహించనున్నట్లు వెల్లడించారు.మైనార్టీ పాఠశాలలు,జూనియర్ కళాశాలల్లో ప్రవేశాలకు పరీక్షతో సంబంధం లేకుండా నేరుగా అవకాశం కల్పిస్తామని ప్రకటించారు.

# ఇంద్రకీలాద్రిపై 24, 25న ఆధ్యాత్మిక ప్రసంగాలు



విరాళమిచ్చిన దాతలకు దుర్గమ్మచిత్రపటం అందజేస్తున్న దృశ్యం

**ఇంద్రకీలాద్రి, మే 15, ప్రభాత'వార్త' :** ఈనెల 24, 25 తేదీల్లో బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు ప్రవచనామృతాన్ని భక్తులు ఆస్వాదించాలనిన ఇఓ కెఎస్ రామారావు తెలిపారు. విజయవాడ లోని క్షేత్రయ్య కళాక్షేత్రంలో శ్రీ దుర్గామల్లేశ్వరస్వామి వారి వైభవం అంశంపై ఆద్యాత్మిక ప్రసంగం వుంటుందన్నారు. సాయంత్రం 6 గంటల నుండి 8 గంటల వరకు ప్రవచనామృతం కొనసాగుతుందన్నారు. ఈ సందర్భంగా ఈఓ బుధవారం శ్రీదుర్గా మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం అధికారులు సిబ్బందితో సమావేశ మయ్యి ఈ కార్యక్ర మానికి సంబంధించిన ఏర్పాట్లపై సమీక్షిం చారు. భక్తులకు కావా ల్సిన సదుపా యాలను కల్పించాలని ఆదేశం చారు. భక్తులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని దుర్గమ ఆశీస్సులందుకోవాలన్నారు.

**- బంగారు తాపడానికి విరాళం:** దుర్గమ్మ ఆలయానికి జరుగుతున్న బంగారు తాపడం పనులకు విజయవాడకు చెందిన ఆవుల మధుసూధన రెడ్డి, జయలక్ష్మి లు రు.1,11,116ల విరాళాన్ని బుధవారం అధికారులకందించారు. వారికి దుర్గమ్మ దర్శనం, ప్రసాదం, శేషవస్త్రం, మెమంటోలను అధికారులందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

**- గానామృత ఝరిలో ఓలలాడిన భక్తులు:** దుర్గమ్మను కీర్తిస్తూ కళావేదికపై బుధవారం సాయంత్రం జరిగిన సంకీర్తనా కార్యక్రమంలో కళాకారుల గానామృత ఝరిలో ఓలలాడిన భక్తులు ఆసాంతం పరవశులయ్యారు. లలిత సంగీత విభావరి కార్యక్రంలో కంకటాల జ్ఞానేశ్వరి శిష్యబృందం సరోజ, చంద్రిక, రమ, సోనిక వంటి కళాకారులు, వయోలిన్ నాగులు వలి, సూర్య తమ తబలతో సహకారమందించారు. దుర్గమ్మను కీర్తిస్తూ సాగిన కీర్తనలకనుగుణంగా పలువురు కళాకారులు తమనృత్య విన్యాసాలతో ఆకట్టుకున్నారు.

# జెసి ప్రభాకర్‌రెడ్డికి అస్వస్థత

## హైదరాబాద్‌కు తరలించిన కుటుంబ సభ్యులు

**అనంతపురం, మే 15 ప్రభాతవార్త బ్యూరో** తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ మాజీ ఎమ్మెల్యే జేసి ప్రభాకర్‌రెడ్డి అస్వస్థతకు గురయ్యారు. బుధవారం ఉదయం పోలీసులు ప్రయోగించిన భాష్పవాయువు ఆయనకు ప్రాణం మీదికి తెచ్చింది. తాడిపత్రి పట్టణంలోని కాంచని ఆసు పత్రి వద్ద ఆందోళన కారులను చెదర గొట్టడానికి పోలీసులు ప్రయోగించిన భాష్ప వాయువు ప్రభావంతో భాష్పవాయువును పీల్చుకోవడంతో ఆయన తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. పోలీసులు ప్రయోగించిన భాష్పవాయువు ప్రయోగంలో ఆయన నడవలేని పరిస్థితిలో ఉండడంతో అధికంగా భాష్పవాయువును పీల్చుకోవడంతో ఆయన తీవ్ర అస్వస్థతకు గురైనట్లు వారి కుటుంబ సభ్యులు తెలియ జేశారు. దీంతో ఆయనను స్థానిక ఆసుపత్రికి తరలించి అటు నుంచి హుటాహుటిన హైదరా బాద్‌లోని కిమ్స్ ఆసుపత్రికి కుటుంబ సభ్యులు తరలించారు. ఆయనకు ఊపిరితిత్తులలో ఇన్ ్రపెక్షన్ కారణంగా అస్వస్థతకు గురైనట్లు వైద్యులు సూచించారు. దీంతో ఆయన అభిమానులు కార్యకర్తలు ఎవరు ఆదోళన చెందవద్దని ఆయనను చూసేందుకు హైదరాబాద్ తరలి రావద్దని తెలియజేశారు. ఆయన ఆరోగ్య పరిస్థితిపై ఎప్పటికప్పుడు న్యూస్ బులిటెన్ విడుదల చేస్తామని వైద్యులు వెల్లడించారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో బిటెక్ విద్యార్థులకు ఇంటర్న్‌షిప్

**విజయవాడ,మే15,ప్రభాతవార్తప్రతినిధి:** ఉన్నత పాఠశాలల్లో ట్యాబ్‌లు, ఇంటరాక్టివ్ ఫ్లాట్‌ప్యానెల్స్ వినియోగంపై ఉపాధ్యాయులు, విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ఈ విద్యా సంవత్సరం నుంచి ఇంజనీరింగ్ నాలుగో ఏడాది చదివే విద్యార్థులను నియమిస్తున్నట్లు పాఠశాల విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ వెల్లడించారు.దీని వలన విద్యార్దులు బిటెక్‌లో తాము తెలుసుకున్న పరిజ్ఞానాన్ని పాఠశాల విద్యార్దులకు తెలిపినట్లు అవుతుంద న్నారు. పాఠశాలల్లో డిజిటల్ విద్యావిధానంలో అవసరమైన సాంకేతిక పరిజ్ఞానం బిటెక్ విద్యార్దులు అందిస్తారన్నారు. ఒక్కో విద్యార్థికి మూడు పాఠశాలలు అప్పగిస్తారు. జూన్ 12 నుంచి వీరు పాఠశాలల్లో పని చేసేలా ఇంజినీరింగ్ విద్యార్థులను వివిధ స్థాయిల్లో ఎంపిక చేస్తారు. బిటెక్ విద్యార్దులకు ఇంటర్న్‌షిప్‌గా ఈ విధానం ఉపకరి స్తుందన్నారు. అయితే ప్రతిభాధారంగా బిటెక్ విద్యార్దులను పాఠశాలల్లో సాంకేతిక బోధన తీసుకోవడం జరుగుతుందన్నారు.దీనికి ఉపకార వేతనంగా రూ.12వేలు చెల్లిస్తారు. రవాణా కింద కళాశాల నుంచి బడి వరకు ఉండే దూరానికి కి.మీ.కు రూ.2 చొప్పున ఇస్తారు. రాష్ట్రవ్యాప్తంగా 7,094 ఉన్నత పాఠశాలలకు కలిపి 2,379 మంది ఇంటర్న్‌షిప్ చేయ నున్నారని వివరించారు. విద్యార్దులకు ఇంటర్న్‌షిప్ కాలంలో ఉపకార వేతనంతో పాటు,వారికి ధృవీకరణ పత్రం అందజేస్తా మన్నారు. ఇంజినీరింగ్‌తో సహ వివిధ కోర్సుల్లో చదువు పూర్తి చేసిన విద్యార్దులకు, ఆ వెంటనే ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పి స్తుందన్నారు. అందులో భాగంగానే ఈ కార్యక్రమం చేపట్టామన్నారు.

# కోస్తాలో జోరుగా కోసు పందాలు, అభ్యర్థుల గెలుపుపై ఊహాగానాలు

## మెజారిటీ పైనే అధికంగా పందాలు - కూటమి జోరుతో కోస్తాలో కలకలం

**ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా, మే 15, ప్రభాత'వార్త:** ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా పాత 15 నియోజకవర్గాల ఓట్ల సరళి,గెలిచే అభ్యర్థులు వచ్చే మెజారిటీ ఈ అంశాలపై పందాలు జోరుగా సాగుతున్నాయి.నువ్వా! నేనా! అనే తీరులో జరుగుతాయనుకున్న ఎన్నికలు కొన్ని నియోజకవర్గాలలో ఓటింగ్ సరళిని చూచిన తరువాత మధ్యాహ్నానికి ఓ పార్టీవారు ఢీలా పడడంతో మెజారిటీపై పందాలు మొదలయ్యాయి. 15 నియోజకవర్గాలలో మూడు వైసిపికి వస్తాయని కొన్ని పందాలు ఓటింగ్ గుంబనంగా ఉండడం వల్ల మహిళలు సంక్షేమానికి ఓటు వేశారని 7,8 స్థానాలు వైసిపికి గ్యారెంటీగా వస్తాయని మరికొన్ని పందాలు నడుస్తున్నాయి.రాష్ట్రంలో తెలుగుదేశం, జనసేన,బిజేపి కూటమి 120 లేదా 130 స్థానాలతో అధికారంలోకి రావటం ఖాయమని కోసు పందాలు వేస్తున్నారు. బుధవారం నుంచి పందాలు జోరు పెరిగింది.తూర్పు,పశ్చిమ జిల్లాల్లో అసలే పందాలకు పెట్టింది పేరు నరసాపురం,పాలకొల్లు,ఉండి నియోజకవర్గాల్లో మెజారిటీలపై పందాలు జరుగుతున్నాయి. నరసాపురంలో కూటమి అభ్యర్ధి బొమ్మిడి నాయకర్ 20 వేలు పైగా మెజారిటీ వస్తుందని కొన్ని పందాలు జరుగుతుండగా ఇంతవరకు నరసాపురం నియోజకవర్గ చరిత్రలో రాని మెజారిటీ ఖాయమంటూ కొన్ని పందాలు సాగుతున్నాయి. ఏలూరు,పశ్చిమ జిల్లాల్లో పందాలు మరో అడుగు ముందుకు వేశాయి. పశ్చిమలో ఏడుకు ఏడు సీట్లు కూటమి దక్కించుకోవడం ఖాయమని కొన్ని పందాలు సాగుతుండగా ఉండిలో రఘురామకృష్ణంరాజు గెలుపోటములపై పందాలు సాగుతున్నాయి. దెందులూరులో అబ్బాయి చౌదరి గెలుపు ఖాయమంటూ కోసుపందానికి దిగు తున్నారు, తాడేపల్లిగుడెంలో ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ గెలవడం ఖాయమని కొంతమంది పెద్దఎత్తున నగదు పందెం కాసినట్లు సమాచారం, పిఠాపురంలో జనసేన నాయకుడు పవన్ కళ్యాణ్ 25 వేల మెజారిటీతో గెలుస్తారని కొందరు పందాలు కాయగా 35 వేలు పైనే మెజారిటీ ఉంటుందని కొన్ని పందాలు నడుస్తున్నాయి. పందాలు కాసేవారు అడ్వాన్సులను మధ్యవర్తులకు పత్రాలు కూడా వ్రాసుకుంటున్నట్లు తెలిసింది. మొత్తం జిల్లాలో 83శాతం ఓటింగ్ జరగడంతో కూటమికే ఎక్కువుగా స్థానాలు వస్తాయని వేగంగా మౌత్ ప్రచారం జరగడంతో చాలా నియోజకవర్గాల్లో గెలుపుపై గంధరగోళం ఏర్పడింది.వార్ ఒన్ సైడ్ అంటూ చాలా నియోజకవర్గాల్లో యూత్ ప్రచారం చేసుకంటూ వెళ్ళారు.దీంతో ఎక్కడిక్కడ అధికార వైసిపి శ్రేణుల్లో గంధరగోళం ఏర్పడింది కానీ పోలింగ్ జరిగి రెండు రోజులు కావడంతో వారు కూడా వారే విజేతలము మేమే అంటూ కాస్త ఊపిరితీసుకున్నారు.

నరసాపురం నియోజకవర్గంలో మాత్రం వైసిపి శ్రేణుల్లో పూర్తిగా నిస్తేజం నెలకొంది. సంక్షేమం,అభివృద్ధి గెలుపిస్తాయనుకున్నాము కానీ జిల్లా కేంద్రంపోవడం, మెడికల్ కళాశాల వదులుకోవడం గట్టి ప్రభావమే చూపించా యయని ఆ శ్రేణుల్లో ముఖ్యలే లభోదిభోమంటున్నారు.

# ఎన్నికల వరకే రాజకీయాలు ఉండాలి.. ఆ తర్వాత అంతా కలిసి ఉండాలి

## - మాజీ మంత్రి పరిటాల సునీత




**అనంతపురం, మే 15 ప్రభాతవార్త బ్యూరో** రాప్తాడు నియోజకవర్గంలో ఈ సారి ఎంత మెజార్టీ వస్తుంది.. ఏ ఏ మండలాల్లో ఎన్ని ఓట్లు మనకు అనుకూలంగా పడ్డాయి. ఇలాంటి అనేక అంశాలను మాజీ మంత్రి పరిటాల సునీత ఆరా తీశారు. అనంతపురంలోని తన క్యాంపు కార్యాలయంలో రాప్తాడు నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు సంబంధించిన నాయకులతో ఆమె సమావేశమయ్యారు. ఎన్నికలు ఎలా జరిగాయి. మీ గ్రామాల్లో ఏమైనా సమస్యలు ఎదురయ్యాయా.. అన్న అంశాల గురించి అడిగి తెలుసుకున్నారు. కొన్ని చోట్ల వైసీపీ నాయకుల నుంచి ఎదురైన ఇబ్బందులను నాయకులు వివరించారు. ప్రతి గ్రామంలోనూ ఖచ్చితంగా మనకి మెజార్టీఈ వస్తుందని నాయకులు ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ.. కచ్చితంగా ఈసారి ఎన్నికల్లో గెలవబోతున్నామని, ఎవరు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. మనం గ్రామాల వారిగా ఏమేమి హామీలు ఇచ్చామో.. అవన్నీ కచ్చితంగా నెరవేరుస్తామని అన్నారు. గ్రామాల్లో ప్రశాంతమైన వాతావరణం ఉండేలా చూసుకోవాలని ఆమె సూచించారు.

ఎన్నికల వరకే రాజకీయాలు ఉండాలని ఆ తర్వాత అంత కలిసిమెలిసి ఉండాలన్నారు. గ్రామాల్లో రెచ్చగొట్టే వారు ఉంటారని, అలాంటి వారి మాటలు పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు.

# ధాన్యాన్ని భరోసా కేంద్రాలకు పంపడానికి సంచులు లేక రైతుల అగచాట్లు

**నరసాపురం,మే 15 ప్రభాతవార్త:** నరసాపురం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ పొత్తూరి రామరాజు దాల్వా ధాన్యం సమస్యలపై ఆర్డీఓ అంబరీష్‌ను కలిసారు. ధాన్యాన్ని రైతు భరోసా కేంద్రాలకు పంపడానికి సంచులు ఇవ్వనందున ధాన్యాన్ని కొనుగోలు చేయకపోవడం వల్ల రైతులు అగచాట్లు పడుతున్నారని తెలిపారు. వాతావరణం కూడా చాలా సమస్యగా వుందని అకస్మాత్తుగా మబ్బులు కమ్మి వర్షం పడడంతో రైతులు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. వాతాడి ఉమామహేశ్వరరావు, అందే రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మావోలు అమర్చిన మందుపాతర పేలి దెబ్బతిన్న పోలీసు వాహనం




**చర్ల, మే 15,ప్రభాతవార్త :** పోలీసులే లక్ష్యంగా అమర్చిన మందుపాతర పేలి పోలీసు వాహనం దెబ్బతిన్న సంఘటన బుధవారం ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో చోటు చేసుకుంది. ఈ మేరకు బీజాపూర్ ఎస్పీ జితేంద్ర యాదవ్ తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. ఛత్తీస్‌ఘఢ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లాలో మావోయిస్టులు పోలీసులే లక్ష్యంగా మందుపాతరను అమర్చగా, ఆ మందుపాతరపై పోలీసు వాహనం ఎక్కడంతో ముందు భాగం దెబ్బతిన్నది. ఫర్సెగఢ్ పోలీస్ స్టేషన్ ఇన్చార్జ ఆకాష్ మసీహ్ కారులో బీజాపూర్ జిల్లా కేంద్రానికి బయలుదేరాడు. సోమన్‌పల్లి-రాణిబొడ్లి మధ్య గన్నంనాలా సమీపంలో ఈ పేలుడు సంభవించిందని, వాహనంలో పోలీస్ స్టేషన్ అధికారితో పాటు ఓ కానిస్టేబుల్ కూడా ప్రయాణిస్తుండగా .. పోలీస్ స్టేషన్ ఆఫీసర్, కానిస్టేబుల్ ఇద్దరూ సురక్షితంగా ఉన్నారని పేర్కొన్నారు. పేలుడు ధాటికి వాహనం ముందు భాగం దెబ్బతిన్నదని, ఈ ఘటనపై ఫర్సెగఢ్ పోలీస్ స్టేషన్ పరిధిలో కేసు నమోదయ్యిందని ఎస్పీ జితేంద్ర యాదవ్ ధృవీకరించారు.

వార్త


ఎవరూ తప్పుపట్టనంత ఉత్తమంగా చేసే వరకూ ఆగుదామని, మనిషి భావించి ఉంటే లోకంలో ఏ పని అసలు జరిగి ఉండేది కాదు.

-కార్డినల్ న్యూమాస్

# వెంటాడుతున్న కుక్కలు!

కుక్కల దాడులు అంతకంతకు పెరిగిపోతుండడం పట్ల సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతుంది. చిన్నారులను అత్యంత దారుణంగా కరిచి రక్తం కళ్లచూస్తున్నాయి. నిన్న మంగళవారం అప్పటి వరకు తల్లిఒడిలో ఆడుకున్న చిన్నారిపైకి ఒక శునకం దాడి చేసి ప్రాణాన్ని బలికొన్నది. వికారాబాద్ జిల్లా తాండూరు మండలం గౌతాపూర్ పరిధిలో బశ్వర్‌నగర్‌లో జరిగిన ఈ హృదయవిదారక సంఘటన చోటు చేసుకున్నది. స్వగ్రామాన్ని వదిలి జీవనం కోసం పరిశ్రమ ప్రాంగణంలో ఒక గదిలో ఉంటున్న దంపతుల ఆరునెలల చిన్నారిని పట్టపగలు ఓ శునకం ప్రవేశించి విచక్షణారహితంగా కరిచింది. తల్లిఒడిలోనే ఉన్న బాలుడిని భర్త మంచినీరు అడగడంతో నీరు ఇవ్వడానికి వెళ్లి వచ్చే లోపల కుక్క ఇంట్లోకి ప్రవేశించి బాలుడిని కరవడం తల్లి గమనించింది. తరమివేసేందుకు ఆమె ప్రయత్నించగా ఆమెపై కూడా దాడికి ప్రయత్నించింది. తీవ్ర గాయాలతో ఉన్న బాలుడిని సమీపంలోని మాతాశిశు సంక్షేమ ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు చెప్పారు. అప్పటివరకు చిరునవ్వులు చిందించిన కుమారుడు ఐదు నిమిషాల వ్యవధిలో విగతజీవుడుగా మారడం తల్లిదండ్రులను, స్థానికులను తీవ్రంగా కలచివేసింది. తరచుగా తెలుగు రాష్ట్రాలతోసహా దేశవ్యాప్తంగా కూడా కుక్కకాటుకు గురయ్యేవారి సంఖ్య గణనీయంగా పెరిగిపోతున్నది. గతంలో హైదరాబాద్‌లో శునకాల దాడిలో నాలుగేళ్ల బాలుడు ప్రాణాలు కోల్పోవడం అందరిని కలచివేసింది. ఇక రాజస్థాన్‌లో సిరోహిజిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో తల్లి చెంత నిద్రిస్తున్న నెలరోజుల పసికందును వీధికుక్కలు లాక్కెళ్లి దారుణంగా చంపివేశాయి. ఉత్తరప్రదేశ్‌లోని బరేలీలో దాదాపు ఇరవై శునకాలు ముకుమ్మడిగా దాడి చేయడంతో మూడేళ్ల బాలిక అక్కడికక్కడే మృతిచెందింది. ఆ చిన్నారి శరీరంపై దాదాపు రెండువందలకుపైగా కాట్లు ఉండడం అందరిని కలచివేసింది. అంతకుముందు ఒక సారి ఆంధ్రప్రదేశ్‌లోని అమరావతికి కూతవేటు దూరంలో ఉన్న అడవితక్కెళ్లపాడు గ్రామంలో మరో ఘోరసంఘటన చోటుచేసుకుంది. రెక్కాడితే కానీ డొక్కాడని దంపతులు ఇరువురు కూలీపని కోసం వెళ్లిన సమయంలో వారి నాలుగేళ్ల కుమారుడు ఇంటిముందు ఆడుకుంటుండగా కుక్కల గుంపు దాడికి ఎగబడింది. ఎక్కడపడితే అక్కడ కొరికివేశాయి. అందరు చూస్తుండగా పట్టపగలు నడి రోడ్డుపై కుక్కలు విచక్షణారహితంగా కరుస్తుంటే ఆ బాలుడు చేస్తున్న ఆర్తనాదాలు ఎవరి గుండెలు కరిగించలేకపోయాయి. ఎవరు అడ్డుకొని కాపాడలేకపోయారు. తీర అడ్డుకునేసరికి జరగాల్సింది జరిగిపోయింది. రక్తపుమడుగులో రోడ్డుపై కొనఊపిరితో కొట్టుకుంటున్న ఆ బాలుడిని ఆస్పత్రికి తరలించగా రక్తస్రావం పెరగడంతో ఫలితం దక్కలేదు. కుమారుడిపై ఆశలు పెట్టుకున్న తల్లిదండ్రులు కుప్పకూలిపోయారు. ఇలాంటి సంఘటనలు ఎన్నో జరుగుతున్నాయి. వీధి కుక్కల నియంత్రణకు ప్రభుత్వం చేపడుతున్న చర్యలు అంతగా ఫలితం ఇవ్వడం లేదనే చెప్పొచ్చు. రికార్డుల్లో తగ్గినట్లు రాసుకుంటున్నా వాస్తవ పరిస్థితులు ఇందుకు భిన్నంగానే ఉన్నాయి. దేశంలో 2012 నాటికి కోటిడెబ్బైఒక లక్షల కుక్కలుండగా 2019 నాటికి ఆ సంఖ్య కోటి యాభైమూడు లక్షలకు తగ్గినట్లు కేంద్ర ప్రభుత్వం లోక్‌సభలోనే ప్రకటించింది. అయితే కుక్కల సంఖ్య తగ్గుతున్నా కుక్కకాట్లు మాత్రం పెరిగిపోతున్నాయి. దేశవ్యాప్తంగా 2021లో దాదాపు పదిహేడు లక్షల మంది కుక్కకాట్లకు గురికాగా 2022 నాటికి ఇరవై లక్షల మందికిపైగా కుక్కకాట్లకు గురయ్యారు. రోజూ సగటున ఐదువేల ఐదువందల మంది శునకాల దాడుల్లో దేశవ్యాప్తంగా గాయపడుతున్నారు. దేశంలోనే అత్యధికంగా గత యేడాది మహారాష్ట్రలో మూడులక్షల నలభైవేల మంది, తమిళనాడులో మూడులక్షల ముప్పైవేల మంది కుక్కకాటుకు గురికాగా ఆంధ్రప్రదేశ్‌లో లక్షాఅరవైతొమ్మిది వేల మంది, ఉత్తరాఖండ్‌లో లక్షా అరవైరెండువేల మంది కుక్కలబారిన పడ్డారు. కుక్కకాట్లవల్ల వ్యాపిస్తున్న రెబీస్ వ్యాధితో కూడా ప్రాణాలు కోల్పోతున్నవారి సంఖ్య తక్కువేమీ కాదు. అందులోనూ ఈ కుక్కకాటు మరణాల్లో సగం వరకు భారత్‌లోనే సంభవిస్తున్నాయి. ఆ మృతుల్లో యాభైఒక్క శాతం మంది పదిహేనేళ్లలోపు పిల్లలేనని రెబీస్ నియంత్రణకు చేస్తున్న 'గ్లోబల్ అలయన్స్' సంస్థ ఆ మధ్య విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది. దీని చికిత్స వ్యయం భారత ఆర్థికవ్యవస్థపై అదనంగా దాదాపు మూడు కోట్ల వరకు భారం పడుతున్నది. ఇక జనం భయపడి విచక్షణారహితంగా కరిచే పిచ్చి కుక్కలను పట్టి దూరంగా వదిలి వచ్చే శిక్షణ కలిగిన సిబ్బంది కొరత కారణంగా దేశంలో అనేక నగరాల్లో ఈ బెడద పెరిగిపోతున్నది. ఇక రెబీస్ నిరోధక టీకాలు కొనుగోలు, సరఫరా అంతా ఒక మిథ్యగా మారిపోతున్నది. కోట్లాది రూపాయలు వ్యయం చేసి మందులు కొంటున్నట్లు చెప్తున్నా అందుబాటులో ఉండడం లేదు. శస్త్రచికిత్స చేస్తున్నట్లు రికార్డులు రాసుకుంటున్నా అవి కాగితాలకే పరిమితమవుతున్నాయనే వాదనను తోసిపుచ్చలేం. ఇప్పటికైనా పాలకులు ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాల్సిన అవసరం ఉంది. దేశంలో కేంద్ర ఆరోగ్యసేవల డైరెక్టర్ జనరల్ కార్యాలయం రూపొందించిన మార్గదర్శక సూత్రాలను త్రికరణశుద్ధిగా అన్ని స్థాయిల్లో అమలుకు ప్రయత్నాలు జరగాలి. రెబీస్ చికిత్సకు అవసరమైన అన్ని మందులు అందుబాటులో ఉంచాలి. ఇందులో ఏమాత్రం నిర్లక్ష్యం చేసినా తద్వారా వచ్చే రెబీస్ వ్యాధి మరెందరి చిన్నారులనో కబళించక తప్పదు.

మితిమీరిన ఆశలకు పోయేవారే ఎక్కువగా మోసాలకు గురి అవుతూ ఉంటారు.



అరిస్టాటిల్

విజయం సాధించగలమనే విశ్వాసం ఉన్నవాళ్లు విజయం సాధించి తీరుతారు.



డబ్ల్యు. ఎమర్సన్

## ప్రజావాక్కు



### మంచినీటి కొరత

నీరు సకలజనులు,సకల జీవరాశులకుప్రాణాధారం వర్షం. సముద్రాలు,నదులు,చెరువులు,కుంటలు, కాల్వల ద్వారా మనకు నీరు దొరుకుతుంది. అవసరమైన వనరుగా ఉన్న నీరుఇప్పుడు దొరకడంలేదు. రాష్ట్రవ్యాప్తంగా చెరువులు, కుంటలు పూర్తిగా మట్టి నిండిపోయినవి. దీంతో అడపాదడపాగా వచ్చిన వర్షాలవల్ల నీరు నిల్వ ఉండలేకపోతుంది. దీంతో తరచుగా నీటికొరత ఏర్పడటంతో తాగునీరు దొరకడం కష్టతరంగా మారింది. రియల్ ఎస్టేట్ వ్యాపారం అడ్డుఅదుపు లేకుండా పెరిగిపోవడంతో చెరువులు, కుంటలుఅన్యాక్రాంతానికి గురవుతున్నాయి.చెరువులు, కుంటల్లో పూడికలు చేరి నీటిశాతం దినదినంగా అడుగంటిపోతున్నాయి.వీటికి నీరందించే కాల్వలు, నాలాల్లోను పూడికలు ఏర్పడి నీరు అందడం లేదు. అలాగే గ్రామాల్లో భూగర్భజలాలు క్రమేపీ తగ్గిపోయే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. వేగంగా పెరుగుతున్న పట్టణీకరణకుతోడు అధికారుల నిర్లక్ష్యవైఖరి వలన చెరువులు, కుంటలు దురాక్రమణకు గుర వుతున్నాయి.

-సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

### కుక్కల స్వైర విహారం

పగలు, రాత్రి తేడా లేకుండా కుక్కలు రాజ్యమేలుతున్నాయి. ఉద్యోగ,వ్యాపార,ఉపాధి, ఇతర పనులనిమిత్తం బయటకు వెళ్లినవారు రాత్రిళ్లు తిరిగి రావాలన్నా, ఉదయాన్నే బయటకు వెళ్లాలన్నా భయపడుతున్నారు. అధికారులు కనీస చర్యలు చేపట్టకపోవడంతో వీధి కుక్కల సంతతి అటు పట్టణాల్లో, ఇటు గ్రామాల్లో దినదినాభివృద్ధి చెందుతూ, వృద్ధులు, చిన్న పిల్లలపై దాడి చేస్తున్నాయి.

-తూలుగు రమణారావు, అక్కరాపల్లి

### కాలనీ వివరాలు సేకరించండి

తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ ఆర్థిక సహాయంతో ఏర్పాటు చేసిన కాలనీలలో కొంత మంది భూ అక్రమాలకు పాల్పడుతున్నారు. భూకబ్జాలు చేస్తున్నారు. కనుక కలనీ ఏ సంవత్సరంలో ఏర్పడింది?ఎన్ని ప్లాట్లు ఉన్నాయి? ఏ ప్లాటు ఎవరిది?అమ్మిన వారికొన్న వారి వివరాలు, స్థలం విస్తీర్ణంఎంత? కాలనీలో ప్లాటుకున్న వారిపేరు గ్రామపంచాయతీలోనమోదు చేయాలి. అక్రమ భూకబ్జాలను నివారించాలి. కాలనీలలో భూ సమస్యలను పరిష్కరించాలి.

-రాపాక రవీందర్, జనగాం

### రికార్డు స్థాయి పోలింగ్

మే 13న జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఎపిలో రికార్డుస్థాయి పోలింగ్ నమోదైంది. ఎన్నికల కమిషనర్ తెలిపిన ప్రకారం 82.5శాతం ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. ఇందులో 1.2 శాతం పోస్టల్ బ్యాలెట్‌ను ఉపయోగించుకోవడం విశేషం. ఓటర్లను చైతన్యపరిచి పోలింగ్‌లో పాల్గొనేందుకు ఎన్నికల కమిషన్ తీసుకొన్న చర్యలు ఇందుకు ఎంతగానో దోహదపడ్డాయి. ఎన్నికల నిర్వహణలో భాగస్వాములైన ఉపాధ్యాయులు, ఉద్యోగులకు రవాణా సౌకర్యం, మంచి భోజన ఏర్పాట్లు, పోలింగ్ మెటీరియల్ సులభతరం చేయడంతో సంతోషం వ్యక్తపరుస్తున్నారు.ఉద్యోగులు పోస్టల్‌బ్యాలెట్‌లను ఉపయోగించుకునేందుకు ఫెసిలిటేషన్ సెంటర్లు ఏర్పాటు చేయడంతో ఉద్యోగులు రికార్డుస్థాయిలో పోస్టల్ బ్యాలెట్లు వేశారు.

-చల్లా చంద్రశేఖర్ రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### హార్టికల్చర్‌ను అభివృద్ధి పరచాలి

దేశంలో హార్టికల్చర్ అనే ఒక వ్యవసాయ విభాగం ఉన్న దాని పరిధిలో వేసే పంటలు చాలా తక్కువ. దేశంలో భూ ఉష్ణోగ్రతలు పెరిగిపోతుండడం వల్ల భారత దేశం అంతర్జాతీయ వేదికల మీద పంచామృత ప్రణాళికలు ప్రకటించవలసి ఉన్నది. వాటిని కొనసాగిస్తూనే పండ్ల పంటల ప్రణాళికను ప్రత్యేకంగా ప్రకటించవలసిఉంది.అయితే తెలంగాణలాంటి భూ పర్యవేక్షణ రాష్ట్రానికి పండ్ల ప్రణాళిక నుంచి అవకాశం కాగలదు. ముఖ్యంగా మామిడినిమ్మ,దానిమ్మ ఉసిరి,అరటి లాంటి పండ్లు ప్రధాన మంత్రి ఇటీవల అతివల ఆరోగ్యం కోసం ప్రకటించిన పిఎం సికిల్‌మిషన్‌కి బాగా తోడ్పాటును అందిస్తుంది. దానిమ్మ వంటి రక్తహీనత లేకుండా చేయడంలోను అరటి బలాన్ని పెంచడంలోనూ సహాయం చేయగలవు. ప్రభుత్వం కచ్చితంగా ఆ దిశలో ఆలోచన చేయాలి. తెలంగాణ హరితహారం దేశవ్యాప్తంగా అమలు చేసే అవకాశం ఆలోచన చేయాలి.

–భారత అవినాష్, జనగామ

### అదనపు రైళ్లను నడపాలి

భారతదేశంలోని రవాణా వ్యవస్థలో రైల్వే వ్యవస్థ అతిపెద్దది. నిత్యం వేలమందికిపైగా ప్రయాణికులు రైళ్లలో ప్రయాణిస్తుంటారు. ప్రతిరోజు కొన్ని వేల కోట్ల రూపాయల ఆదాయం రైల్వే వ్యవస్థకువస్తోంది. అయితే ఇప్పుడున్న అన్ని రైళ్లలో సాధారణ బోగీలు చాలా తక్కువగా ఉంటున్నాయి. కొన్ని సంవత్సరాల నుంచి వీటిసంఖ్యను కేంద్రప్రభుత్వం పెంచడంలేదు.

- కె. శ్రావణ్, హైదరాబాద్

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# ప్రజాస్వామ్యం ఓడిందా! గెలిచిందా?

**వంద శాతం ఓటర్లు ఓట్లు వేయాలంటే రాజకీయ నాయకులు ఎన్నికల కమిషన్‌కు చెల్లిస్తున్న డిపాజిట్‌ను వంద శాతం పెంచాలి. ఎవరైతే ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకుంటారో ఆ డబ్బుల నుండి ఓటర్లకు ఓటు వేసినప్పుడు దినసరి కూలి చెల్లించడం ద్వారా వారు కోల్పోతున్న కూలీ డబ్బులు పోలింగ్ బూత్‌లో చెల్లించినట్లయితే వంద శాతం ఓటింగ్ కావడం కాకుండా రాజకీయ నాయకులు ప్రలోభపెట్టే డబ్బులకు ఆశపడకుండా, స్వేచ్ఛగా, స్వతంత్రంగా పరిరక్షించేందుకోసం రాజ్యాంగ విలువలను కాపాడేందుకోసం అవకాశం ఉంది. ప్రతి ఓటరు ఆధార్‌కార్డుతో ఓటరు కార్డు లింక్ చేయడం ద్వారా రెండు చోట్ల ఓట్లు వేసే అవకాశాన్ని తొలగించాలి. ఓటు వేయని ఓటర్‌కు కూడా జవాబుదారీతనం కలుగుతుంది.**

**ఎస్.బాల్‌రాజ్**

భారత రాజ్యాంగం ప్రకారం ఏర్పడ్డ జాతీయ ఎన్నికల కమిషన్‌లో ముగ్గురి సభ్యులతో భారత ఎన్నికల కమిషన్ రాజ్యాంగబద్ధంగా ఏర్పాటైంది. భారత ఎన్నికల కమిషన్‌కు స్వయం ప్రతిపత్తి కలిగిన భారత ఎన్నికల కమిషన్ నిర్మాణ స్వరూపం చాలా గొప్పది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన 75 సంవత్సరాల కాలంలో ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టేందుకోసం జరిగే అసెంబ్లీ, పార్లమెంటుకు జరిగే ఎన్నికలను నిర్వహించి ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి ఎన్నికలను నీతిగా, నిజాయితీగా, నిబద్ధతగా, అవినీతికి తావులేకుండా ఎన్నికలు జరపాల్సిన బాధ్యత భారత ఎన్నికల కమిషన్‌పై ఉన్నది. పార్లమెంటరీ ప్రజాస్వామ్య పరిరక్షణకు ఐదుసంవత్సరాలకు ఒకసారి జరిగే ఎన్నికల్లో భారతదేశ పౌరులు వయోజనులు అయి నటువంటి వారు పోటీచేసేందుకు అర్హులు. కానీ దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కాలంలో చట్టసభలకు పోటీ చేస్తున్నవారు, గెలిచే వారు ప్రధానంగా కోటీశ్వరులు, ధనవంతులు, బడా పారిశ్రామిక వేత్తలు. పేదలు, మధ్యతరగతి ప్రజలు పోటీచేసే అవకాశం ఉన్నా ఆర్థిక స్తోమతలేక పోటీకి దూరమవుతున్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో భాగస్వాములు కాలేకపోతున్నారు. కానీ డా॥ బి.ఆర్. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం కల్పించిన దానిని బట్టి రిజర్వేషన్ల వల్ల అతికొద్ది మంది ఎస్సీ,ఎస్టీలు చట్టసభలకు ఎన్నికవుతున్నా వారిలో కూడా కోటీశ్వరులే ఎన్నికవుతున్నారంటే భారత ఎన్నికల కమిషన్ పునర్ సమీక్షించుకోవాలి. ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి జరిగే ఎన్నికలు ప్రజాస్వామ్య పరిరక్షణకు పేద, మధ్యతరగతి ప్రజల ఆర్థిక అభివృద్ధికి, దేశంలో పెరుగుతున్న నిర్లక్షరాస్యతను, నిరుద్యోగాన్ని, పేదరికాన్ని నిర్మూలించేందుకు చట్టసభలలో నిర్ణయం చేసి దేశాభివృద్ధికి పూనుకోవాల్సిన పార్లమెంటు సభ్యులు ఒకసారి గెలిస్తే లక్షల్లో వేతనాలు, విమాన, రైలు, బస్సు, ఉచిత ప్రయాణాలు, నివాస క్వార్టర్లు పార్లమెంటు క్యాంటిన్‌లో అతిచౌకధరకే పరిపుష్టి కలిగిన ఆహారం, పార్లమెంటు సభ్యులు ఏదైన కొనుగోలు చేస్తే అనేక రాయితీలు కల్పిస్తున్నది కేంద్ర ప్రభుత్వం. కానీ వారి గెలుపునకు కారణమైన ఓట్లేసి గెలిపించిన ఓటర్లు అదే పేదరికం, నిత్య దరిద్ర్యంతో అర్థాకలితో అలమటిస్తూ, కూలీ, నాలి చేసుకుంటున్నా కూలీ రేట్లు సరిపోక పస్తులుంటున్న విషయాన్ని ఎన్నికల కమిషన్ పరిగణనలోకి తీసుకోవాలి. చట్టసభలకు జరిగే ఎన్నికలలో పాల్గొనే అభ్యర్థులు ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం ఖర్చును పరిమితం చేసినప్పటికీ వారు పెడుతున్న ఖర్చు వందరెట్లకుపైగా ఉంటుందంటే ఎన్నికల కమిషన్‌కు తెలియక కాదు. కానీ నామినేషన్ వేసిన రోజు నుండి ఎన్నికల ఫలితాలు వచ్చే వరకు ఎన్నికల నిబంధనలు వెంటాడుతున్నా ఏ అభ్యర్థి కూడా నీతిగా, నిజాయితీగా లెక్కలు రాసి ఎన్నికల కమిషన్‌కు సమర్పించిన దాఖలాలు లేవు. పార్లమెంటు సభ్యునిగా ఎన్నికైన సభ్యుడు ఐదు సంవత్సరాల తర్వాత మళ్లీ గెలవకపోయినా తాను చనిపోయేంతవరకు పింఛను, చనిపోయిన తర్వాత తన వారసులకు పింఛను ఇస్తున్న ప్రజాప్రతినిధులపై ఎన్నికల కమిషన్ ఎందుకు కొరడా ఝుళిపించడం లేదో అర్థంకాదు. ఎందుకంటే ఓట్లేసిన ప్రజలు, కార్మికులు, స్త్రీలు, బలహీన వర్గాలకు సంబంధించిన ప్రజానీకం ఓట్లేసి గెలిపిస్తే జీవి



తాంతం దోపిడీకి, అన్యాయానికి గురవుతూ కనీస పింఛను లేక, కనీస వేతనాలు లేక, కనీస చట్టాలు అమలు కాక అన్నమో రామచంద్రా అని అంగలారుస్తున్న ఓదార్చే నాయకుడు లేడు. భారత ఎన్నికల కమిషన్ ఓటర్ల సంక్షేమం గురించి పట్టించుకున్న పాపానపోలేదు. ప్రజాస్వామ్య పరిరక్షణలో ఎన్నికలు కీలకమైనప్పటికీ నేటికీ కూడా ఎన్నికలలో 40 శాతానికి మించని ఓటర్లు చదువు సంధ్య లుండి, అవగాహన ఉండి ప్రజాస్వామ్యాన్ని బతికించాల్సిన వారే ఎన్నికల్లో పాల్గొనకపోతే ఎన్నికల కమిషన్ ఏ కఠిన నిర్ణయాలు తీసుకోకుండా ఉండటం ఆశ్చర్యానికి గురిచేస్తుంది. చట్టసభలలో సమగ్రమైన చర్చలు జరిపి దేశాభివృద్ధికి, ప్రజల అభివృద్ధికి మేలు జరగాలంటే ప్రతి ఎన్నికల్లో 100 శాతం ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నప్పుడే ఇది సాధ్యమవుతుంది. అందుకు పోటీ చేస్తున్న అభ్యర్థులు ఎన్నికల కమిషన్ కళ్లు గప్పి ప్రచారం ముగిసిన తర్వాత ఇంటింటికి తిరిగి ఓట్లను కొనుగోలు చేసేందు కోసం కోట్లాది రూపాయలు ఓటర్లకు చెల్లిస్తున్నారు. ఇది రాజ్యాంగ విరుద్ధం. అయినప్పటికి ఎన్నికల కమిషన్ అటు వైపు ఆలోచన చేయకుండా ఎన్నికలు జరిపి చేతులు దులుపుకుంటున్న విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారు. అభ్యర్థులకు విధించిన ప్రచార ఖర్చు పరిమితికి దాటి ఓటర్లకు డబ్బులు, మద్యం ఎన్నికల్లో పాల్గొన్న కార్యకర్తలు వారికి రోజువారి ఖర్చులు పంపిణీ చేస్తూ లెక్కలేనంత డబ్బును ఖర్చు చేస్తున్నారు. అందుకే భారత ఎన్నికల కమిషన్ పోటీ చేసే అభ్యర్థులు ఓటర్లకు డబ్బులు నేరుగా పంపిణీ చేయకుండా, ప్రలోభాలకు గురిచేయకుండా స్వేచ్ఛగా, స్వతంత్రంగా ఓటువేసే పరిస్థితిని కల్పించాలి. నూటికి నూరు శాతం ఓటర్లు పోలింగ్ బూతుకు రావాలంటే ఓటు వేయాలంటే వారందరికి ఓటర్ పాస్‌బుక్‌లు ఇవ్వాలి. ప్రతి ఎన్నికల్లో ఓటువేసినప్పుడు పాస్‌బుక్‌లో పోలింగ్ ఆఫీసర్ ఓటు వేసినట్లు ఎంట్రీ చేయడం ఓటువేసేందుకు ప్రభుత్వాలు, యాజమాన్యాలు, వ్యాపార సంస్థలు సెలవుతో కూడిన వేతనం ఇస్తున్నా ఓట్లు వేయకుండా సెలవును ఒక జాలీడేగా గడిపేస్తూ, టివీలు, సినిమాలు, క్రికెట్ వంటివి చూస్తూ కాలయాపన చేస్తున్నారు తప్ప ఓటు వేయడం లేదు. అందుకే ఓటు వేయకుండా ఉన్న ఓటర్లకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, పెన్షన్లు, ఇతర సౌకర్యాలను కల్పించకుండా కఠిన నిర్ణయాలు చేయాలి. వంద శాతం ఓటర్లు ఓట్లు వేయాలంటే రాజకీయ నాయకులు ఎన్నికల కమిషన్‌కు చెల్లిస్తున్న డిపాజిట్‌ను వంద శాతం పెంచాలి. ఎవరైతే ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకుంటారో ఆ డబ్బుల నుండి ఓటర్లకు ఓటు వేసినప్పుడు దినసరి కూలి చెల్లించడం ద్వారా వారు కోల్పోతున్న కూలీడబ్బులు పోలింగ్ బూత్‌లో చెల్లించినట్లయితే వంద శాతం ఓటింగ్ కావడం కాకుండా రాజకీయ నాయకులు ప్రలోభపెట్టే డబ్బులకు ఆశపడకుండా, స్వేచ్ఛగా, స్వతంత్రంగా పరిరక్షించేందుకోసం రాజ్యాంగ విలువలను కాపాడేందుకోసం అవకాశం ఉంది. ప్రతి ఓటరు ఆధార్‌కార్డుతో ఓటరు కార్డు లింక్ చేయడం ద్వారా రెండు చోట్ల ఓట్లు వేసే అవకాశాన్ని తొలగించాలి. ఓటు వేయని ఓటర్‌కు కూడా జవాబుదారీతనం కలుగుతుంది. ఎన్నికల కమిషన్ రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని ఓటరు ప్రాథమిక హక్కులను కాపాడటం ద్వారానే ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతుందని, ఆ విధంగా ఎన్నికల కమిషన్ తగిన చర్యలు తీసుకొని భవిష్యత్తులో జరిగే చట్టసభల ఎన్నికలలో తగిన సంస్కరణలు, కఠినమైన నిర్ణయాలు చేసి వంద శాతం ఓటర్లు ఓటువేసే విధంగా రాజకీయ నాయకుల ప్రలోభాలతో ఓటర్లను కొనుగోలు చేయకుండా కఠిన చర్యలు తీసుకొని భారత ఎన్నికల వ్యవస్థను కాపాడాలి. •

# ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో పట్టుసాధించేది ఎవరో?

**భైరి వెంకటేశం**

నిన్నటివరకు రాష్ట్రవ్యాప్తంగా హోరాహోరీగా జరిగిన పార్లమెంటు ఎన్నికల సమరం ముగిసింది. ఇక ఇదే మాసంలో మే 27న మరో ఎన్నిక ఉమ్మడి వరంగల్, నల్గొండ, ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గ ఉప ఎన్నికలు జరగనున్నాయి. ప్రధాన రాజకీయ పక్షాలు ఈ ఎన్నికను కూడా ప్రతిష్టాత్మకంగా భావిస్తూ బలమైన నాయకులను బరిలో నిలిపాయి. వీరితోపాటు స్వతంత్ర్య అభ్యర్థులతో కలిపితే చివరగా 52మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. చట్టసభలలో కొన్నివర్గాల ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం తమగళాన్ని తామే వినిపించే అవకాశాన్ని భారత రాజ్యాంగం శాసన వ్యవస్థ ద్వారా కల్పించింది. ఇందులో ముఖ్యంగా స్థానిక సంస్థల ప్రతినిధులు, శాసనసభ్యులు, ఉపాధ్యాయులు, పట్టభద్రులు తమ ప్రతినిధులను పెద్దల సభకు పంపించేందుకు ప్రత్యేక ప్రక్రియ ద్వారా ఎన్నుకోవడం జరుగుతుంది. రాష్ట్ర గవర్నర్ ద్వారా కూడా వివిధ రంగాల్లో కృషి చేసిన నిష్ణాతులైన వారిని శాసనమండలికి నామినేట్ చేయడం జరుగుతుంది. వీరంతా తమ వర్గాల సమస్యలను నేరుగా, చట్టసభల్లో ప్రస్తావించడంతోపాటు ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలకు పలు సహేతుకమైన సూచనలు చేసే అవకాశం ఉంటుంది. ప్రస్తుతం ఉమ్మడి వరంగల్ ఖమ్మం నల్గొండ జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గానికి 2021 సంవత్సరంలో ఎమ్మెల్సీగా గెలిచినవారు ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో జనగామ ఎమ్మెల్యేగా గెలవడం వల్ల ఆయన తన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయడంతో ఇక్కడ ఉప ఎన్నిక అనివార్యమైంది. ప్రస్తుతం ఇక్కడ గెలిచేవారికి2027 వరకు అంటే ఇంకా మూడు సంవత్సరాల పదవీకాలం మాత్రమే ఉంటుంది. ఈ నేపథ్యంలో నియోజకవర్గ ముఖచిత్రాన్ని పరిశీలిస్తే ఉమ్మడి వరంగల్, నల్గొండ, ఖమ్మం జిల్లాలో మొత్తం 12 జిల్లాలు, 34 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఈ పట్టభద్రుల నియోజకవర్గం విస్తరించి ఉంటుంది. సాధారణ అసెంబ్లీ ఎన్నికల్లో మాదిరిగా కాకుండా ఎమ్మెల్సీ ఎన్నికలు జరిగే ప్రతిసారీ ఆయా నియోజక వర్గంలోని పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపును ప్రాధాన్యత క్రమంలో లెక్కిస్తారు. అనగా పోలైన మొత్తం ఓట్లలో 50శాతం కంటే ఎక్కువ మొదటి ప్రాధాన్యత వచ్చిన అభ్యర్థి గెలిచినట్లుగా ప్రకటిస్తారు. పోలైన ఓట్లలో 50శాతం కంటే ఎక్కువ రాకుంటే రెండో ప్రాధాన్యత ఓట్లను లెక్కిస్తారు. ఈ పట్టభద్రుల నియోజక వర్గంలో 2015లో జరిగిన ఎన్నికల్లో 2.81 లక్షల మంది పట్టభద్రులు తమ ఓటును నమోదు చేసుకోగా, 2021లో జరిగిన ఎన్నికల్లో అత్యధికంగా 5,05,565 మంది ఓటర్లు నమోదు చేసుకున్నారు. కానీ ఇందులో 3,74,117 మంది పట్టభద్రులు మాత్రమే తమ ఓటును సరైన విధానంలో వినియోగించుకున్నారు. మిగతా ఓట్లు చెల్లకుండాపోయాయి. కాగా ప్రస్తుతం 2024లో జరిగే ఈఎన్నికల్లో గతంకంటే తక్కువగా అంటే 4,61,806 మంది మాత్రమే తమ ఓట్లను నమోదు చేసుకోగా ఇందులో పురుషులు 2,87,007, స్త్రీలు 1,74,794 ఉన్నారు. కాగా ఈ ఎన్నికల్లో నల్గొండ జిల్లాలో 80,559 మంది, సూర్యాపేటలో 51,293, భువనగిరిలో 33,926, ఖమ్మంలో 83,606, భద్రాద్రి కొత్తగూడెంలో 39,898, భూపాలపల్లిలో 12,460, ములుగు 10,237, మహబూబ్‌బాద్ 34,759,వరంగల్ 43,594, హనుమకొండ 43,483, జనగామ 23,320, సిద్ధిపేటలో 4,671 మంది ఓటర్లు నమోదైఉన్నారు.వీరిలో సగానికిపైగా నిరుద్యోగులే ఉన్నారు. ముఖ్యంగా తెలంగాణ ఉద్యమానికి ఊపిరిగా నిలిచిన ఉస్మానియా, కాకతీయ విశ్వవిద్యాలయాల విద్యార్థులతోపాటు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న నిరుద్యోగులు,ఉద్యోగ, ఉపాధ్యాయులు ఈఎన్నికపై ప్రభావం చూపబోతున్నారని స్పష్టమవుతుంది. నీళ్లు,నిధులు, నియామకాలు ఈ మూడు లక్ష్యాలపై తెలంగాణ రాష్ట్రంఏర్పాటైంది. రాష్ట్రంఏర్పడి పదేళ్లు గడుస్తున్న తరుణంలో కూడా ఇంకా నియామకాల అంశంపైనే పోరాటాలు జరుగుతుండడం అనేది గత ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపుతుంది.ఇంటికో ఉద్యోగం ఇస్తామని ప్రజలను మభ్యపెట్టి అధికారం చేజిక్కించుకున్న గత పాలకులు నిరుద్యోగులను పట్టించుకోవడం మానేశారు. చదువుకుని కార్మికుల బలగంలో చేరాల్సిన యువత ఉపాధి,ఉద్యోగాల కోసం ఎదురుచూస్తోంది. గతయేడాది కాలంలోనే రాష్ట్రంలో నిరుద్యోగ సగటు 2.2 శాతం పెరిగింది. గత యేడాది జనవరి నాటికి 7.7 శాతంగా ఉన్ననిరుద్యోగం డిసెంబరు నాటికి 9.9శాతంగా నమోదైంది. జాతీయస్థాయిలో నిరుద్యోగ సగటు7.2శాతం కన్నా ఇది 2.7 శాతం అధికం. ప్రస్తుత ప్రభుత్వంపై కూడా నిరుద్యోగులకు పూర్తిస్థాయిలో విశ్వాసం కలగడం లేదు. కాబట్టి నిరుద్యోగం నియామకాలఅంశం ఎమ్మెల్సీఎన్నికల్లో ప్రధాన ప్రచార అస్త్రంగా మారనుందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. •

# కాలుష్యంతో విషపూరితమవుతున్న నీళ్లు

**డి.అశోక్**

ప్రకృతి సమస్త జీవులకు ప్రసాదించిన ఒక అపురూపమైన పదార్థం నీళ్లు. ప్రకృతిలో ఉన్న సమస్త జీవులకు నీరు ప్రాణాధారం. తొలి జీవి పుట్టుక నీటితోనే జరిగింది. తాగునీరు అరుదైన వస్తువుగా మారింది. గ్రామాల్లో, పట్టణాల్లో నివసించే కోట్లాది ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు సరఫరా చేసే ప్రక్రియ సక్రమంగా నిర్వర్తించలేకపోతున్నాయి పలు దేశాలు. అధిక జనాభా కలిగిన భారతదేశం కూడా స్వచ్ఛమైన తాగునీరు అందించలేకపోవడంతో అతి పెద్ద సమస్యగా రూపుదాల్చింది. దేశంలోని 80 శాతం జనాభా మంచినీళ్ల రూపంలో విషం తాగుతున్నారు. ఆ విషయాన్ని ఇండియన్ పార్లమెంట్ సాక్షిగా బయటపెట్టారు. దిగ్భ్రాంతి కలిగించేలా రాజ్యసభ చెప్పిన లెక్కల ప్రకారం దాదాపు భారతదేశ జనాభా విషపూరిత మంచినీళ్లు తాగుతున్నారు. అన్ని రాష్ట్రాల్లోని భూగర్భ జలాల్లో విషపూరిత లోహాలు అధికంగా ఉన్నట్లు వెల్లడించింది. దేశ జనాభాలో 80 శాతానికిపైగా ప్రజలు భూమి నుండి నీటిని పొందుతున్నారు. భూగర్భజలాల్లో ప్రమాదకర లోహాలు నిర్దేశిత ప్రమాణాన్ని మించి ఉన్న నీళ్లను తాగుతున్నారని జల్ శక్తి మంత్రిత్వశాఖ చెబుతోంది. తాగునీటి వనరులు కలుషితమై ఉన్న నివాస ప్రాంతాల సంఖ్యను రాజ్యసభ బయట పెట్టింది. ఆ నివేదిక ప్రకారం 671 ప్రాంతాలు ఫ్లోరైడ్, 814 ప్రాంతాలు ఆర్సెనిక్, 14,079 ప్రాంతాలు ఇనుము, 9,930 ప్రాంతాలు లవణీయత, 517 ప్రాంతాలు నైట్రేట్, 111 ప్రాంతాలు భారీ లోహాలతో ఉన్న భూగర్భజలాలు ఉన్నాయని వివరించింది. భూగర్భజలాల్లోని విషం నగరాల కంటే గ్రామాలలో చాలా తీవ్రంగా ఉంది. గ్రామాల్లో తాగునీటికి ప్రధాన వనరులు చేతి పంపులు, బావులు, నదులు లేదా చెరువులు. సాధారణంగా గ్రామాల్లో ఈ నీటిని శుభ్రం చేయడానికి మార్గం లేదు. దీంతో గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు విషపూరితమైన నీటిని తాగాల్సివస్తోందని రాజ్యసభ వెల్లడించింది. ప్రభుత్వం జల్ జీవన్ మిషన్‌ను ఆగస్టు 2019లో ప్రారంభించినట్లు లోక్‌సభకు తెలిపింది. దీని కింద 2024నాటికి ప్రతి గ్రామీణ ఇంటికి కుళాయిల ద్వారా తాగునీరు సరఫరా చేయాలి. కానీ ప్రభుత్వం ఇచ్చిన డేటా ప్రకారం ఇప్పటివరకు 9.81 కోట్ల కుటుంబాలకు కుళాయి నీటిని సరఫరా చేస్తున్నారు. ఇది కాకుండా అమృత్ 2.0పథకాన్ని కేంద్ర ప్రభుత్వం అక్టోబర్ 2021లో ప్రారంభించింది. దీని కింద వచ్చే ఐదు సంవత్సరాలలో అంటే 2026 నాటికి అన్ని నగరాలకు కుళాయి నీటిని సరఫరా చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారని రాజ్యసభ వేదికగా ప్రభుత్వం చెబుతోంది. నీరు రాష్ట్రానికి సంబంధించిన అంశమని, కాబట్టి ప్రజలకు తాగునీరు అందించాల్సిన బాధ్యత రాష్ట్రాలదేనని కేంద్ర ప్రభుత్వం పార్లమెంటు వేదికగా తెలపడం గమనార్హం. అయితే కేంద్ర ప్రభుత్వం కూడా స్వచ్ఛమైన తాగునీటిని అందించేందుకు అనేక పథకాలు



అమలు చేస్తోందని వివరించింది. భారతదేశవ్యాప్తంగా జనాభా తాగుతోన్న విషపూరిత మంచినీళ్ల గురించి రాజ్యసభ వేదికగా కేంద్రం చెప్పిన ముఖ్యఅంశాలివి. 25 రాష్ట్రాల్లోని 209 జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో భూగర్భజలాల్లో లీటరుకు 0.01 మి.గ్రా కంటే ఎక్కువ ఆర్సెనిక్ ఉంటుంది. 29 రాష్ట్రాల్లోని 491 జిల్లాల్లోని కొన్నిప్రాంతాల్లో భూగర్భ జలాల్లో ఐరన్ లీటరుకు 1.మి.గ్రా కంటే ఎక్కువగా ఉంటుంది. 11 రాష్ట్రాల్లోని 29 జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో భూగర్భ జలాల్లో కాడ్మియం లీటరుకు 0.03 మి.గ్రా కంటే ఎక్కువగా ఉంటుంది. ఒకవ్యక్తి ప్రతిరోజూ సగటున మూడు లీటర్ల నీరు తాగుతాడని సాధారణంగా నమ్ముతారు. అయితే ప్రభుత్వ పత్రాల ప్రకారం ఆరోగ్యంగా ఉండాలంటేరోజూ కనీసం రెండు లీటర్ల నీరుతాగాలి. మీరు ప్రతిరోజూ రెండు లీటర్ల నీరు తాగితే, కొంత మొత్తంలో విషం శరీరంలోకి ప్రవేశిస్తుంది. భూగర్భజలాల్లోని ఆర్సెనిక్, ఇనుము, సీసం, కాడ్మియం, క్రోమియం, యురేనియం నిర్దేశిత ప్రమాణాల కంటే ఎక్కువగా ఉండటం వల్ల మన ఆరోగ్యంపై ప్రత్యక్ష ప్రభావం చూపుతుంది. అధిక ఆర్సెనిక్ అంటే చర్మ వ్యాధులు, క్యాన్సర్ వచ్చే ప్రమాదం పెరుగుతుంది.అధిక ఇనుము అల్జీమర్స్, పార్కిన్సన్స్ వంటి నాడీవ్యవస్థకు సంబంధించిన వ్యాధులను సూచిస్తుంది.నీటిలో అధిక మొత్తంలో సీసం మన నాడీ వ్యవస్థపై ప్రభావం చూపుతుంది. అధిక స్థాయి కాడ్మియం మూత్రపిండాల వ్యాధుల ప్రమాదాన్ని పెంచుతుంది. అధిక మొత్తంలో క్రోమియం చిన్న ప్రేగులలో వ్యాపించే హైపర్‌ప్లాసియాకు కారణమవుతుంది. ఇది కణితుల ప్రమాదాన్ని పెంచుతుంది. తాగేనీటిలో యురేనియం అధికంగా ఉండటం వల్ల కిడ్నీవ్యాధులు,కేన్సర్ వచ్చే ప్రమాదం ఉంది. మొత్తంమీద విషపూరిత మంచినీళ్లు తాగుతూ దేశ జనాభా అనారోగ్యానికి గురవుతున్నారు. అరవై శాతం దేశ జనాభానీళ్లు లేక నానాయాతనలు పడుతున్నారని, ప్యూరిఫైడ్ వాటర్ అందక యేటా దాదాపు రెండు లక్షల మంది చనిపోతున్నారని గతంలో నీతిఆయోగ్ ఆవేదన వెలిబుచ్చింది. 2030 నాటికి ఇప్పుడు ఉన్న నీటికి రెండింతలు డిమాండ్ అవసరమవుతుందని అంచనా వేసింది. 2030 నాటికి దేశజనాభాలో 40శాతం మంది గొంతు తడుపుకోవడానికి నీళ్లే దొరకని పరిస్థితి వస్తుందని, కాంపోజిట్ వాటర్ మేనేజ్‌మెంట్ ఇండెక్స్ రిపోర్టు కూడా గతంలో వెల్లడించింది. మూడేళ్లక్రితం నాటి నివేదిక ప్రకారం నీళ్లకు సంబంధించి దేశం డేంజర్ జోన్‌లో ఉంది. ఈ క్రైసిస్ నుంచి బయటపడటానికి సర్కార్‌వెంటనే చర్యలుచేపట్టాలని కోరింది.యుద్ధ ప్రాతిపదికన వాటర్ రిసోర్సెస్ మేనేజ్‌మెంట్‌ని పక్కాగా అమలు చేయాలని సూచించింది. మంచినీళ్లు దొరక్కపోవడంతో చాలామంది కలుషితనీళ్లనే తమకు తెలిసిన పద్ధతిలో శుద్ధి చేసుకుని తాగుతున్నారు. దీంతో ప్రతి యేడాది రెండు లక్షల మంది కలుషిత నీళ్లు తాగి ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. అడుగంటిపోతున్న గ్రౌండ్ వాటర్‌ని సీడబ్ల్యు సీరియస్‌గా తీసుకుంది. గ్రౌండ్ వాటర్‌ని అదే విధంగా వ్యవసాయానికి అవసరమైన నీళ్లను పెంచుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేసింది. •

16-5pg5.qxd:16-5pg5.qxd 1/1/02 5:57 AM Page 1





## కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియాకు మాతృ వియోగం

**న్యూఢిల్లీ,మే 15:** కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియాకు మాతృవియోగం కలిగింది. కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియా తల్లి మాధవి రాజే సింధియా నిమోనియాతో బాధపడుతోన్న ఆమె..కొద్దిరోజులుగా వెంటిలెర్‌పై ఆసుపత్రి వర్గాలు ప్రకటన విడుదల చేశారు. నిమోనియాతో బాధపడుతోన్న ఆమె కొద్దిరోజులుగా వెంటిలేటర్‌పై చికిత్స పొందుతున్నారు. మధ్య ప్రదేశ్‌లోని గ్వాలియర్‌లో ఆమె అంత్యక్రియలు జరుగుతాయని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. నేపాల్ రాజకుటుంబానికి చెందిన మాధవి రాజే ప్రముఖ కాంగ్రెస్ నాయకుడు, మహారాజ మాధవరావు సింధియా-2ను వివాహం చేసుకున్నారు. కాగా 2001లో ఉత్తరప్రదేశ్‌లోని జరిగిన విమాన ప్రమాదంలో ఆయన మరణించారు. మాధవిరాజే ఎన్నో స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహించారు. పేదలకు సరైన విద్య,వైద్యం, అందించాలనే సంకల్పంతో 24 సేవా ట్రస్టులను నెలకొల్పి సేవ చేశారు.

## నేడు చైనాకు రష్యా అధ్యక్షుడు పుతిన్

### రెండు రోజుల పర్యటన



**మాస్కో, మే 15:** రష్యా అధ్యక్షుడిగా ఐదోసారి ఎన్నికైన వ్లాదిమిర్ పుతిన్ ఈసారి తన తొలి విదేశీ పర్యటనలో చైనాలో చేయనున్నారు. ఈ నెల 16, 17 తేదీల్లో పుతిన్ చైనాలో పర్యటించనున్నారని చైనా విదేశాంగశాఖ ఇప్పటికే ప్రకటించింది. గత ఎనిమిది నెలల కాలంలో పుతిన్ రష్యాలో పర్యటించడం ఇది రెండోసారి. రష్యా అధ్యక్షుడిగా ఐదోసారి ఎన్నిక కాక ముందు కూడా పుతిన్ చైనాలో పర్యటించారు. చైనా పర్యటనలో భాగంగా ఆ దేశ అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో పుతిన్ సమావేశం కానున్నారు. ఇరు దేశాల నడుమ దౌత్య సంబంధాలపై వారు చర్చించనున్నారు. రష్యా, చైనాల మధ్య దౌత్య సంబంధాలపై వారు చర్చించనున్నారు. రష్యా, చైనాల మధ్య దౌత్య సంబంధాలు నెలకొని 75 యేళ్లు అయిన సందర్భంగా జిన్‌పింగ్ ఆహ్వానం మేరకు పుతిన్ చైనాను సందర్శిస్తున్నారని రష్యా విదేశాంగ శాఖ తెలిపింది. కాగా, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ గతవారమే ఐరోపాలో అయిదు రోజుల పర్యటన ముగించుకొని వచ్చారు. ఐరోపాలో రష్యాకు సన్నిహితమైన సెర్బియా, హంగరీలనూ జిన్‌పింగ్ సందర్శించారు. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమాన్యుయేల్ మాక్రాన్‌తో జరిపిన చర్చల్లో రష్యాక ఆయుధాలను కానీ, యుద్ధానికీ, పౌర ప్రయోజనాలకు రెండింటికి ఉపకరించే సాధనాలను కానీ సరఫరా చేయబోమని జిన్‌పింగ్ హామీ ఇచ్చారు.



## ప్రియాంక కుమార్తెపై సోషల్ మీడియాలో పోస్టులు

### కేసు నమోదు చేసిన హిమాచల్ పోలీసులు

**సిమ్లా, మే 15:** కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ కుమార్తె మరియా గాంధీని ఉద్దేశించి ట్వీట్‌చేసిన వ్యక్తిపై హిమాచల్‌ప్రదేశ్‌పోలీసులు కేసునమోదు చేసారు. కాంగ్రెస్ కార్యకర్త ప్రమోద్‌గుప్తా ఫిర్యాదుతో ఎఫ్‌ఐఆర్ నమోదుచేసారు. అనూప్‌వర్మ అనే నెటిజన్ మిరయా గాంధీకి వేలకోట్లు ఆస్తులున్నాయని ఆమె పేరుమీద మూడు వేల కోట్ల ఆస్తులున్నట్లు ట్వీట్ చేసాడు. దీనిపై కాంగ్రెస్ కేడర్ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆధారాల్లేకుండా ఇలాంటి వార్తలు ప్రచారం చేయడమేమిటని ప్రశ్నించారు. ఇదిప్రజలను తప్పుదోవ పట్టించడమేనని ట్వీట్ చేసిన అనూప్‌వర్మపై చర్యలు తీసుకోవాలని పోలీసులను డిమాండ్ చేసారు. మిరయా గాంధీపై ట్వీట్ చేసిన అనూప్ వర్మ ఐడిని పరిశీలించామని, ఆయన ఐఎఫ్ ఫ్లైట్ లెఫ్టినెంట్ డిఫెన్స్ అనలిస్టునని ట్విట్టర్‌లో చెప్పుకున్నాడని వివరించారు. అనూప్‌వర్మను గుర్తించేందుకు సైబర్‌సెల్ సాయం కోరినట్లు హిమాచల్‌పోలీసులు తెలిపారు. సోషల్‌మీడియాలో తప్పుడు ప్రచారం పోస్ట్‌చేయడం, ఇతరుల గౌరవాన్ని కించపరిచేలా పోస్టులు పెట్టడం నేరమని చెప్పారు. ఇలాంటి చర్యలకు పాల్పడినవారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# గర్భస్థ శిశువుకూ జీవించే హక్కు ఉంది

### సుప్రీంకోర్టు సంచలన తీర్పు



**న్యూఢిల్లీ, మే 15:** ఓ ఇరవై యేళ్ల అవివాహిత యువతి తన 27 వారాల గర్భం తొలగించుకునేందుకు వేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు తిరస్కరించింది. గర్భంలో ఉన్న శిశువుకు కూడా జీవించే హక్కు ఉంటుందని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఈ మేరకు జస్టిస్ బిఆర్ గవాయి, జస్టిస్ ఎస్‌విఎన్ భట్టి, జస్టిస్ సందీప్ మెహతాతో కూడిన ధర్మాసనం బుధవారం కీలక తీర్పు ఇచ్చింది. తన గర్భం తొలగించుకునేందుకు అనుమతివ్వాలని యువతి చేసిన విజ్ఞప్తిని గతంలో ఢిల్లీ హైకోర్టు తిరస్కరించింది. దీంతో ఆ యువతి తాజాగా సుప్రీంకోర్టును ఆశ్రయించింది. **యువతి తరపు న్యాయవాదికి సుప్రీంకోర్టు ప్రశ్నలివీ..** 'మేం ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేం. గర్భంలో ఉన్న శిశువుకు కూడా జీవించే హక్కుంది. దీనికి మీరేమంటారు' అని యువతి తరపు న్యాయవాదిని ధర్మాసనం ప్రశ్నించింది. మెడికల్ టర్మినేషన్ ఆఫ్ ప్రెగ్నెన్సీ చట్టం కేవలం తల్లి గురించే చెబుతోందని యువతి న్యాయవాది సమాధానమిచ్చారు.

**బెంచ్ తిరిగి స్పందిస్తూ** 'ఇప్పుడు గర్భం 7 నెలలు దాటింది. గర్భస్త శిశువుకున్న ఉన్న బతికే హక్కుపై మేరేం చెప్తారో చెప్పండి' అని బెచ్ మళ్లీ న్యాయవాదిని అడిగింది. 'శిశువు జన్మించేదాకా అది తల్లి హక్కే తప్ప శిశువుకు ప్రత్యేక హక్కులేమీ ఉండవు. యువతి మానసికంగా చిత్రవధను అనుభవిస్తున్నారు. ఇంట్లో నుంచి బయటకు రాలేని పరిస్థితి ఉంది. ఆమె ప్రస్తుతం నీట్ పరీక్ష క్లాసులు తీసుకుంటున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఆమె సమాజానికి ముఖం చూపించలేరు. యువతి మానసిక, శారీరక పరిస్థితిని పరిగణనలోకి తీసుకోవాలి' అని న్యాయవాది కోర్టును కోరారు. దీనికి బెంచ్ స్పందిస్తూ 'సారీ' అని సమాధానమిచ్చింది.

**యువతి.** ఆమె కడుపులో పెరుగుతున్న శిశువు ఆరోగ్యంగా ఉన్నారని ఢిల్లీ హైకోర్టు ఏర్పాటు చేసిన మెడికల్ బోర్డు ఇప్పటికే సర్టిపై చేసింది. కాగా, 24 వారాలు దాటిన గర్భం తీయించుకోవాలంటే తల్లికి, శిశువుకుగానీ ఆరోగ్యపరంగా ఏదైనా హాని ఉంటేనే మెడికల్ టర్మినేషన్ ఆఫ్ ప్రెగ్నెన్సీ యాక్ట్ కింద అనుమతిస్తారు.

# రాజస్థాన్ గనిలో కూలిన లిఫ్ట్ .. అధికారి మృతి

**జైపూర్, మే 15:** హిందూస్థాన్ కాపర్ లిమిటెడ్‌కు గనిలో లిఫ్ట్ ఒక్కసారిగా కుప్పకూలిన ఘటన రాజస్థాన్‌లో చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో కోల్‌కతాకు చెందిన ఓ విజిలెన్స్ అధికారి మృతి చెందారు. మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం హిందూస్థాన్ కాపర్ లిమిటెడ్‌కు చెందిన కోలిహాన్ గనిలో మంగళవారం రాత్రి లిఫ్ట్ ఒక్కసారిగా కుప్పకూలింది. ఈ ప్రమాదంలో 14 మంది విజిలెన్స్ సభ్యుల బృందం గనిలో చిక్కుకుపోయింది. వారిలో ఎనిమిది మంది గనిలో 577మీటర్ల లోతులో ఉండిపోయారు. వెంటనే సహాయక చర్యలు చేపట్టిన అధికారులు ఎనిమిది మందిని గనినుంచి బయటకు తీశారు. కూలిన లిఫ్ట్‌లో ఉన్న ఆరుమందిని రక్షించారు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన ముగ్గురిని జైపూర్‌లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఓ అధికారి మృతి చెందగా మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. అధికారులు మాట్లాడుతూ 'గనిలో చిక్కుకొని చికిత్స పొందుతున్న వారిలో ఒకరు ప్రాణాలు కోల్పోయారు. ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండడంతో వారికి చికిత్స అందిస్తున్నాము. ప్రమాదంలో మరి కొందరు చేతులు విరిగాయి. ప్రస్తుతం వారి పరిస్థితి నిలకడగా ఉంది' అని తెలిపారు. కంపెనీ సీనియర్ అధికారులతోపాటు విజిలెన్స్




బృందం తనిఖీలు చేపట్టడానికి గనిలో దిగుతుండగా ఈ ఘటన చోటు చేసుకుందని పోలీసులు తెలిపారు. లిఫ్ట్ తాడు విరిగిపోవడంతో ప్రమాదం జరిగి నట్లు ప్రాథమిక విచారణలో తేలిందని పేర్కొన్నారు.

# అమెరికాలో చైనా సైన్యాన్ని నిర్మిస్తోంది

### ఎన్నికల ప్రచారంలో ట్రంప్ వ్యాఖ్యలపై రచ్చ



**వాషింగ్టన్, మే 15:** అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చైనాపై మరోసారి విమర్శలు చేశారు. ఆ దేశం అమెరికాలో తన సైన్యాన్ని నిర్మిస్తోందని ఆరోపించారు. చైనా నుంచి అమెరికాకు వలసలు భారీగా పెరిగాయని.. వాటి వల్ల భవిష్యత్తులో ముప్పు పొంచివుందని ఆందోళన వ్యక్తం చేశారు. అమెరికా అధ్యక్ష ఎన్నికల ప్రచారంలో భాగంగా ట్రంప్ చేసిన ఈ వ్యాఖ్యలపై రచ్చ జరుగుతోంది. 'మిలిటరీ ఏజ్‌లో ఉన్న ఆ దేశ పౌరులు ఓ సైన్యంగా మారేందుకు అమెరికా వస్తున్నారని, వాళ్లు సైన్యంగా మారి దాడి చేస్తారని పుతిన్ వ్యాఖ్యానించడం చర్చనీయాంశమైంది. 'చైనా నుంచి భారీ సంఖ్యలో పౌరులు వస్తున్నారు. వారిదంతా సైన్యం వయసే. అందులోనూ పురుషులే అధికం. వారిని చూస్తుంటే మన దేశంలో చిన్న సైన్యాన్ని నిర్మించేందుకు యత్నిస్తున్నా? అనిపిస్తోంది. వారి ప్రయత్నం కూడా అదేనా..?' అని పెన్సిల్వేనియాలో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో ట్రంప్ వ్యాఖ్యానించారు. కాగా, కొవిడ్ ఆంక్షలు ఎత్తివేసి తర్వాత చైనా నుంచి అమెరికాకు అక్రమ వలసలు పెరిగినట్లు నివేదికలు చెబుతున్నాయి. దక్షిణ అమెరికాకు విమానాల్లో చేరుకొని.. అక్కడి నుంఇచ ప్రమాదకర మార్గాల్లో, కాలినడకన ఉత్తర అమెరికాలోకి అక్రమంగా ప్రవేశిస్తున్నట్లు సమాచారం. 2023లోనే అమెరికా -మెక్సికో సరిహద్దులో 37వేల మంది చైనీయులను అరెస్టు చేసినట్లు సమాచారం. 2022తో పోలిస్తే ఇది 10 రెట్లు ఎక్కువ. గత డిసెంబరులోనే అక్రమంగా ప్రవేశిస్తోన్న 5,951 మందిని యుఎస్ అధికారులు అరెస్టు చేశారు. అమెరికాలోకి చైనీయుల అక్రమ ప్రవేశాలు గణనీయంగా పెరిగినట్లు ట్రంప్‌తోపాటు రిపబ్లికన్ నేతలు భావిస్తున్నారు. దాంతో భౌగోళికంగా, రాజకీయపరంగా ముప్పు ఉందని ఆందోళన చెందుతున్నారు. అయితే, కొవిడ్ సమయంలో డ్రాగన్ కఠిన ఆంక్షల వల్ల కలిగిన ఆర్థిక నష్టం నుంచి, పేదరికం నుంచి తప్పించుకునేందుకే తాము అమెరికాకు వచ్చినట్లు చైనా వలసవాదులు కొందరు చెబుతున్నారు. ఇక్కడా కూడా తమ జీవితాలు తాము ఊహించుకున్నట్లు లేవని, చాలా కష్టపడాల్సి వస్తోందని వాపోయారు. ట్రంప్ ప్రసంగాలు చైనాతోపాటు ఇతర ఆసియా దేశాల పౌరులపై ద్వేషాన్ని పెంచుతాయని, చైనీయులపై ద్వేషానికి వ్యతిరేకంగా పోరాడుతున్న సింథియా చోయ్ అన్నారు. అనేక మంది ఆసియన్ అమెరికన్లలో భయం నెలకొందని, ప్రజారవాణా వ్యవస్థను ఉపయోగించేందుకు వెనకాడుతున్నారని నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఏసియన్ పసిఫిక్ అమెరికన్స్ డైరెక్టర్ గ్రెగ్ ఓర్టాన్ అభిప్రాయపడ్డారు.

# తొలిసెట్‌గా 14 మందికి సిఎఎ సర్టిఫికెట్లు



**న్యూఢిల్లీ,మే 15:** పౌరసత్వ సవరణ చట్టం అమలులోకి వచ్చి, నిబంధనలు సవరించి నోటిఫైచేసిన తర్వాత మొట్టమొదటిగా 14 మందికి సిఎఎ సర్టిఫికేట్లు పంపిణీచేసారు. పాకిస్థాన్, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్‌లనుంచి వచ్చిన ముస్లిమేతర వలసజీవులకు ఈ సర్టిఫికేట్లు అందుతాయి. ఇప్పటివరకు ఉన్న నిబంధనల ప్రకారం 2014 డిసెంబరు 31కి ముందున్న వారికి ఈ సర్టిఫికేట్లు అందుతాయి. ఇపుడు ఆ పరిమితిని 11 ఏళ్లనుంచి ఐదేళ్లకు కుదించారు. కొత్తగా పౌరసత్వ సవరణ నిబంధనలను నోటిఫైచేసినతర్వాత మొదటిసెట్‌కింద 14 మందికి సిఎఎ సర్టిఫికేట్లను ప్రధానంచేసినట్లు కేంద్ర హోంశాఖ ప్రకటించింది. కేంద్ర హోంశాఖ కార్యదర్శి జఅయ్‌భల్లా వీరికి పౌరసత్వ పత్రాలను అందచేసారు. 2019లోనే సిఎఎను చట్టంకిందకు తీసుకువచ్చారు. బంగ్లాదేశ్; పాకిస్థాన్, ఆఫ్ఘనిస్థాన్‌లలోనిముస్లిమేతరులు హిందువులు, సిక్కులు, జైనులు, బౌద్ధులు, పార్సీలు, క్రైస్తవులు కూడా వీరిలో ఉన్నారు. రాష్ట్రపతి ఆమోదం పొందినా ఇందుకు సంబంధించిననిబంధనలు ఈఏడాది మార్చి 11వ తేదీ మాత్రమే నోటిఫై అయ్యాయి. నాలుగేళ్ల తర్వాత నిబంధనలు రూపొందించారు. కరోనా మహమ్మారికారణంగా సిఎఎ అమలులో జాప్యం జరిగిందని కేంద్రం అప్పట్లో ప్రకటించింది. లోక్‌సభ ఎన్నికలముందు అమలుచేస్తున్నారంటే ఓటు బ్యాంకు రాజకీయాల కోసమేనని విపక్షాలు మండిపడ్డాయి. ఇస్లాంను ఆచరించే ఏ ముస్లింపట్ల వ్యతిరేకత ఉండదని, ఎలాటి అడ్డంకులు ఉండవని ప్రస్తుత భారత చట్టాలప్రకారం దేశ పౌరసత్వం కోసం దరఖాస్తుకు ఎలాంటి సమస్యలు ఉండబోవని హోంశాఖ స్పష్టంచేసింది. సిఎఎ అమలుపై దేశంలోని అనేకప్రాంతాల్లో నిరసన ప్రదర్శనలు ఎక్కువ జరిగాయి. విపక్షాలు వీటిపై ధ్వజ మెత్తుతూ అక్రమ వలసజీవులంతా భారత పౌరసత్వం పొందుతారని వాదించాయి. ముస్లిం జనాభా ఎక్కువ ఉన్న దేశాల్లో మైనార్టీలు ఎక్కువ సమస్యలు ఎదుర్కొంటున్నారని అందు వల్లనే వలసలు వస్తున్నారని భారత్ స్పష్టం చేసింది. అందుకోసమే వారి భవిష్యత్తు జీవితానికి భరోసా కల్పించేందుకు సిఎఎ అమలు చేస్తున్నట్లు సమర్థించింది. అయితే ఈ పౌరసత్వ చట్టం అక్రమ వలసదారుల అప్పగింత వ్యవహారాలను పర్యవేక్షించబోదని హోంశాఖ వెల్లడించింది.

# ముసుగు మనుషుల దాడి: డ్రగ్‌లార్డ్ 'ది పై'ని విడిపించుకుని పారిపోయిన గ్యాంగ్!




**పారిస్, మే 15:** ఫ్రాన్స్‌లో డ్రగ్స్ గ్యాంగ్ బీభత్సం సృష్టించింది. తమ నాయకుడిని తరలిస్తున్న కాన్వాయ్‌పై హాలీవుడ్ సినిమా తరహాలో భారీ గన్స్‌తో దాడి చేసి గార్డులను చంపి మరీ గ్యాంగ్ లీడర్‌ను విడిపించుకుపోయింది. దీంతో ఫ్రాన్స్‌లో హైఅలర్ట్ ప్రకటించారు. నిందితుల కోసం దేశవ్యాప్తంగా గాలింపు మొదలుపెట్టారు. ప్రపంచంలోనే అతిపెద్ద కొకైన్ మార్కెట్‌గా పేరున్న ఫ్రాన్స్‌లో మహమ్మద్ అమ్రా ఓ మాదకద్రవ్యాల గ్యాంగ్‌కు అధిపతి. 'దిప్లై' పేరుతో అమ్రాను పిలుస్తారు. అతడిని అరెస్టు చేసిన అధికారులు కోర్టులో ప్రవేశపెట్టగా ఓ దోపిడీ కేసులో మే 10న 18 నెలలు శిక్షపడింది. మరో కేసులో విచారణ నిమిత్తం 35 మైళ్ల దూరంలోని రోయూన్ పట్టణం నుంచి నార్మండీలోని ఎవురెక్స్‌కు తీసుకుని జైలు సిబ్బంది కాన్వాయ్‌తో బయల్దే రారు. మార్గం మధ్యలో ఇంక్రావిల్లే అనే ప్రాంతంలోని టోల్‌బూత్ దాటుతుండగా ఓ నల్ల ఎస్‌యువి కారు ఎదురుగా వచ్చి కాన్వాయ్‌ను ఢీకొంది. వెంటనే కొందరు గన్‌మెన్‌లు ఆటోమేటిక్ ఆయుధాలతో విచక్షణా రహితంగా ఆ కాన్వాయ్ చుట్టు తిరుగుతూ కాల్పులు జరపడం మొదలుపెట్టారు. ఈ ఘటనలో ముగ్గురు గార్డ్స్ చనిపోగా మరికొంత మంది తీవ్రంగా గాయపడ్డారు. ఆ సాయుధులు 'దిప్లై'ను తీసుకుని రెండు కార్లలో పరారయ్యారు. కొంత దూరంలో ఈ వాహనాలకు నిప్పు పెట్టి వేరే వాటిల్లో వెళ్లిపోయారు. ఈ ఘటన ఫ్రాన్స్‌ను కుదిపేసింది. అధ్యక్షుడు మేక్రాన్ స్పందిస్తూ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. దేశం మొత్తం బాధితుల పక్షాల ఉందన్నారు. ఈ దాడి చేసిన వారిని ఖచ్చితంగా శిక్షించి తీరుతామని పేర్కొన్నారు. ఫ్రాన్స్‌లో మాదకద్రవ్యాల వినియోగంపై ప్రభుత్వం ఒక నివేదిక విడుదల చేసింది. డ్రగ్స్ సంబంధించిన హింస భవిష్యత్తులో గణనీయంగా పెరిగిపోతుందని దానిలో ఆందోళన వ్యక్తం చేసింది. అదే రోజు ఈ ఘటన చోటు చేసుకోవడం గమనార్హం. వాస్తవానికి రెండ్రోజుల క్రితం కూడా జైల్లో ఊచలు కోసి పరారయ్యేందుకు 'డిప్లై' ప్రయత్నించాడు.

కానీ ఆ ప్రయత్నం విఫలమైనట్లు అధికారులు చెబుతున్నారు. ఈ క్రమంలో టోల్‌బూత్ వద్ద దాడిని ప్లాన్ చేసినట్లు అను మానిస్తున్నారు. ఇతడికి ఫ్రాన్స్‌లోనే అత్యంత శక్తిమంతమైన బ్లాక్స్ గ్యాంగ్‌తో సంబంధాలున్నాయి.

# 'పోల్' పదనిసలు



అనంతనాగ్ జిల్లాలో జరిగిన ర్యాలీలో పాల్గొన్న ఫరూక్ అబ్దుల్లా

## ఇండియా కూటమికి బయటినుంచే మద్దతు

### బెంగాల్ దీదీ మమతా బెనర్జీ



**కోల్‌కత్తా,మే 15:** ఇండియా కూటమిలో తన భాగస్వామ్యాన్ని బెంగాల్ టిఎంసి అధినేత్రి పెండింగ్‌లో ఉంచారు. ఇండియా బ్లాక్‌తో సీట్ల షేరింగ్ దగ్గర్నుంచి కూడా మమతా బెనర్జీ కూటమి భాగస్వామ్య పార్టీలతో అంటీముట్టనట్లుగానే ఉంటున్నారు. ముఖ్యంగా కాంగ్రెస్‌పార్టీతో ఎలాంటి పొత్తులు లేవని, సీట్ల షేరింగ్‌కూడా లేదని ప్రకటించేసారు. ఇపుడు మమతా తన ధోరణిని కొంత సడలించుకున్నారు. ఇండియా కూటమికి బయటినుంచి మద్దతిస్తానని ప్రకటించారు. సార్వత్రిక ఎన్నికల్లో అధికారంలోకి వస్తే తాము బయటినుంచే కూటమికి మద్దతిస్తామని వెల్లడించారు. ఇండియా కూటమికి నాయకత్వ బాధ్యతల్లో సహకరిస్తామని, అన్ని అంశాల్లో కూడా తాము బయటినుంచే మద్దతిస్తామని అన్నారు. దీనితో కూటమి పరంగా ప్రభుత్వం ఏర్పడుతుందని, బెంగాల్‌లో కూడా నా సోదర సోదరీమణులు, తల్లులు ఎలాంటి సమ్యలు ఎదుర్కొనే అవకాశం ఉండదని అన్నారు. 100 రోజుల ఉపాధి పథకంలో ఎలాంటి సమస్యలు లేకుండా చూస్తామన్నారు. ఇండియా బ్లాక్‌కు కొన్ని స్పష్టమైన సూచనలు కూడాచేసారు. సిపిఎంను చేర్చుకోకూడదని, తన ప్రగాఢ ప్రత్యర్థి బెంగాల్ కాంగ్రెస్‌నేత ఆధిర్‌రంజన్‌చౌదరి పార్టీ బెంగాల్ కాంగ్రెస్‌ను చేర్చుకోరాదని ఆంక్షలుపెట్టారు. ఇండియా కూటమి బెంగాల్‌కాంగ్రెస్, సిపిఎంను లెక్కలోకి తీసుకోకూడదని, ఈ రెండు కూడా మాతో లేవని, ఈ రెండూ కూడా బిజెపితో ఉన్నాయని నేను ఢిల్లీస్థాయి రాజకీయాలపైనే మాట్లాడుతున్నట్లు మమతా దీదీ చెప్పారు. సార్వత్రిక ఎన్నికల్లో 70శాతం సీట్లలోపోలింగ్ పూర్తయిందని, కేవలం మూడు రౌండ్ల ఎన్నికలేమిగిలి ఉన్నాయని, ప్రతి విడతలోను బెంగాల్‌లో ఎన్నికలు జరుగుతాయన్నారు. బిజెపికి హిందీ ప్రాంతంలో సీట్లు తగ్గుతున్నాయని ఈలోటును దక్షిణాదినుంచి బెంగాల్‌నుంచి భర్తీచేసుకోవాలని చూస్తోందని విమర్శించారు. 42 స్థానాలపై కన్నేసిన హోంమంత్రి అమిత్‌షా, ప్రధానిమోడీలు పదేపదే రాష్ట్రంలో పర్యటిస్తున్నారని ఆమె విమర్శలు చేసారు.



## కంగనా రనౌత్ ఆస్తులు రూ.91 కోట్లు

**న్యూఢిల్లీ, మే 15:** బాలీవుడ్ నటి, లోక్‌సభ ఎన్నికల్లో హిమాచల్‌ప్రదేశ్‌లోని మండి నియోజకవర్గం బిజెపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న కంగనారనౌత్ తన ఆస్తుల వివరాలను వెల్లడించారు. రూ.91 కోట్ల విలువ చేసే ఆస్తులు తన పేరుతో ఉన్నట్లు ఎన్నికల అఫిడవిట్‌లో ప్రకటించారు. అఫిడవిట్ వివరాల ప్రకారం రూ.63కోట్ల స్థిరాస్తులు, రూ.29 కోట్ల చరాస్తులు కంగనా కలిగి ఉన్నారు. నగదు రూపంలో తన చేతిలో 2లక్షలు ఉన్నట్లు కంగనా వెల్లడించారు. 2022,23 ఆర్థిక సంవత్సరంలో రూ.4కోట్ల12లక్షల పై చిలుకు ఆదాయం పన్నుగా చెల్లించారు. సొంతంగా తనకు బిఎండబ్ల్యు 7 సిరీస్‌తో సహా మూడు లగ్జరీ కార్లు ఉన్నట్లు ప్రకటించారు. కాగా, నటిగా ఆమె చివరిసారిగా 'తేజాస్' అనే చిత్రంలో నటించారు. రెండు పెద్ద చిత్రాలు చేతిలో ఉన్నాయి.

## 400 సీట్లు గెలిస్తే.. భారత్‌లో పీవోకే విలీనం ఖాయం : హిమంత బిశ్వశర్మ



**న్యూఢిల్లీ, మే 15:** మరోసారి ప్రధానిగా మోడీ బాధ్యతలు చేపడితే .. మోడీ సర్కారు విప్లవాత్మక నిర్ణయాలు తీసుకుంటుందని, పీవోకేను భారత్ విలీనం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తుందని అస్సాం సీఎం హిమంత బిశ్వశర్మ పేర్కొన్నారు. ఎన్నికల్లో కాషాయ పార్టీ 400 సీట్లు గెలిస్తే .. పాక్ ఆక్రమిత ఆలయాన్ని నిర్మిస్తామని కూడా చెప్పారు. ఢిల్లీలో జరిగిన ఎన్నికల ప్రచార ర్యాలీలో పాల్గొన్న బిశ్వశర్మ ఈ వ్యాఖ్యలు చేశారు. 'డబుల్, ట్రిపుల్ సెంచరీలు ఎందుకు చేశారని సచిన్ తెండూల్కర్‌ను అడిగితే ఈ ప్రశ్నకు సమాధానం ఉండదు. అదే విధంగా గతలోక్‌సభ ఎన్నికలోలన 300 సీట్లతో గెలుపొందిన బీజేపీ అయోధ్యలో రాముడి ఆలయం నిర్మించింది. ఈ ఎన్నికల్లో ఒకవేళ 400 సీట్లు సొంతం చేసుకుంటే శ్రీకృష్ణుడి జన్మస్థలం మధురలో దేవాలయాన్ని వారణాసిలో బాబా విశ్వనాథ ఆలయాన్ని నిర్మిస్తుంది. దీంతోపాటు పీవోకేను భారత్‌లో విలీనం చేసేందుకు కృషి చేస్తుంద్ని అని హిమంత్ బిశ్వశర్మ వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ హయాంలో పీవోకే అంశంపై పార్లమెంట్‌లో ఎలాంటి చర్చజరగలేదు. ఆ పార్టీ హిమంత్ విమర్శలు గుప్పించారు. మరోవైపు పీవోకేలో ప్రస్తుతమున్న పరిస్థితిపై కేంద్ర మంత్రి అమిత్ షా స్పందించారు. ఆర్టికల్ 370 రద్దు తర్వాత పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో శాంతి నెలకొంది. కానీ ప్రస్తుతం అక్కడ నిరసనలు వ్యక్తం అవుతున్నాయి. అజాదీ నినాదాలు వినిపిస్తున్నాయి. త్వరలో పీవోకే భారత్‌లో విలీనం అవుతుందనడంలో సందేహం లేదు. దాన్ని తిరిగి మన దేశంలో కలిపేందకు కృషి చేస్తాం అని షా పేర్కొన్నారు. పీవోకేలో తీవ్ర దుమారం చెలరేగుతోంది. సోషల్ మీడియా, వాటిని చూస్తున్నాం. అక్కడి పరిస్థితులను విశ్లేషించడం కష్టమే. కానీ అక్కడ నివసిస్తున్న వారంతా జమ్మూలో ఉంటున్న వారితో తమ పరిస్థితిని పోల్చుకుంటున్నాం. ఈవిషయం నిజమని చెప్పడంలో అతిశయోక్తి లేదు. అక్కడ జరుగుతోన్న అభివృద్ధి ప్రజ లంతా కళ్లారా చూస్తున్నారు. అని విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ పేర్కొన్నారు.



రాయ్‌బరేలీ ఎన్నికల ర్యాలీలో పాల్గొన్న ప్రియాంకా గాంధీ

16-5p-6exHMNWJQE.qxd:16-5p-6exHMNWJQE.qxd 1/1/02 6:16 AM Page 1



# 18 నుంచి కామన్ పిజి ఎంట్రన్స్ టెస్ట్ దరఖాస్తుల స్వీకరణ

## జూన్ 17 వరకు అపరాధ రుసుం లేకుండా అవకాశం

### నోటిఫికేషన్‌ను విడుదల చేసిన విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం

**హైదరాబాద్, మే 15, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని 7 సాంప్రదాయక యూనివర్సిటీలతోపాటు జేఎన్‌టీయూలోనూ పీజీ, పీజీ డిప్లమా కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే కామన్ పీజీ ఎంట్రన్స్ టెస్ట్-2024కి దరఖాస్తులను ఈ నెల 18 నుంచి ఆన్‌లైన్లఓ స్వీకరించనున్నారు. జూన్ 17 వరకు దరఖాస్తులను ఎటువంటి అపరాధ రుసుం లేకుండా స్వీకరించనున్నారు. జులై 5 నుంచి పరీక్షలను నిర్వహించాలని నిర్ణయించారు. ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్‌ను విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం బుధవారం తెలంగాణ ఉన్నత విద్యామండలి కార్యాలయంలో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి, వైస్ ఛైర్మన్ ప్రొఫెసర్ వెంకటరమణ, ఇన్‌ఛార్జ్ సెక్రటరీ ప్రొఫెసర్ శ్రీరాం వెంకటేష్, ఓయూ వీసీ ప్రొఫెసర్ రవీందర్, సీపీజీఈటీ-2024 కన్వీనర్ ప్రొఫెసర్ ఐ పాండురంగారెడ్డి పాల్గొన్నారు. ఉస్మానియా, కాకతీయ, మహాత్మాగాంధీ, శాతవాహన, పాలమూరు, తెలంగాణ, తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయం, జేఎన్‌టీయూలోని పీజీ కోర్సుల్లో ప్రవేశాల కోసం సీపీజీఈటీని నిర్వహిస్తున్నారు. వీటిలో ఎంఏ, ఎంకామ్, ఎంఎస్‌సీ, ఎంసీజే, ఎంఎల్ఐబీఎస్సీ, ఎంఈడీ, ఎంపీఈడీ, పీడీ డిప్లమా కోర్సులు, 5 సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ కోర్సుల్లో ప్రవేశాల కోసం సీపీజీఈటీ పరీక్షను నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. 47 పీజీ కోర్సులతోపాటు 4 ఇంటిగ్రేటెడ్ డిప్లమా కోర్సుల్లో ప్రవేశాల కోసం సీపీజీఈటీ-2024ను నిర్వహించనున్నారు. రాష్ట్రంలోని 294 కాలేజీల్లో సుమారు 47000 సీట్లు అందుబాటులో ఉన్నాయి. కామన్ పీజీ ఎంట్రన్స్ టెస్ట్‌ను ఈసారి కూడా ఉస్మానియా యూనివర్సిటీనే నిర్వహించనుంది. ఈ నెల 18 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరించనున్నారు. జూన్ 17 వరకు అపరాధ రుసుం లేకుండా దరఖాస్తులను స్వీకరిస్తారు. అపరాధ రుసుం రూ. 500తో జూన్ 25 వరకు.. రూ. 2000 అపరాధ రుసుంతో జూన్ 30 వరకు దరఖాస్తులను స్వీకరిస్తారు. పరీక్షలను జులై 5 నుంచి ప్రారంభించాలని నిర్ణయించినట్టు తెలిపారు. గత ఏడాది 68,543 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 59,665 మంది పరీక్షలకు హాజరయ్యారు. వారిలో 56 వేల మంది అర్హత సాధించారు. అందులో 24వేల మంది వరకు అడ్మిషన్లు పొందారు.

# ఖరీఫ్‌లో 60.53 లక్షల ఎకరాల్లో పత్తి

### వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**హైదరాబాద్, మే 15, ప్రభాతవార్త :** వచ్చే ఖరీఫ్ లో రాష్ట్రంలో 60.53 లక్షల ఎకరాల్లో పత్తి సాగవుతుందని అంచనా వేస్తున్నట్లు వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటనలో ఇందుకు అనుగుణంగా బిజి 2 విత్తనాలను ఈ నెలాఖరు నాటికి సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. 2021లో 60.53 లక్షల ఎకరాలు ఉన్న పత్తి విస్తీర్ణం క్రమంగా తగ్గుతూ గత ఖరీఫ్ నాటికి 45.17 లక్షల ఎకరాలకు చేరిందన్నారు. అయినప్పటికీ అంతర్జాతీయ మార్కెట్‌లో పత్తికి డిమాండ్ పెరుగుతున్న నేపథ్యంలో రాష్ట్రంలో ఈ సారి విస్తీర్ణం పెరిగే వీలుందని చెప్పారు. గత ఏడాది తెలంగాణలో 90 లక్షల పత్తి విత్తన ప్యాకెట్లు అమ్ముడు పోగా, ఈ సారి 1.20 కోట్ల ప్యాకెట్లు మార్కెట్లో అందుబాటులో ఉంచుతున్నట్లు వివరించారు. దీనికి సంబంధించి ఇప్పటికే విత్తన కంపెనీలతో పలు మార్లు సమావేశం జరిపామన్నారు.

కేంద్రం నిర్ణయిం చిన ధర ప్రకారం పత్తి ప్యాకెట్ గరిష్ట ధర 864 రూపాయలుగా ఉందని, దీని కంటే ఎక్కువ ధరలకు అమ్మితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇందుకు జిల్లాల వారీగా తనిఖీ బృందాలను ఏర్పాటు చేసి అమ్మకాలను పర్యవేక్షించడంతో పాటు, నకిలీ విత్తనాలకు అడ్డుకట్ట వేయాలని సూచించారు.

# సిఎం రేవంత్ వైఫల్యాలను అంగీకరించకుండా ప్రతిపక్షాలు, ఉద్యోగులపై అభాండాలా?

### మాజీమంత్రి హరీశ్‌రావు తీవ్ర ఖండన


**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 15:** కరెంట్ కోతల విషయంలో సిఎం రేవంత్‌రెడ్డి తన ప్రభుత్వ వైఫల్యాలను అంగీకరించకుండా ప్రతిపక్షాలు, విద్యుత్ ఉద్యోగుల మీద అభాండాలు మోపడాన్ని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్రంగా ఖండించారు. విద్యుత్ రంగ వైఫల్యాలకు నేనే బాధ్యుడిని అన్నట్టుగా మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. ఆయన వైఖరి ఆడరాక పాత గజ్జెలు అనే సామెతను గుర్తు చేస్తుందని ఎద్దేవా చేశారు.

బిఆర్ఎస్ ప్రభుత్వం, 24 గంటల పాటు నిరంతరగా విద్యుత్ సరఫరా చేసేందుకు... విద్యుత్ ఉద్యోగుల సహకారంతో పటిష్టమైన వ్యవస్థను నిర్మించిందని... రెప్పపాటు కాలం కూడా కరెంట్ కోతలు లేని ఏకైక రాష్ట్రంగా తెలంగాణను నిలిపిందని గుర్తు చేశారు. కేవలం ఐదు నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఆ వ్యవస్థను కుప్పకూల్చిందని, గృహ, వ్యవసాయ, పారిశ్రామిక అవసరాలకు సరిపోయే విద్యుత్ సరఫరా చేయడంలో పూర్తిగా విఫలమైంద న్నారు. తమ చేతగాని తనాన్ని కప్పిపుచ్చుకునేందుకు ప్రతిపక్షాలు, విద్యుత్ ఉద్యోగులపై రేవంత్‌రెడ్డి నిరాధార ఆరోపణ చేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ ఉద్యమంలో, తెలంగాణ పునర్నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన విద్యుత్ ఉద్యోగులను చీటికి మాటికి నిందించడం, చర్యలు తీసుకోవడం వారి ఆత్మస్థయిర్యాన్ని దెబ్బ తీయడమేనన్నారు. విద్యుత్ ఉద్యోగులపై నెపం పెట్టడమే తప్ప కరెంట్ కోతలను ఎలా సరిదిద్దాలనే చిత్తశుద్ధి సిఎంకు లేకపోవడం దురదృష్టకరమన్నారు.

# మానవ సర్వలక్షణాల సమాహారం కెకెఆర్

### తత్త్వశాస్త్ర ఆచార్యుడు అడ్లూరి రఘురామరాజు

**హైదరాబాద్ (నాంపల్లి), మే 15, ప్రభాతవార్త :** సమాజంలోని అసమానతలతో వంచితులైన బలహీనుల పక్షపాతి, సర్వమానవాళి సమానత్వం, సౌభాగ్యం కోరుకునే దైన్యం ఎరుగని తన పొరపాటును కూడా నిర్దాక్షిణ్యంగా ఖండించుకోగలిగిన మహామనీషి కేకే



కెకెఆర్ సాహితీ వ్యక్తిత్వ ప్రసంగవ్యాసాల సంకలనాన్ని ఆవిష్కరిస్తున్న స్వభావ్, చంద్రశేఖరరెడ్డి, రఘురామరాజు, ఊర్మిళ తదితరులు

రంగానాథాచార్యులని తిరుపతికి చెందిన ప్రముఖ తత్త్వశాస్త్ర ఆచార్యుడు అడ్లూరి రఘురామరాజు అన్నారు. బొగ్గులకుంట తిలక్‌రోడ్‌లోని తెలంగాణ సారస్వత పరిషత్తు ప్రాంగణంలోని డా. దేవులపల్లి రామానుజరావు కళామందిరంలో బుధవారం రాత్రి కేకేఆర్ తృతీయ వర్ధంతి సమావేశంలో ఆధునిక- ఆధునికానంతరత అనే అంశంపై రఘురామరాజు సుదీర్ఘ ప్రసంగం కావించారు. ఈ సందర్భంగా ఆయన కేకేఆర్ సాహితీ వ్యక్తిత్వం గురించి తెలుపుతూ ఆయనొక సామాజిక చైతన్యం కలిగిన ఉత్తమ మానవుడు, నిరాడంబరుడని, ఆయనకు ఎదుటి వ్యక్తికి విలువకట్టే సమదృష్టి అలవడిందని అన్నారు. సమాజ సాహిత్య పరిణామాలను నిశితంగా గమనించడమే కాకుండా పరిస్తుతిని, ఆత్మస్తుతిని అసహ్యించుకున్నారని, పీఠాధి పత్యాలను, పీఠాధిపతులనూ ధిక్కరించిన అహంకారం లేనివాడని కొనియాడారు. 2వేల సంవత్సరాల తెలుగుభాషను, వెయ్యి సంవత్సరాల తెలుగు సాహిత్యాన్ని దర్శించి సమాజ సాహిత్య అనుబంధాన్ని విశ్లేషిస్తూ భాషా సాహిత్య విమర్శరంగాల్ని కొత్తపుంతలు తొక్కించి భావితరాలకు మార్గదర్శకుడుగా నిలిచి మనతరం ఆత్మీయంగా కేకేఆర్ అని పిలుచుకొనే ఆచార్య కోయిల్ కందాడై రంగనాథాచార్యులని వివరించారు.

చివరిగా కేకేఆర్ సాహిత్య వ్యక్తి త్వంపై డా. డి.చంద్రశేఖరరెడ్డి, భాష వ్యాకరణలో కేకేఆర్ కృషిపై ఆచార్య అయినవోలు ఉషాదేవ, పీఠికలు వ్యాసాల గురించి డా. కె.శ్రీనివాస్, కవిత్వం కథానికలపై కేకేఆర్ విశ్లేషణ గురించి దార్ల వెంకటేశ్వరరావు, కేకేఆర్ విశ్లేషించిన సాహితీ ప్రముఖుల వ్యక్తిత్వంపై పిల్లలమర్రి రాములు తదితరుల ఉపన్యాసాల సంకలనం కేకేఆర్ సాహితీ వ్యక్తిత్వం ప్రసంగ వ్యాసాల పుస్తకాన్ని ఆయన మనువడు స్వభావ్ రాములు, చంద్రశేఖరరెడ్డి, రఘురామరాజు, ఊర్మిళ, సుమన్‌లతో కలిసి ఆవిష్కరించారు.

# మహిళా వైద్యాధికారులపై డిఎంహెచ్ఒ లైంగిక వేధింపులు

### కలెక్టర్‌కు ఫిర్యాదు, విచారణ చేపట్టిన రాష్ట్ర వైద్యాధికారి

### బాధ్యులపై చర్యలు తీసుకుంటామని వెల్లడి

**హైదరాబాద్, మే 15, ప్రభాతవార్త :** లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న కామారెడ్డి జిల్లా వైద్య శాఖాధికారిపై రాష్ట్ర వైద్యారోగ్య శాఖ విచారణ చేపట్టింది. తమపై కామారెడ్డి డీఎంహెచ్‌వో లక్ష్మణ్‌సింగ్ వివాదాస్పద వ్యాఖ్యలు, లైంగిక వేధింపులకు పాల్పడుతున్నారని ఆరోపిస్తూ 20 మంది మహిళా మెడికల్ ఆఫీసర్లు రాష్ట్ర వైద్య శాఖ అధికారులకు, జిల్లా కలెక్టర్‌కు పది రోజుల క్రితం ఫిర్యాదు చేశారు. దీంతో పాటు దేవునిపల్లి పోలీస్ స్టేషన్‌లో సైతం ఫిర్యాదు చేశారు. ఈ విచారణలో మహిళా మెడికల్ అధికారులు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ అధికారి ముందు తమ గోడును వెళ్లబోసుకున్నారు.

సుదీర్ఘంగా విచారణ చేపట్టిన రాష్ట్ర వైద్యాధికారి డా.అమర్‌సింగ్ విచారణ అనంతరం బాధ్యులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. మహిళా మెడికల్ ఆఫీసర్లకు మద్దతుగా కామారెడ్డి ఎమ్మెల్యే వెంకట రమణా రెడ్డి విచారణ చేపడుతున్న కార్యాలయానికి వచ్చారు. కాగా, ఈనెల 8న జరిగిన సమావేశంలో మహిళా వైద్యాధికారులతో డీఎంహెచ్‌వో చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారాయి. దీనిపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసిన మహిళా వైద్యాధికారులు జిల్లా కలెక్టర్‌తోపాటు వైద్యశాఖ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. మహిళా వైద్యులు ఇచ్చిన ఫిర్యాదును సీరియస్‌గా తీసుకున్న రాష్ట్ర వైద్యశాఖ దీనిపై విచారణకు ఆదేశించింది.

# ఘాటెక్కిన మిర్చి

**హైదరాబాద్, మే 15, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పచ్చి మిర్చి ఘాటెక్కి వినియోగదారుల కళ్లల్లో నీళ్ల తెప్పిస్తున్నాయి. మిర్చి ధరలు భారీగా పెరగడంతో సామాన్యుడు బెంబేలెత్తుతున్నాడు. వారం రోజుల క్రితం వరకూ కిలో 50 రూపాయల నుండి 60 రూపాయలు పలికిన ధర ఇప్పుడు రెట్టింపైంది. ప్రస్తుతం బహిరంగ మార్కెట్లో కిలో 120 రూపాయలు వరకూ ధర పలుకుతోంది. ఇక సూపర మార్కెట్లు, ఆన్‌లైన్‌లోను ఈ ధరు మరింత అధికంగా ఉన్నాయి. వేసవి ప్రభావంతో రాష్ట్రంలో పచ్చి మిర్చి సాగు తగ్గడమే ఇందుకు కారణమని వ్యాపారులు చెబుతున్నారు.

# మరో రూ.1,000 కోట్లు అప్పు చేసిన సర్కార్

**హైదరాబాద్, మే 15, ప్రభాతవార్త:** తెలంగాణ సర్కార్ మరో 1,000 కోట్ల రూపాయల మేర అప్పు చేసింది. రిజర్వ్ బ్యాంక్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ బాండ్లను బహిరంగ మార్కెట్లో తాజాగా వేలం వేయడం ద్వారా ఈ అప్పును చేసింది. ఇందుకు 17 ఏళ్ల కాలపరిమితితోనూ, 7.44 శాతం మేర వార్షిక వడ్డీకి ఈ రుణం సేకరించింది. కాగా ఇదే నెలలో ప్రభుత్వ బాండ్లను బహిరంగ మార్కెట్లో ఇదే నెలలో వేలం వేయడం ద్వారా 3 వేల కోట్ల రూపాయలను సేకరించింది. తాజాగా ఇప్పుడు మరో 1,000 కోట్ల రూపాయల రుణాన్ని సేకరించడంతో ఈ ఆర్థిక సంవత్సరంలో ఇంత వరకూ 6,500 కోట్ల రూపాయలు అప్పు చేసినట్లవుతుంది.

# ఆర్టీసీలో ఇక డ్రైవర్ కమ్ కండక్టర్ పోస్టులు

### నిర్వహణా వ్యయం తగ్గించుకునేందుకే..

**హైదరాబాద్, మే 15, ప్రభాతవార్త :** నిరుద్యోగులకు టీఎస్ఆర్టీసీ శుభవార్త చెప్పనుంది. ఆర్టీసీలో నియామకాలకు త్వరలోనే నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉంది. అయితే ఇందులో డ్రైవర్ కమ్ కండక్టర్ పోస్టులు ఉండనున్నట్లు సమాచారం. జిల్లాలు, ఇతర రాష్ట్రాలకు వెళ్లే సర్వీసుల్లో డ్రైవర్ కండక్టర్ డ్యూటీ ఒకరే చేసేలా నియామకాలు చేపట్టనున్నారు. ప్రస్తుతం పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సులు మినహా మిగతా సర్వీసులు అన్నింటికి డ్రైవర్‌లే టికెట్లు జారీ చేస్తుండగా కొన్ని నాన్ స్టాప్ సర్వీసుల్లో నిర్ధారిత పాయింట్ల వద్ద కండక్టర్లు బస్సు ఎక్కి టికెట్లు జారీ చేసి దిగిపోతున్నారు. నిర్వహణాపరమైన వ్యయ భారం తగ్గించుకునే క్రమంలో డ్రైవర్ కమ్ కండక్టర్ పేరుతో పోస్టులు భర్తీ చేసే యోచనలో టీఎస్ఆర్టీసీ ఉన్నట్లు సమాచారం. అయితే, దీనిపై త్వరలోనే తుది నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిసింది. కాగా, ఆర్టీసీని లాభాల బాట పట్టించేందుకు సంస్థ అధికారులు ఇప్పటికే అనేక చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా రెండు డ్యూటీలను ఒకేవ్యక్తి నిర్వహించేలా చూస్తున్నారు. దీని వల్ల ఆర్టీసీకి వేతనాలు రూపంలో భారీగా ఆదా అవుతుందని సంస్థ అధికారులు భావిస్తున్నారు. దీంతో పాటు ఆర్టీసీ ఇప్పటికే టికెటేతర ఆదాయంపై సైత దృష్టి సారించింది. ఇందులో భాగంగా ఇప్పటికే కార్గో సేవలు అందిస్తుండగా, దీని ద్వారా సంస్థగా ప్రతీ ఏటా భారీగానే ఆదాయం సమకూరుతోంది. కాగా, ఆర్టీసీలో ప్రస్తుతం 2 వేల వరకూ డ్రైవర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వీటిని భర్తీ చేయడానికి సంస్థ యాజమాన్యం సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఆర్టీసీ డ్రైవర్ల నియామకానికి సంబంధించిన ప్రతిపాదిత ఫైల్ సీఎం పరిశీలనకు వెళ్లనుంది. సీఎం ఆమోదముద్ర వేస్తే వెంటనే కొత్త డ్రైవర్‌ల పోస్టుల నియా మకానికి నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉంది.

# ఎమ్మెల్సీ ఉప ఎన్నికపై బిజెపి కసరత్తు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 15:** మే 27న జరగనున్న శాసనమండలి నల్లగొండ-వరంగల్-ఖమ్మం పట్టభద్రుల నియోజకవర్గం ఉప ఎన్నికకు సంబంధించి బిజెపి ఎన్నికల నిర్వాహణ కమిటీ సన్నాహక సమావేశాన్ని నిర్వహించింది. ఈ సమావేశంలో తెలంగాణ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి, ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్, బిజెపి అసెంబ్లీ ఫ్లోర్ లీడర్ ఎ.మహేశ్వర్‌రెడ్డి, సీనియర్ నేత ఈటల రాజేందర్ సహా పార్టీ సీనియర్ నేతలంతా పాల్గొన్నారు. బిజెపి నుంచి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న విషయం తెలిసిందే. ఈ నియోజకవర్గంలో 4,61,806 మంది పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న, బిఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డితో పాటు స్వతంత్ర అభ్యర్థులతో కలిపి మొత్తం 52 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. ఇండిపెండెంట్‌గా అశోక్(అశోక్ సర్) అనే వ్యక్తి పోటీ చేస్తున్నారు. ఉప ఎన్నిక జరిగే సెగ్మెంట్ పరిధిలో మొత్తం 12 జిల్లాలు ఉన్నాయి.

# చెట్టును ఢీకొట్టిన కారు.. పెట్రోల్ లీకై దగ్ధం

### దంపతుల మృతి, మరో ఇద్దరికి తీవ్రగాయాలు

**బోనకల్, మే 15, ప్రభాతవార్త :** ఖమ్మం జిల్లా బోనకల్ మండలంలోని ముష్టి కుంట్ల గ్రామం వద్ద బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో దంపతులు మృతి చెందారు. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. వివరాల్లోకి వెళ్తే.. ఎన్టీఆర్ జిల్లా గంపలగూడెం మండలం పెనుగొలను గ్రామానికి చెందిన కొత్తూరు సూర్య నారాయణ (92) వృత్తిరీత్యా డిగ్రీ కళాశాల అధ్యాపకుడిగా పనిచేసి మధిరలో స్థిరపడ్డారు. ఆయనకు ముగ్గురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. చిన్న కుమారుడి ఇంటి వద్ద ఉంటున్న సూర్యనారాయణ దంపతులు ఖమ్మంలో నివా సం ఉంటున్న పెద్ద కుమారుడి ఇంటికి బయలు దేరారు. మధిర నుంచి కారులో బయలు దేరగా, వారితో పాటు వారి మనవడు అనిల్, కేర్ టేకర్ నాగరాజు కారులో ఉన్నారు. ఈ క్రమంలో ముష్టికుంట్ల గ్రామ సమీపంలో ప్రమాదవశాత్తు కారు అదుపు తప్పి రోడ్డు పక్కన ఉన్న చెట్టును ఢీకొట్టింది. ఈ ఘటనలో కారు వెనుక సీటులో కూర్చున్న సూర్యనారాయణ దంపతులు అక్కడిక్కడే మృతి చెందారు. అనిల్, నాగరాజులు తీవ్ర గాయాలతో కారులో ఇరుక్కుపోగా సమీపంలో ఉన్న వారు అతికష్టం మీద వారిని బయటికి లాగారు. గాయపడ్డ ఇద్దరిని 108 ద్వారా ఖమ్మం ఆస్పత్రికి తరలించారు. ప్రమాదం రిగిన తర్వాత కారులో పెట్రోలు పైపు పగలడంతో మంటలు వ్యాపించి కారు పూర్తిగా దగ్ధమైంది. దీంతో మంటలు ఉవ్వెత్తున ఎగిసి పడడంతో కొంతసేపు భయానక వాతావరణం నెలకొంది. ఫైర్ ఇంజన్ సాయంతో మంటలు అదుపులోకి తీసుకొచ్చారు. సమాచారం అందుకున్న మధిర సిఐ మధు, బోనకల్ ఎస్ఐ మధుబాబు సంఘటనా స్థలాన్ని పరిశీలించి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం మధిర ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



బుధవారం బోనకల్ మండలం ముష్టికుంట్ల వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో దగ్ధమవుతున్న కారు ఇన్‌సెట్- వృద్ధ దంపతులు (ఫైల్)

# ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల ఫీజు గడువు నేటి వరకు

### అపరాధ రుసుం రూ. 1000తో అవకాశం

### ఇంటర్ బోర్డు కార్యదర్శి శృతి ఓజా

**హైదరాబాద్, మే 15, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఇంటర్మీడియట్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల ఫీజు చెల్లించడానికి అపరాధ రుసుంతో నేడు(మే 16 గురువారం) అవకాశం కల్పించారు. మొదట ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం మే 2 వరకు ఉన్న గడువును కాస్త అపరాధ రుసుం లేకుండా మే4 వరకు పొడిగించారు. ఇప్పుడు అపరాధ రుసుం రూ. 1000తో నేడు కూడా చెల్లించడానికి అవకాశం కల్పించినట్టు ఇంటర్ బోర్డు కార్యదర్శి శృతి ఓజా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మే 24 నుంచి జూన్ 3 వరకు అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలను నిర్వహించనున్న విషయం తెలిసిందే. ఇంటర్ జనరల్, ఒకేషనల్ విద్యార్థులకు ప్రాక్టికల్ పరీక్షలను జూన్ 3 నుంచి 7 వరకు నిర్వహిస్తారు. జూన్ 10న ఇంగ్లీష్ ప్రాక్టికల్ పరీక్షను మొదటి సంవత్సరం విద్యార్థులకు నిర్వహిస్తారు. జూన్ 11న ఎన్విరాన్‌మెంటల్ ఎడ్యుకేషన్ పరీక్షను.. జూన్ 12న ఎథిక్స్ అండ్ హ్యూమన్ వాల్యూస్ పరీక్షను నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన షెడ్యూల్‌ను గత నెల ఏప్రిల్ 24న ఇంటర్ ఫలితాలు జారీ చేసిన రోజునే షెడ్యూల్‌ను జారీ చేసిన విషయం తెలిసిందే.

# బిసి రిజర్వేషన్లు 50 శాతం పెంచాకే 'స్థానిక' ఎన్నికలు జరపాలి

### లేదంటే దేశవ్యాప్తంగా ఆందోళనలు చేపడతాం

### సిఎం రేవంత్‌రెడ్డికి ఎంపి ఆర్.కృష్ణయ్య లేఖ

**హైదరాబాద్ (సైఫాబాద్), మే 15, ప్రభాతవార్త:** లోక్‌సభ ఎన్నికలు ముగిసిన వెంటనే జూన్ చివరి వారంలో స్థానిక సంస్థలకు ఎన్నికలు జరుపుతామని సిఎం రేవంత్‌రెడ్డి ప్రకటించిన నేపథ్యంలో బిసిల కులగణన చేపట్టి బిసిల రిజర్వేషన్‌లు 22 శాతం నుంచి 42 శాతానికి పెంచాలని రాజ్యసభ సభ్యుడు, జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య కోరారు. అలాగే ఎఐసిసి అగ్రనేత రాహుల్‌గాంధీ ప్రకటించిన విధంగా బిసిల జనాభా ప్రకారం స్థానిక సంస్థల్లో రిజర్వేషన్‌లను 50 శాతానికి పెంచాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇంకా కులగణన చేపట్టలేదని, పార్లమెంట్ ఎన్నికలు ముగియగానే కులగణన జరిపి లెక్కలు తీసి బిసి రిజర్వేషన్లను 50 శాతానికి పెంచి స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని కోరారు. బిసి రిజర్వేషన్‌లను 50 శాతానికి పెంచకుండా ఎన్నికలను జరగనీయబోమని హెచ్చరించారు. ఈ మేరకు సిఎంకు బుధవారం ఆర్.కృష్ణయ్య లేఖ రాశారు. 1986లో బిసి సంక్షేమ సంఘం అనేక ఉద్యమాలు చేయగా నాటి ముఖ్యమంత్రి ఎన్టీఆర్ స్పందించి బిసిలకు జెడ్‌పిటిసి, ఎంపిటిసి, మున్సిపల్ ఎన్నికల్లో 20శాతం రిజర్వేషన్‌లు కల్పించారని, బిసిల రిజర్వే షన్‌లను 50 శాతానికి పెంచాలని తమ సంఘం ఆరు సంవత్సరాలపాటు సుదీర్ఘంగా ఉద్య మాలు చేయగా 1993లో అప్పటి ముఖ్యమంత్రి కోట్ల విజయ భాస్కర్‌రెడ్డి స్పందించి 20 శాతం నుంచి 34 శాతానికి పెంచారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. అయితే సుప్రీంకోర్టు తీర్పు తరువాత రిజర్వేషన్‌లు 22 శాతానికి తగ్గాయని ఆయన విచారం వ్యక్తం చేశారు. అన్ని అంశాలను దృష్టిలో పెట్టుకుని స్థానిక సంస్థల్లో బిసిల రిజర్వేషన్‌లను 50 శాతానికి పెంచాకే ఎన్నికలు జరపాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో దేశ వ్యాప్తంగా పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని ఆర్.కృష్ణయ్య హెచ్చరించారు.

# ఎక్సైజ్ శాఖకు కాసుల పంట

### గత మూడు నెలల్లో భారీగా విక్రయాలు

**హైదరాబాద్, మే 15, ప్రభాతవార్త :** తెలంగాణలో లోక్‌సభ ఎన్నికలు ఎక్సైజ్ శాఖ ఖజానా నింపాయి. లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ విడుదలైనప్పటి నుంచి రాష్ట్రంలో మద్యం విక్రయాలు జోరుగా సాగాయి. ముఖ్యంగా వేసవి కాలం వచ్చిందంటే చాలు బీరు వైపు చూసే మద్యం ప్రియులు ఈసారి కూడా బాగానే లాగించేశారు. తెలంగాణ రాష్ట్ర బేవరేజెస్ కార్పొరేషన్ సమాచారం మేరకు ఈఏడాది గత నెల 9 నుంచి ఈనెల వరకు రాష్ట్రవ్యాప్తంగా రూ.3 వేల కోట్లకు పైగా మద్యం విక్రయాల ద్వారా ప్రభుత్వానికి ఆదాయం సమకూరింది. వీటిలో 38.66 లక్షల కేస్‌ల లిక్కర్, 56.76 లక్షల కేస్‌ల బీర్ల అమ్మకాలు జరిగాయి. కాగా, ఈ ఏడాది బీర్ల అమ్మకాలలో 20 శాతం పెరుగుదల నమోదైంది. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ మినహాయిస్తే ఉమ్మడి వరంగల్, నల్గొండ, కరీంనగర్, మహబూబ్‌నగర్ జిల్లాల్లో ఎక్కువ విక్రయాలు నమోదయ్యాయని గణాంకాలు చెబుతున్నాయి. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ఎన్నికల సందర్భంగా మద్యం ప్రియులు ఫుల్లుగా తాగేశారు. ఈ జిల్లాలో మద్యం విక్రయాలు భారీ ఎత్తున జరగడంతో ప్రభుత్వానికి రూ.కోట్లలో ఆదాయం సమకూరింది. ఈ సందర్భంగా కేవలం మూడు రోజుల్లోనే రూ.50 కోట్లకు పైగా మద్యం విక్రయాలు జరిగాయి. దీంతో ఈ జిల్లా మద్యం అమ్మకాలలో చరిత్ర సృష్టించింది. ఇందులో 55,660 ఐఎంఎల్ కార్టన్లు, 72,669 కార్టన్ల బీరు డిపోల నుంచి ఖరీదు చేశారు. వీటితో పాటు ఇప్పటికే మద్యం దుకాణాల్లో సుమారు రూ.10 కోట్ల మేర మద్యం నిల్వలు ఉన్నట్లు అంచనా. ఆ తరువాత నారాయణపేట, నాగర్‌కర్నూలు, వనపర్తి, గద్వాల జిల్లాల్లో భారీగా మద్యం అమ్మకాలు జరిగాయి. ఇదిలా ఉండగా గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది మద్యం విక్రయాలు భారీ స్థాయిలో జరిగాయి. గత ఏడాది మార్చిలో రూ.2 వేల 357 కోట్ల విలువైన లిక్కర్ అమ్మకాలు జరుగగా వాటిలో 27 లక్షల 63 వేల 924 లిక్కర్ కేసులు, 9 లక్షల 78 వేల 331 బీర్ కేసులు అమ్ముడుపోయాయి. ఒక్క మార్చి నెలలోనే 9.87 శాతం అమ్మకాల పెరుగుదలకు ఏప్రిల్, మే నెలల్లో ఎన్నికల ఆంక్షలు ఉండటమే కారణమని అంచనా వేస్తున్నారు. మరోవైపు, వచ్చే నెల 4వ తేదీ వరకు రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలులో ఉండనుంది. అయినప్పటికీ సోమవారంతో ఎన్నికల ప్రక్రియ ముగియడంతో ఆ మరుసటి రోజు నుంచే ఎక్సైజ్ శాఖకు భారీగా ఆదాయం సమకూరుతుందని ఆ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు.

# సైబర్ సెక్యూరిటీ బ్యూరోకు చిక్కిన ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్ మాయగాడు

### బోగస్ బ్యాంకు ఖాతాలతో కోట్ల రూపాయల గోల్‌మాల్ వ్యవహారాలు


**హైదరాబాద్, మే 15, ప్రభాతవార్త :** క్రికెట్ బెట్టింగ్ చాలాకాలం నుంచి కొనసా గుతుండడం తెలిసిందే. ఇందులో ఫంటర్లు పందెంరాయుళ్ల నుంచి నేరుగా లేదా ఫోన్‌ల ద్వారా డబ్బులు వసూలు చేస్తుంటారు. అయితే దీనికి భిన్నంగా కొత్త తరహాలో ఇతరుల బ్యాంకు ఖాతాల (భోగస్ ఖాతాలు)తో క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తూ కోట్లాది రూపాయలు సంపాదించిన ఓ బడా క్రిమినల్‌ను తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో అరెస్టు చేసింది.

ఈ సందర్భంగా నిందితుడి వద్ద నుంచి రెండు లాప్‌టాప్‌లు, ఏడు సెల్‌ఫోర్లు, మరో ఏడు సిమ్ కార్డుల సహా మరికొన్నింటిని జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను సైబర్ సెక్యూరిటీ బ్యూరో అదనపు డిజి శిఖాగోయల్ బుధవారం మీడియాకు వెల్లడిం చారు. ఖమ్మం పట్టణానికి చెందిన కీసర కేశవరెడ్డి (33) కొంతకాలంగా బెంగళూరులో వుంటూ ఆన్‌లైన్ పద్ధతిలో క్రికెట్ బెట్టింగ్ చేయసాగాడు. ఈ తరహా బెట్టింగ్ కొన్నిచోట్ల జరుగుతున్నా దక్షిణాది రాష్ట్రాల్లో భారీ ఎత్తున సాగడం ఇదే తొలిసారి. కాగా తనకు సోషల్ మీడియా ద్వారా పరిచయం అయిన వ్యక్తులతో కలిసి కేశవ రెడ్డి ఒక గ్రూపును తయారు చేసి ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్‌కు తెరతీశాడు. ఈ క్రమంలో ఆదిలాబాద్ జిల్లాలోని భైంసా సహా పలు ప్రాం తాలలో కొందరు వ్యక్తుల ద్వారా అక్కడ వుండే కొందరిచేత బ్యాంకు ఖాతాలు తెరిపించి వా రి పాస్ పుస్తకాలు, ఎటిఎం కార్డులు, చెక్ బుక్కులను తన వద్దకు తెప్పి ంచుకునేవాడు. ఇలా చేసినందుకు బ్యాంకు ఖాతా తెరిచి పాస్ పుస్తకం సహా ఎటిఎం వగైనా అన్నింటిని తనకు ఇచ్చినందుకు ఖాతాదారుడికి ఐదు వేల రూపాయలు చెల్లించేవాడు. కాగా తనతో ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్ ఆడే వ్యక్తులకు ఈ బ్యాంకు ఖాతాలు ఇచ్చి బెట్టింగ్ తాలూకు నగదును వీటిలో జమా చేయాలని సూచించేవాడు, మొత్తం మీద కేశవ రెడ్డి 125 భోగస్ బ్యాంకు ఖాతాలను కలిగివున్నాడని తేలింది. కాగా ఇదే కేసుకు సంబంధించి ఇంతకు ముందు ప్రణయ్ షిండే, వణికార్ రవి, అంగుల లక్ష్మణ్ అనే నేరగాళ్లను వారం రోజుల క్రితం సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులు అరెస్టు చేశారు. అయితే ఇదే కేసులో తప్పించుకు తిరుగుతున్న కేశవ రె డ్డిని బుధవారం నాడు సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులు అరెస్టు చేశారు. ఇతని వద్ద నుంచి రెండు లాప్‌టాప్‌లతో పాటు ఏడు సెల్‌ఫోన్లు, ఏడు సిమ్ కార్డులు, 22 సిం కార్డుల రసీదులు, పది బ్యాంకు పాస్ పుస్తకాలు, పది డెబిట్ కార్టులు జప్తు చేశారు. నిందితుడిని రిమాండుకు తరలించారు.



# మీరు చూపిన అభిమానం కదిలించింది

- అనకాపల్లి కూటమి ఎంపి అభ్యర్థి సిఎం రమేష్ భావోద్వేగం



**అనకాపల్లి, మే 15, ప్రభాతవార్త**

అనకాపల్లి జిల్లా ప్రజలు చూపించిన అభిమానం నన్ను కదిలించిందని, జిల్లా ప్రజల రుణం తీర్చుకుంటానని కూటమి ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్ భావోద్వేగంతో అన్నారు. బుధవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ తనకు అనకాపల్లి పార్లమెంట్ అభ్యర్థిగా అధిష్టానం ప్రకటించిన తర్వాత ఇక్కడకి వచ్చినప్పటి నుంచి ఇ- మిగతా 8లో

## ఐదు రోజుల పాటు

# చందనం అమ్మకాలు



**విశాఖపట్నం,మే 15 ప్రభాతవార్త:**

శ్రీవరాహలక్ష్మి నృసింహస్వామి వారి చందనోత్సవం సందర్భంగా స్వీకరించిన (నిర్మల్యం) చందనమును ఐదురోజుల పాటు భక్తులకు అమ్మకాలు జరుపుతున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 16,17,19,20,21 లలో (5 రోజులు) శ్రీ స్వామి వారి దేవాలయం నందు కొండపై గల కౌంటర్‌లలో ఏర్పాటు చేస్తూన్నామని తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి శ్రీ స్వామి వారి చందన ప్రసాదం (సుమారు 10 గ్రాముల ప్యాకెట్టు) వేల రూ.10లకు విక్రయించబడుతుందని తెలిపారు. భక్తులు ఈ సదావకాశమును సద్వినియోగపరుచుకోవలసిందిగా తెలియజేశారు.

# ఎన్డీఏ కూటమిదే విజయం

- అనకాపల్లి అసెంబ్లీ అభ్యర్థి కొణతాల రామకృష్ణ



# అనకాపల్లిలో నువ్వా...నేనా?

- కూటమిలో గెలుపు ధీమా
- కాపు ఎటు కాసేనో
- అధికార పార్టీలో గుబులు

**విశాఖపట్నం, మే 15, ప్రభాతవార్త**

జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో అధికార వైసీపీ, కూటమి పార్టీల నడుమ పోరు అశక్తికరంగానే జరిగింది. పోలింగ్ కు మూడు రోజుల ముందు వరకూ హోరా హోరిగా జరిగిన పోరు తర్వాత వన్‌సైడ్ గా మారిపోయిందని విశ్లేషకులు అంటున్నారు. ఇరు పార్టల అభ్యర్థులు కొన్ని కొన్ని పొరపాట్లు చేసిన ప్పటికి చివరకు రాజకీయ అనుభవం ముందు యువతరం చతికిలపడిందని అంటున్నారు. జరిగిన యుద్ధంలో





ఎటువంటి రాజకీయ అనుభవం లేకపోయినప్పటికి భరత్ పోరు మాత్రం అభినందనీ యమనే చెప్పాలి. భరత్ ఓటమి అంటూ చెందితే ముమ్మాటికి పార్టీ శ్రేణుల వలనే అని చెప్పాలి నలుగు రైదుగురు నాయకులు మినహా మిగిలిన వారంతా ముఖం చాటేయగా మరికొందరు మాత్రం మాకు భరత్ కంటే అమర్ గెలుపే కీలకమంటూ గాజువాకలో ప్రచారానికే ప్రాధాన్యత ఇచ్చారు. అనకాపల్లిలో అమర్ వెంట కాన్వాయ్‌ఓ తిరిగే నాయకులు ఏరీ? మరి కొంతమంది సిగ్గూ ఎగ్గూ లేకుండా నాకేంటి? అంటూ బేరషారాకు దిగారని పార్టీ వర్గాలలోనే గుసగుసలు వినిపిస్తున్నాయి. అలాగే మంత్రి అమర్ మీద ఉన్న అసంతృప్తి సెగ భరత్‌ను తాకిందని చెప్పడంలో ఎటువంటి సందేహమూ లేదు అన్ని దిగమింగుకుని భరత్ సాగించిన పోరాటం నిజంగా అభినందనీయం ప్రభుత్వం సంక్షేమ పథకాలే తనను గెలిపిస్తాయంటూ ప్రచారంలో దూసుకుపోయారు . వాస్తవానికి కూటమి కూడ కొన్ని - మిగతా 8లో

## పోలింగ్ సరళిపై

# పార్టీ శ్రేణులతో కెకె రాజు సమావేశం



8లో

# మోదకొండమ్మ జాతరకు ఏర్పాట్లు

ఆలయ సుందరీకరణ పనుల్లో కమిటీ సభ్యులు



9లో

# ఓటమి భయం వల్లే వైసిపి దాడులు

తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ అధ్యక్షుడు గండి బాబ్జీ



9లో

# స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద అప్రమత్తంగా ఉండాలి



8లో

-కిలో మీటరు మేర 144 సెక్షన్ అమలు
- అనకాపల్లి జిల్లా ఎస్పీ కెవి మురళీకృష్ణ
- సివిల్ పోలీసులకు బందోబస్తుపై సూచన

## అధిక సంతానంతో అనర్థం..

# చిన్న కుటుంబంతో ఆరోగ్యం

పాడేరు సబ్‌కలెక్టర్ ధాత్రిరెడ్డి.. చింతపల్లి ఏఎస్పీ ప్రతాప్ శివ కిషోర్



9లో

# అదానీ గంగవరం పోర్టు కుట్రల్ని వ్యతిరేకించాలి

సిఐటియూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు




8లో

# డయల్ యువర్ సిపికి 22 ఫిర్యాదులు

- అర్జీలు స్వీకరించిన కమిషనర్ రవిశంకర్ అయ్యన్నార్



8లో

## స్వరూపానందేంద్ర స్వామీజీని

# కలిసిన రేగం మత్స్యలింగం



8లో

## అరకు నియోజకవర్గంలో

# 71,12 శాతం పోలింగ్ నమోదు

పాడేరు ఐటిడిఏ పీవో వి. అభిషేక్ వెల్లడి



10లో

# పీచు పరిశ్రమలో అగ్నిప్రమాదం

- షార్ట్ సర్క్యూట్ కారణం .. రూ. 12 లక్షల ఆస్తి నష్టం



10లో

# ఏపి ప్రజలకు బిగ్ అలెర్ట్

19 నుంచి విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం



8లో

# రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టిన లారీ..
మధురవాడ సాయిరాం కాలనీకి చెందిన వ్యక్తిగా గుర్తింపు



8లో

## మీరు చూపిన అభిమానం నన్ను కదిలించింది

7వ పేజీ తరువాయి..

బీజేపీ నాయకులు, కార్యకర్తలే కాకుండా కూటమి పార్టీలైన టిడిపి, జనసేన నాయకులు ,కార్యకర్తలు కూడా తనపట్ల చూపించిన అభిమానం మరచిపోలేదనిదని అన్నారు. తన విజయాన్ని కోరుతూ రాత్రీ పగలూ తేడా లేకుండా కష్టపడి పనిచేసిన ప్రతీ ఒక్కరికి పేరు పేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నా నన్నారు. అనకాపల్లి పార్లమెంట్ పరిధిలో గల ఏడు శాసనసభ నియోజకవర్గాలలో ఉన్న కూటమి నాయకులు, కార్యకర్తలు కూడా తనతో పాటు ఆయా శాసనసభ ఉమ్మడి కూటమి అబ్యర్థుల విజయానికి ఆహోరాత్రులు శ్రమించారని కొనియాడారు. అలాగే ఆయా శాసనసభ ఉమ్మడి కూటమి అభ్యర్థుల విజయానికీ కృషిచేశారని పేర్కొన్నారు. తనతో పాటు కూటమి అభ్యర్థుల విజయానికి కష్టించి పనిచేసిన మేధావులు, డాక్టర్లు , లాయర్లు వివిధ సంఘాల అసోసియేషన్లు శ్రేయోభిలాషులు అందరికీ పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు. అభిమానం చూపిన ప్రజలకు రుణపడి ఉంటానని ముఖ్యంగా అనకాపల్లి వచ్చినప్పటి నుంచి ప్రచారంలో ఎక్కడికి వెళ్లినా ప్రజలు తనను తమ ఇంట్లో మనిషిలా ఆదరించారని వారందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని, విజయం సాధించిన తరువాత అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేసి ప్రజల రుణం తీర్చుకుంటానని అన్నారు. మీడియా సైతం ప్రారంభం నుంచి పోలింగ్ వరకూ తన ఎన్నికల ప్రచార కార్యక్రమాలను అద్భుతంగా కవర్ చేసిన మీడియా మిత్రులకు కూడా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని సీఎం రమేష్ తెలిపారు.

## ఆదానీ గంగవరం పోర్టు కుట్రల్ని వ్యతిరేకించాలి

విశాఖపట్నం, మే 15, ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం ఆదానీ గంగవరం పోర్టు కలిసి విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు చేస్తున్న కుట్రలను ప్రజలంతా వ్యతిరేకించాలని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నరసింగరావు విజ్ఞప్తి చేశారు. ఈమేరకు బుధవారం జగదాంబ జంక్షన్ సమీపంలోని సిఐటియు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆదానీ గంగవరం పోర్టు యాజమాన్యం వైఫల్యం వల లగంగవరం పోర్టు గత 25 రోజుల నుంచి స్తంభించిందన్నారు. గత 15 ఏళ్లుగా పనిచేస్తున్న పర్మినెంట్ కార్మికులందరికీ బేసిక్ కేవలం రూ. 3400 నైపుణ్యం గల పోర్టు అపరేషన్ మెకానిక్ ఎలక్ట్రీషన్స్ కూడా నెలకు రూ. 17000 మాత్రమే చెల్లిస్తున్నారని, బోనస్ చట్టప్రకారం చెల్లించడం లేదన్నారు. గంగవరం పోర్టు కార్మికుల సమస్యలు తక్షణం పరిష్కరించాలని మే 4న ఏపీ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను కూడా ఆదాని పోర్టు యాజమాన్యం అమలు చేయలేదని మండిపడ్డారు. గంగవారం పోర్టు కార్మికులు ఏప్రిల్ 30 నుంచి డ్యూటీలో చేరడానికి సిద్ధపడిన గంగవరం పోర్టు యాజమాన్యం కార్మికులకు నేటికి డ్యూటీలోకి చేర్చలేదని తెలిపారు. అయినా కేంద్ర ప్రభుత్వం ఆదానీ పోరుంటపై ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు గంగవరం పోర్టుకు మధ్య గోడమాత్రమే ఉందని విశాక స్టీల్‌ప్లాంట్‌కు చెందిన 2.5 లక్షల టన్నుల కోకన్ కోల్‌ను స్టీల్‌ప్లాంట్‌కు పంపకుండా గంగవరం పోర్టులోనే నిలిపి వేసిందని మండిపడ్డారు. కోకెవెన్ డిపార్టుమెంట్‌లో రోజుకు 400హీట్లు జరగాల్సిన ఉత్పత్తి కోకింగ్ కోల్ సరఫరా కానందున వంద హీట్లకు పడిపోయిందని ఫలితంగా కోకెనెన్ బ్యాటరీలు తీవ్రంగా దెబ్బతిన్నాయన్నారు కేంద్ర ప్రభుత్వం నూరుశాతం విశాఖ స్టీల్ వాటాను అమ్మాలన్న నిర్ణయం కార్మికుల పోరాటంతో ఆగిపోయిందని అయితే దొడ్డిదారిన స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేట్‌కు అమ్మడానికి ఈ కుట్ర సాగుతుందన్నారు. గంగవరం పోర్టు విశాఖ స్టీల్‌ప్లాంట్ కోసం నిర్మించబడిందని కాని గంగవరం పోర్టును ప్రైవేట్ యాజమాన్యానికి అప్పగించడం వల్ల నేడు విశాఖ స్టీల్‌ప్లాంట్ కష్టాల్లోకి నెట్టబడిందని తెలిపారు. గంగవరం పోర్టును విశాఖ స్టీల్‌ప్లాంట్ స్వాధీనం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు కె ఎం. కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఏపి ప్రజలకు బిగ్ అలర్ట్

విశాఖపట్నం, మే 15, ప్రభాతవార్త

ఏపీలో గత కొద్ది రోజులు నుంచి అకాల వర్షాలు కురుస్తున్నాయి. ఈ క్రమంలో మళ్లీ రాష్ట్రంలో పలు జిల్లాల్లో వర్షాలు పడే అవకాశాలున్నాయని అమరావతి వాతావరణ కేంద్రం తెలిపింది. మే 19 నాటికి ఉత్తర కోస్తాలో ఉరుములతో కూడిన మెరుపులు, ఈదురు గాలులు, గంటకు 40 నుంచి 50 కి.మీ వేగంతో ఒకటి లేదా రెండు చోట్ల వీచే అవకాశం ఉందని సమాచారం. రాయలసీమ, దక్షిణ కోస్తాలో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు ఉరుములతో కూడిన జల్లులు కురుస్తాయని తెలిపింది.

## అనకాపల్లిలో నువ్వా...నేనా?

7వ పేజీ తరువాయి..

సంఘటనలు జరిగాయి. అయితే కొణతాల తన రాజకీయ అనుభవంతో వాటిని చక్కదిద్దుకోగలిగారు.

**కాపు ఏటు కాసిందో..**

నియోజకవర్గం పెద్ద సంఖ్యలో ఉన్న కాపు సామాజిక వర్గం ఓట్లు ప్రతి ఎన్నికల్లోనూ కీలకమై ఇప్పుడు జరిగిన ఎన్నికల్లోనూ కీలకమే ఇప్పుడుజరిగిన ఎన్నికల్లో ఈ సామాజిక వర్గం ఎటు మద్దతు పలికిందనేది చర్చనీయాంశంగా మారింది ఒకవైపు జనసేన పార్టీ మరోవైపు కాపు సామాజిక వర్గం అభ్యర్ధి కావడంతో ఆ సామాజిక వర్గం లో కొంత గందరగోళ పరిస్థితి అయితే నెలకొంది. ఈ సామాజిక వర్గం ఎటువైపు మొగ్గు చూపితే అటు విజయావకాశాలు ఎక్కువగా ఉంటాయని చెప్పడంలో సందేహం లేదు. అలాగే ఇటు గవర సామాజిక వర్గం కూడా పూర్తిగా కొణతాల వైపు కూడ మొగ్గు చూపనట్లుగా తెలుసో ంది దీంతో గెలుపుపై వెరా గట్టిగా ధీమా వ్యక్తం చేయలేని పరిస్థితులు నెలకొన్నాయి కొణతాలకు ఈ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఓటు బదలాయింపు కీలకంగా మారింది. జనసేన పార్టీ ఇక్కడ గెలుపు సాధిస్తే వారు ఇక్కడ పపాతుకుపోతారని తెలుగుదేశం పార్టీ చర్చ అయితే జరిగింది. కానీ మెజారిటీ శాతం మాత్రం పొత్తు ధర్మం పాటించడానికే మొగ్గు చూపినట్లు సమాచారం అయితే కారణాలు ఏమైనప్పటికీ ఎలమంచిలి పెందుర్తి నియోజకవర్గాలలో కనిపించిన జనసేన జోష్ మాత్రం అనకాపల్లిలో అంతగా లేదని చెప్పాలి. కాగా ఇద్దరు అభ్యర్థులపై జోరుగా బెట్టింగులు కూడా జరుగుతున్నట్లు తెలిసింది. కాగా కొణతాల గెలుపు సాధిస్తే మూడు పార్టీల ఐక్యతకు చిహ్నంగా విశేష రాజకీయ అనుభవం పనిచేసిందని చెప్పాలి ఒకవేళ భరత్ గెలుపు సాధిస్తే మాత్రం ఒక రాజకీయ సంచలనం ఉద్దండులైన నాయకులపై పోరాడి గెలుపు సాధించిన యువకుడిగా చరిత్ర సృష్టించినట్లే.

## పోలింగ్ సరళిపై పార్టీ శ్రేణులతో కెకె రాజు సమావేశం

విశాఖపట్నం, మే 15, ప్రభాతవార్త:

ఎన్నికలలో పోలింగ్ సరళిపై పార్టీ శ్రేణులతో విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కె కె రాజు బుధవారం పార్టీ కార్యాలయంలో సమీక్షించారు. ఈసందర్భంగా పోలింగ్ బూత్ వారీగా గత ఎన్నికలు , ఈ ఎన్నికలలో పోలైన ఓట్లు వాటిలో మనకు మెజారిటీగా వచ్చే ఓట్లు గురించి తదితర అంశాలపై చర్చించారు. కెకె రాజు మాట్లాడుతూ ఈ ఎన్నికలలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అఖండ విజయం సాధిస్తుందనిదీమ వ్యక్తం చేశారు. ఉత్తర నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు బాణాల శ్రీనివాసరావు జీవీఎంసీ డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్ పార్టీ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.

## కూటమిదే విజయం : కొణతాల

విశాఖపట్నం, మే 15, ప్రభాతవార్త

తాజా ఎన్నికల్లో ప్రజలు మద్దతుతో కూటమి ఘనవిజయం సాదించడం ఖాయమని మాజీ మంత్రి కూటమి జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి కొణతాల రామకృష్ణ అన్నారు. రింగ్‌రోడ్డు లోని జనసేన పార్టీకార్యాలయంలో స్దానిక విలేకరులతో మాట్లాడుతూ మార్పు రావాలని బహిరంగంగా ప్రజలు కోరుకున్నారని జనసేన, బీజేపీ టీడీపీ కూటమికి మద్దతు తెలిపారన్నారు. వైసీపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓట్లు వేశారన్నారని రాత్రి ఒంటిగంట వరకు పోలింగ్ బూత్ లలో ఉండి ఓటింగ్‌లో పాల్గొన్నారంటే ప్రజలు తీర్పు ఏ విధంగా ఉండబోతుందో ఊహించవచ్చు అన్నారు. అనకాపల్లి జనసేన టిడిపి బిజెపి కూటమి అభ్యర్థిగా పోటీ చేసిన తనకు మద్దతు తెలియజేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ప్రజల ఆకాంక్షల మేరకు సంక్షేమం అభివృద్ధి అందించడానికిరానున్న ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రజల ఆశీసు ్సలతో కూటమి అధికారంలోకి రాబోతున్నదనేది ఈఎన్నికలలో స్పష్టమైందన్నారు. అనకాపల్లిలో 79.8శాతం ఓట్లు నమోదు అయ్యాయని పోస్టల్ బ్యాలెట్లు కలిపి ఫలితాలు జూన్ 4న వెలువడనున్నాయని తెలిపారు. కేంద్రంలో మూడోసారి మోడీ ప్రభుత్వం అదికారంలోకి రానుందని రాష్ట్రంలో చంద్రబాబు ముఖ్యమంత్రి కావటం ఖాయమన్నారు. పదేళ్లుగా పవన్‌కళ్యాణ్ ప్రజా జీవితంలో ఉంటూ చేసిన పోరాటాలకు ఫలితం దక్కనుందన్నారు. టీడీపీ కలిసి సంఘటితంగా చేసిన పోరాటాలు సత్ఫలితాలు ఇచ్చాయన్నారు. పట్టణ టిడిపి అధ్యక్షుడు డా. కె కె వియ నారాయణరావు మాట్లాడుతూ మొదట్లో భయపడినప్పటికీ రామకృష్ణ వంటి వ్యక్తులను అభ్యర్థిగా నిర్ణయంచడం వల్ల ఎటువంటి ఇబ్బంది కలగలేదన్నారు. సమన ్వయంతో పోల్ మేనేజ్మెంట్ సజావుగా సాగిందన్నారు. వివాదం లేకుండా బిజెపి జనసేన, టిడిపి కూటమి కార్యకర్తలు నాయకులు పనిచేశారన్నారు. సమావేశంలో బొడ్డే జోగినాయుడు శ్రీరామదాసు, గోవింద, యువ నాయకులు, కాండ్రేగుల శ్రీరామ్ తాడి రామకృష్ణ మంగా ఈశ్వర్ పాల్గొన్నారు. అనంతరం రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రుడిని పరామర్శించారు.

## విశాఖపట్నం జిల్లాలో ఓటింగ్ ప్రక్రియ

విశాఖపట్నం,మే 15 ప్రభాతవార్త

సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా విశాఖపట్నం జిల్లాలో జరిగిన ఓటింగ్ ప్రక్రియలో భాగంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న 1991 పోలింగ్ కేంద్రంలలో ఓటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరిగిందని జిల్లా కలెక్టర్ ఏ.మల్లికార్జున తెలిపారు. జిల్లాలో మొత్తం 14,09,116 ఓటర్లు ఓటు హక్కు వినియోగించు కోవడమైనది. గత సార్వత్రిక ఎన్నికలు 2019 తో పోలిస్తే ప్రస్తు 2024 ఎన్నికలలో పోలింగ్ 3.78 శాతం పెరిగింది. గత సార్వత్రిక ఎన్నికలు 2019 ఎన్నికలలో మొత్_ం ఓట్లు 18,81,678 కాగా అందులో పోల్ అయిన ఓట్లు 12,46,529 అనగా పోలింగ్ శాతం 66.25. 2024 ఎన్నికలలో మొత్తం ఓట్లు 20,12,373 కాగా అందులో పోల్ అయిన ఓట్లు 14,09,116 అనగా పోలింగ్‌శాతం 70.03 గత ఎన్నికలతోపోల్చితే 3.78 పోలింగ్ శాతం పెరిగింది. పోలింగ శాతం పెంచడం కొరకు జిల్లా యంత్రాంగం, రిటర్నింగ్ అధికారులు, బీఎల్‌ఓ లు స్వచ్ఛంద సంస్థలు అనేక కార్యక్రమాలు స్వీప్ కార్యక్రమం ద్వారా విస్తృత ప్రచారం చేయడంలో భాగంగా ,డిగ్రీ కళశాలలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు యొక్క గుర్తింపు వినియోగం కొరకు అవగాహన కల్పించుట, ప్రతి నియోజవర్గంలో ఓటు విలువ తెలిసే విధంగా విభిన్న కార్యక్రమాలు చేపట్టి ఓటర్లను చైతన్యపర చడమైనది. జిల్లాలో వృద్ధులు ,మహిళలు అన్ని వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా వచ్చి స్వేచ్ఛగా వారి యొక్క ఓటు హక్కును వినియోగించుకోవడమైనది , అత్యదికంగా విశాఖ పశ్చిమ నియోజక వర్గంలో గత ఎన్నికలతోపోల్చితే 11.60 శాతం ఓటింగ్ పెరిగింది.

## విశాఖ ఉక్కు ఉద్యోగులకు అందని వేతనాలు

గాజువాక, మే 15, ప్రభాతవార్త




మే15వ తేదీ వచ్చినా ఉక్కు ఉద్యోగులకు వేతనాలు అందకపోవడంతో తీవ్ర నిరాశ, నిస్పృహకు గురవుతున్నారు. ఇంటి అద్దెలు, నెలవారీ బ్యాంకుల చెల్లింపులు, ఇతర ఖర్చులకు డబ్బుల్లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గతంలో ఒకటో తేదీన సగం వేతనం, ఆ తర్వాత సగం వేతనం చెల్లించేవారు. ఈనెల అదీ లేకపోవడంతో ఉద్యోగులు విలవిల్లాడుతున్నారు. కంపెనీ రొటేషన్ తక్కువగా ఉండటం వల్ల వేతనాలు చెల్లింపు ఆలస్యం అవుతుందని అధికారులు తెలిపారు.

## గిరిజన ఓటర్లలో చైతన్యం అమోఘం..



ముంచంగిపుట్టు, మే 15, ప్రభాతవార్త

మారుమూల గిరిజన ఓటర్ల చైతన్యం పోలింగ్‌లో పాల్గొన్న విధానం అమోఘమని జి.మాడుగుల సిఐ రమేష్ తెలిపారు. మండల కేంద్రంలో స్థానిక పోలీస్ స్టేషన్‌లో సిఐ రమేష్ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా సిఐ రమేష్ మాట్లాడుతూ మండలంలోని భూసిపుట్టు, రంగబయలు, బుంగాపుట్టు, లక్ష్మీపురం పంచాయితీల్లో ఎప్పుడూ లేని విధంగా పోలింగ్ శాతాలు పెరిగాయన్నారు. ఓటు హక్కును వినియోగించేందుకు ఉదయం నుంచే పోలింగ్ కేంద్రాలకు వచ్చిన గిరిజనులు గంటల కొద్దీ క్యూలైన్‌లో నిరీక్షించి మరీ ఓటు వేయడం జరిగిందన్నారు. గతంతో పోలిస్తే మారుమూల గిరిజన గ్రామాల పరిస్థితులు పూర్తిగా మారాయని, ఓటు వేయడం వలన కలిగే ప్రయోజనాలు తెలుసుకున్నారని, గిరిజన అభివృద్ధి కోసం పోలీసు శాఖ నిరంతరం పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రవీంద్ర పాల్గొన్నారు.

## జీపు ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులకు రేగం మత్స్యలింగం పరామర్శ

అరకులోయ, మే 15, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ, పార్లమెంట్ సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా పోలింగ్ కేంద్రానికి ఓటు వేయడానికి వెళ్తూ ప్రమాదవశాత్తు జీపు బోల్తా పడిన సంఘటనలో తీవ్రంగా గాయపడి విశాఖ కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్న క్షతగాత్రులు అనంతగిరి మండలానికి చెందిన కొండమ్మ, భీమన్న, అప్పన్న ను బుధవారం వైసిపి అరకు అసెంబ్లీ అభ్యర్థి రేగం మత్స్యలింగం పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితులపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన వైద్యులతో మాట్లాడి క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందివ్వాలని కోరారు. అలాగే చికిత్స పొందుతున్న వారితో మాట్లాడుతూ ధైర్యాన్ని నింపే ప్రయత్నం చేస్తూ, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం క్షతగాత్రులకు రేగం మత్స్యలింగం కొంతమేరకు ఆర్థిక సహాయం అందించి తన ఉదారతను చాటుకున్నారు.

### విశాఖ శారద పీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి స్వామిని

## మర్యాద పూర్వకంగా కలిసిన రేగం మత్స్యలింగం

అరకులోయ, మే 15, ప్రభాతవార్త



విశాఖ శారదా పీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి స్వామీజీని బుధవారం వైసీపీ అరుకు అసెంబ్లీ అభ్యర్థి రేగం మత్స్యలింగం మర్యాదపూర్వకంగా కలుసుకొని స్వామీజీ ఆశీస్సులు పొందారు. ఇందులో భాగంగా నా గెలుపు కోసం కృషి చేసిన వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు అరకు అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో గల అన్నీ వర్గాల ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తూ, వారందరూ జీవితంలో మంచిగా ఉండే విధంగా వారందరినీ దీవించాలని ఈ సందర్భంగా స్వామీజీని రేగం మత్స్యలింగం కోరారు. అలాగే ఉత్తరాధికారి స్వాత్మ నందేంద్ర సరస్వతి స్వామీజీ ఆశీస్సులను కూడా రేగం తీసుకున్నారు.

## రేపు బోయపాలెం తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

పీఎం పాలెం, మే 15, ప్రభాతవార్త

17న శుక్రవారం 33/11కెవి పరదేశీపాలెం సబ్ స్టేషన్ 11కెవి బోయపాలెం ఇండస్ట్రియల్, 11కెవి కే.కే.పాలెం 11కెవి పరదేశిపాలెం లైన్ మెయింటనేన్స్ వర్కు కొరకు, ఉదయం 8గం.ల నుండి మధ్యాహ్నం 2గం.ల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడును. ఈ కారణంగా బోయపాలెం, గంభీరం, గంబీరం ఏపిఐఐసి, కొత్త కల్లివానిపాలెం తదితర ప్రాంతాలకు విద్యుత్ అంతరాయం కలుగునని పోలాకి శ్రీనివాసరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఆపరేషన్, జోన్-3, విశాఖపట్నం తెలిపారు.

## డయల్ యువర్ సీపీకు 22 ఫిర్యాదులు

### వృద్ధుల ఫిర్యాదుల కోసం అదనంగా 30నిమిషాలు కేటాయించిన సీపీ రవిశంకర్

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)




విశాఖ నగర పోలీస్ కమిషనరేట్‌లో పోలీస్ కమిషనర్ రవిశంకర్ యువర్ సీపీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నగర సీపీ రవిశంకర్ 0891-2523408 నెంబర్ ద్వారా అందుబాటులో ఉండి 22 మంది కాలర్స్ తో ఫోన్ మాట్లాడి, తమ సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం సంబంధిత అధికారులతో తక్షణమే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి, సమస్యకు సంబంధించి, చట్టపరంగా తగిన చర్యలు తీసుకొని ఫిర్యాదిదారుల సమస్యలను పరిష్కరిం చాలని ఆదేశించారు. కాలర్స్ ఇచ్చిన ఫిర్యాధులలో భూ వివాదాలు,భార్య భర్తల గొడవలు, సివిల్ కేసులు, వ్యాపారం కోసం నగదు ఇచ్చి మోసపోయిన వారు, నగర ట్రాఫిక్ సమస్యలు సంబంధించిన ఫిర్యాదులు ఉన్నాయి. అలాగే వృద్ధుల ఫిర్యాదుల కోసం అదనంగా 30 నిమిషాలు కేటాయించారు. ఈ మేరకు భీమిలికి చెందిన 64 ఏళ్ల వృద్దుడు తన స్థలాన్ని ఆక్రమించారని న్యాయం చెయ్యమని ఫిర్యాదు చేశారు. త్రీ టౌన్‌కి చెందిన 77 ఏళ్ల వృద్దుడు మోనోటోరి రిలీఫ్ కొరకు న్యాయం చెయ్యమని ఫిర్యాదు చేశారు. త్రీ టౌన్‌కి చెందిన 65 ఏళ్ల వృద్ధురాలు తన ఇంటి అడ్డు గోడ కొరకు పక్కింటివాళ్ళు మాతో గొడవపడి కొట్టటం జరిగింది న్యాయం చెయ్యమని ఫిర్యాదు చేశారు. టూ టౌన్‌కి చెందిన 75 ఏళ్ల వృద్దురాలు తన ఇంటిని ఆక్రమించి, ఇబ్బంది పెడుతున్నారని న్యాయం చెయ్యమని ఫిర్యాదు చేశారు. గాజువాకకి చెందిన 69 ఏళ్ల వృద్దుడు శ్రీనగర్ వద్ద ట్రాఫిక్ సిగ్నల్ వద్ద చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. ఆనందపురంకి చెందిన 65 ఏళ్ల వృద్ధురాలు ఒక్కరే ఉండటంతో కొంతమంది మాలతో ఇబ్బంది పెడుతున్నారని చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. మాధవధారకి చెందిన 78 ఏళ్ల వృద్దుడు త్రీ టౌన్ వద్ద తన ఫ్లాట్‌ను వేరొకరికి రిజిస్ట్రేషన్ చేసి చీటింగ్ చేసారని చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. పోలీస్ కమిషనర్ అన్ని కాల్స్ నూ పూర్తిగా పరిశీలించి వాటిని నిర్ణీత కాలంలో పరిష్కరించే దిశగా తగు ఆదేశాలను జారీ చేశారు. డయల్ యువర్ సి.పి కార్యక్రమానికి ఈ 0891-2523408 నంబరుకు కాల్ చేసి నేరుగా తమ సమస్యలను నగర పోలీస్ కమిషనర్ డా. ఏ.రవిశంకర్‌కి తెలియజేయవచ్చని తెలిపారు. అదేవిధంగా సిపికి వాట్సాప్ ద్వారా ఫొటోస్, వీడియోస్‌తో కూడిన ఫిర్యాధులు 9493336633 నంబరుకు ఇవ్వవచ్చన్నారు. అలాగే ప్రతీ సోమవారం జరిగే స్పందన కార్యక్రమం ద్వారా కూడా ప్రజలు పోలీస్ కమిషనర్‌కి ఫిర్యాదులు ఇవ్వవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జి-సెక్షన్ సూపరింటెండెంట్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## మధురవాడ జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం

### ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టిన లారీ -అక్కడికక్కడే వ్యక్తి మృతి

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



విశాఖ నగరంలోని మధురవాడ జాతీయ రహదారిపై ద్విచక్ర వాహనాన్ని లారీ ఢీకొట్టడంతో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. వివరాల్లోకి వెళ్తే మధురవాడ, సాయిరాం కొలనీకి చెందిన గుమ్మడి మాధవరావు అలియాస్ గుమ్మడి మధు(53) బుధవారం మధ్యాహ్నం 3.30గంటకు సమయంలో ద్విచక్ర వాహనం మీద జాతీయ రహదారిపై సిటీ నుండి మధురవాడ వైపుగా ఇంటికి ప్రయానిస్తున్నాడు. సరిగ్గా చంద్రంపాలెం దాటుతున్న సమయంలో ముందు ఆగి ఉన్న ఓ వాహనాన్ని కుడి వైపు ఓవర్ టేక్ చేస్తుండగా వెనుక నుండి లారీ వచ్చి అతనిని ఢీ కొట్టింది. దీంతో గుమ్మడి మధు అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పిఎంపాలెం పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్‌కు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అడల్ట్ బీసీజీ వ్యాక్సిన్ కార్యక్రమం ప్రారంభం

పీఎం పాలెం, మే 15, ప్రభాతవార్త



అడల్ట్ బీజీసీ వ్యాక్సిన్ నిమిత్తం ప్రోగ్రాం అధికారులకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి. జగదీశ్వర రావు అధ్యక్షతన సమావేశం జరిగింది. దీనికి స్టేట్ నోడల్ ఆఫీసర్ డా.నిర్మల గౌరి ముఖ్య అతిధిగా పాల్గొని ట్రైనింగ్ ఇచ్చారు. డా.నిర్మల మాట్లాడుతూ బీసీజీ అడల్ట్ వ్యాక్సిన్ కార్యక్రమం 3 నెలలు కొనసాగుతుందని కావున భయపడకుండా అందరూ వ్యాక్సిన్ తీసుకోవాలని తెలిపారు. డా.పి.జగదీశ్వరరావు మాట్లాడుతూ ఈ బీసీజీ వ్యాక్సిన్ ముఖ్యంగా 6 రకాలుగా విభజించి ఇవ్వడం జరుగుతుందని పైలట్ ప్రాజెక్టుగా గుర్తించి 9 రాష్ట్రాల యందు గుర్తించిందని అందులో విశాఖ జిల్లా కూడా ఎన్నిక కావడం జరిగిందని తెలిపారు. ఈ వ్యాక్సిన్ వల్ల ఏ విధమైన నష్టం జరగదని పూర్తిగా ఉచితంగా అందజేయడం జరుగుతుందని ఈ వ్యాక్సిన్ అన్ని ఆరోగ్య కేంద్రాల్లో లభిస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో డా.పూర్ణేంద్ర బాబు, డా.జీవన్‌రాణి, అధికారులు ఆరోగ్య సిబ్బంది తెలిపారు.

## దిశ దివ్యాంగ్ సురక్ష టోల్ ఫ్రీ హెల్ప్ లైన్‌కు 4 ఫిర్యాదులు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



డయల్ యువర్ సి.పి కార్యక్రమంలో భాగంగా బుధవారం సాయంత్రం 5గం.ల నుండి 6గం.ల మధ్య దిశ దివ్యాంగ్ సురక్ష టోల్ ఫ్రీ హెల్ప్ లైన్ నెంబర్ల ద్వారా సీపీ రవిశంకర్ దివ్యాంగుల సమస్యల నిమిత్తం అందుబాటులో ఉండి నలుగురు కాలర్స్‌తో మాట్లాడారు. సైన్ లాంగ్వేజ్ తెలిసిన నిపుణురాలి ద్వారా సీపీ రవిశంకర్ దిశ దివ్యాంగ్ సురక్ష టోల్ ఫ్రీ హెల్ప్ లైన్ నంబర్లకు ఫోన్ కాల్స్, వీడియో కాల్ ద్వారా కాల్ చేసి సీపీకి తమ ఫిర్యాదులను, అభినందనలను అందజేశారు. ఇతర రాష్ట్రం నుంచి రెండు కాల్స్ విశాఖపట్నం నుండి ఒక కాల్ మొత్తం నాలుగు కాల్స్ దివ్యాంగుల నుండి వచ్చాయి. ఫిర్యాదులలో ఫైనాన్స్ ఇ.ఎం.ఐలు తప్పుగా కట్ చేస్తున్నారని, ఒక యువతి ప్రేమించిన యువకుడు పెళ్లికి నిరాకరిస్తున్నాడని, దిశా దివ్యాంగు సురక్ష కార్యక్రమం ద్వారా బాధితులకి న్యాయం చేయాలని కోరారు. బుధవారం జరిగిన కార్యక్రమంలో ఫిర్యాదులను అందుకున్న సీపీ తక్షణం ఆయా సంబంధిత ప్రాంతాల అధికారులకు సదరు సమస్యలను వ్రాత పూర్వకంగా పోస్టల్ ద్వారా మరియు వాట్సప్ ద్వారా అందజేసి, సమస్యలు పూర్తిగా పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకోవాలని దిశా దివ్యాంగ సురక్ష కంట్రోల్, ఇతర సిబ్బందిని పర్యవేక్షించ డానికి ప్రత్యేకంగా నియమించిన ఇన్‌స్పెక్టర్‌కి ఆదేశించారు. గత వారం 15న దివ్యాంగులుకు కోసం ప్రత్యేకంగా నిర్వహించిన డయల్ యువర్ సి.పి కార్యక్రమంలో 8కాల్స్ నందు 6 ఫిర్యాదుల సమస్యలను పరిష్కరించారు. మిగిలిన రెండు పరిష్కారం దశలో ఉన్నవి అంధులు, దివ్యాంగులుకు మరింత వెసులు బాటు కల్పిస్తూ వారికి అందుబాటులో ఉండే సమయాన్ని గుర్తించి ఇకపై ప్రతి నెలా 2, 15వ తేదీలలో సాయంత్రం 5గంటల నుండి 6గంటల మధ్య దిశ దివ్యాంగ్ సురక్ష టోల్ ఫ్రీ హెల్ప్ లైన్ నెంబర్ల ద్వారా అంధుల సమస్యల నిమిత్తం 7337324466 నంబరుకు, దివ్యాంగుల సమస్యల నిమిత్తం 7337434422 నంబరుకు సైన్ లాంగ్వేజ్ తెలిసిన నిపుణురాలను అందుబాటులో ఉంచి, సీపీ స్వయంగా ఫిర్యాదులను స్వీకరించడం జరుగుతుందని తెలిపారు.

## పాతకృష్ణదేవిపేట కార్పెంటర్ ఇళ్ళపై ఫారెస్ట్ అధికారులు దాడులు

### విలువైన కలప స్వాధీనం

గొలుగొండ, మే 15, ప్రభాతవార్త



బంగారియ్యపేట నుంచి బైక్‌పై కలప అక్రమంగా తరలిస్తుండగా కేడిపేట ఫారెస్ట్ రేంజ్ అధికారి వెంకట్రావు తన సిబ్బందితో కలిసి దాడి చేసి పట్టుకున్నారు. కలప బైక్ స్వాధీనం వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు రేంజర్ తెలిపారు.

## స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద అప్రమత్తంగా ఉండాలి

### ఈవీఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్స్ చుట్టుపక్కల ఒక కిలోమీటర్ పరిధిలో సెక్షన్ 144 అమలు : జిల్లా ఎస్పీ కె.వి. మురళీకృష్ణ

అనకాపల్లి, మే 15, ప్రభాతవార్త



ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్‌ల సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ అన్నారు. జరిగిన సార్వత్రిక ఎన్నికల పోలింగ్ కు సంబంధించిన ఈవీఎం బాక్స్‌లను శంకరం గ్రామం, కలెక్టరేట్ దగ్గరనున్న ఫ్యూచర్ వరల్డ్ పాఠశాలలో ఏర్పాటుచేసిన స్ట్రాంగ్ రూంలలో భద్రపరచడం జరిగింది. జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ ఈ స్ట్రాంగ్ రూముల వద్ద ఏర్పాటు చేసిన మూడంచెల కేంద్ర పోలీస్ బలగాల గార్డును, జిల్లా ఆర్మ్డ్ పోలీస్ గార్డును, సివిల్ పోలీస్ బందోబస్తును పరిశీలించి పలు సూచనలు, ఆదేశాలను జారీ చేయడం జరిగింది. స్ట్రాంగ్ రూమ్‌కి నలువైపులా పోలీస్ పటిష్ట భద్రత ఏర్పాటు చేయడం జరిగిందని, నిరంతరం సీసీ కెమెరాల పర్యవేక్షణ ఉంటుందని, స్ట్రాంగ్ రూముల చుట్టుపక్కల ఒక కిలో మీటర్ పరిధిలో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని కావున ప్రజలు ఈ ప్రదేశంలో నలుగురు లేక అంతకన్నా తిరగడం, గుంపులు గుంపులుగా ఉండడం మానుకోవాలని తెలిపారు. ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూముల వద్ద కౌంటింగ్ ప్రక్రియ పూర్తయ్యేంతవరకు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఏ చిన్న అవాంఛనీయ సంఘటనలకు ఆస్కారం లేకుండా సమర్ధవంతంగా విధులు నిర్వర్తించాలని, జిల్లాలోని పోలీసు అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపడుతూ సిబ్బందిని నిరంతరం అప్రమత్తం చేయాలనీ అధికారులకు ఆదేశించారు.

## ఓటమి చెందుతామనే దాడులకు పాల్పడుతున్న వైసీపీ

### తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు గండిబాబ్జి

విశాఖపట్నం,మే 15 ప్రభాతవార్త

ఓర్వలేని తనంతోనే వైసీపీ దాడులకు దిగుతుంది అని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు గండిబాబ్జి అన్నారు. బుధవా రం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాల యంలో జరిగిన విలేకరుల సమావేశం లో బాబ్జి మాట్లాడుతూ తిరుపతిలో టిడీపీ అభ ్యర్థి పులివర్తి నానిపై జరిగిన దాడిని ఖండిస్తున్నాం అని అన్నారు. చెవిరెడ్డి కుమారుడు చేసిన దౌర్జన్యం ప్రజాస్వామ్యానికి ఒక మచ్చ అని ఆవేదన వ్యక్తం చేశారు. ఓర్వలేనితనంతో దాడులకు దిగడాన్ని ప్రతి ఒక్కరూ ఖండించాలన్నారు. ఎస్‌కోటలో ఓ వైసీపీ నాయకుడు కొడుకు చంద్రబాబు నాయుడుకోసం ఓటు వేయడానికి బెంగళూరు నుంచి వచ్చారు అని చెప్పారు. జగన్ మరోసారి సీఎమ్ అయితే రాష్ట్రానికి జరిగే ముప్పేనని తెలిపారు. జగన్ తనకు వచ్చిన అవకాశాన్ని దుర్వినియోగం చేసుకున్నారని చెప్పారు. వనరులను దోచుకున్నారని దానికి ఫలితంగా అనుభవిస్తారని ఉత్తరాంధ్ర ప్రజలకు పెద్ద ఎత్తున ఓటింగ్‌లో పాల్గొన్నందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నానని చెప్పారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలు అన్నీ నెరవేర్చుకుంటామని చెప్పారు. జిల్లా ఉపాధ్యక్షుడు గొంప సత్యనారాయణ జిల్లా మీడియా కోఆర్డినేటర్ కె.గోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

## కూటమి విజయానికి న్యాయవాదులు క్రియాశీలమైన పాత్ర

విశాఖపట్నం,మే 15 ప్రభాతవార్త

ఏపీలో జరిగిన సార్వ త్రిక ఎన్నికలలో టీడీపీ, బిజేపీ.జనసేన లీగల్ సెల్ న్యాయవాదులు కూటమి అభ్యర్థుల విజ యానికి క్రియాశీలమైన పాత్ర వహిస్తూ,వారి విశేషమైన సేవలు అందించడం జరిగిందని టీడీపీ లీగల్ సెల్ అధ్యక్షులు బత్తి రాజశేఖర్ అన్నారు. బుధవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడీపీ లీగల్ సెల్ అధ్యక్షులు బత్తి రాజశేఖర్ ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ ఎన్నికలలో ఎదురైనటువంటి సమస్యలను ఏ విధంగా పరిష్కరించారు. అనే విషయంపై ప్రతి ఒక్కరితో చర్చించి తదుపరి కార్యాచరణ గురించి 4న జరగబోవు ఎన్నికల కౌంటగ్‌లో తీసుకోవలసిన జాగ్రత్తలు న్యాయవాదులు నిర్వహాజంచవలసిన విధులు బాధ్యతలు గురించి చర్చించడం అయినదని తెలిపారు. ఈ కార్యక్రమానికి బీజేపీ నాయకులు జె.వృద్వీరాజ్ ,టీడీపీ ప్రధాన కార్యదర్శి పతివాడ గిరిధర్, ఉపాధ్యక్షులు కన్నూరు అప్పలనాయుడు, ధర్మాల దుర్గాప్రసాద్, స్టేల్ కార్యదర ఇశ ఎస్ సతీష కుమార్, మెంబర్స్ పొట్నూరు కిరణ్‌కుమార్, పల్లా బాలాజీ, సనపల రమేష్, కుంద్రువు అచ్చం నాయుడు, శ్రీనివాస్, రాజారావు, జనసేనలీగల్ సెల్ తరుపున యర్రరేవతి, బాలకృష్ణ,పృద్వీ, సాయి తదితర ఉమ్మడి పార్టీల లీగల్ సెల్ నాయకులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు విశాఖలోనే ప్రమాణస్వీకారం చేయాలి

### విశాఖ జిల్లా పార్లమెంటరీ అధ్యక్షుడు గండి బాబ్జి తో తెలుగుశక్తి అధ్యక్షుడు బి.వి.రామ్

విశాఖపట్నం,మే 15 ప్రభాతవార్త



రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలతోపాటు ఉత్తరాంధ్రలోని కూటమి అభ్యర్థులు క్లీన్‌స్వీ ప్ చేయడం ఖాయమని తెలుగు శక్తి అధ్యక్షుడు బివిరామ్ అన్నారు. ఈనేపథ్య ంలో ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునా యుడు విశాఖపట్నంలో ప్రమాణ స్వీకారం చేయాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. ఇదే విషయమై ఆయన విశాఖపట్నం తెలుగు దేశం పార్లమెంటరీ నాయకుడు గండి బాబ్జిని బుధవారం కలిశానే. ఉత్తరాంధ్ర ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయు డు విశాఖలో ప్రమాణ స్వీకారం చేయాలని ఈ విషయాన్ని చంద్రబాబు నాయుడికి తెలియజేయాలని తెలుగుశక్తి అధ్యక్షుడు బివి.రామ్ విజ్ఞప్తి చేశారు.

# ఫ్లీట్ సపోర్టు నౌకల నిర్మాణం హిందూస్థాన్ షిప్ యార్డ్‌లో చేపట్టాలి

## ఇప్పటివరకు మౌలిక సదుపాయాలు ఎందుకు కల్పించలేదో సిఎండి చెప్పాలి

### -సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నరసింగరావు





విశాఖపట్నం, మే 15, ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం రక్షణ రంగానికి అవసరమైన 5ఫ్లీట్ సపోర్టు నౌకలను సుమారు 20వేల కోట్ల రూపాయలతో నిర్మించడానికి విశాఖలో హిందు స్థాన్ షిప్‌యార్డ్ యాజ మాన్యం ఇందులో 2ఫ్లీట్ సపోర్టు నౌకల నిర్మాణం రాజకీయ ఒత్తిడితో ఎల్ అండ్ టికి ఇవ్వడాన్ని సిఐటియు తీవ్రంగా ఖండిస్తున్నది ఈ చర్యలను తీక్షణమే ఉపసంహా రించుకోవాలని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నరసింగరావు తెలిపారు. బుధవారం సిఐటియు జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ విశాఖ షిప్‌యార్డ్‌కు పూర్వవైభవం తెచ్చే వర్కు ఆర్డర్లు వచ్చినా వాటిని ర్పవేట్ ఎల్ ఈ టి కంపెనీకి నామినేషన్ బెసెస్‌లో అప్పగించడం ప్రమాదకరం గతంలో 7500మంది పర్మినెంట్ నైపుణ్య కార్మికులు పనిచేసిన చరిత్ర ఉంది ఇప్పటికి సుమారు 200పైబడి విభిన్న నౌకల నిర్మాణం చేసిన ఘనత షిప్‌యార్ కు ఉంది విశాఖ హిందూస్థాన్ షిప్ యార్డ్ లిమిటెడ్ ఇప్పటికి సుమారు 200పైబడి విభిన్న నౌకల నిర్మాణం హిందుస్థాన్ షిప్‌యార్డును బలహీనపరిచే విధంగా ఛైర్మన్ హేమంత్‌ఖత్రీ నిర్ణయాలు చేయడం అభివృద్ధికి ఆటంకం, క్రితం నెల డిఫెనన్స్ సెక్రటరీ గిరిధర్ అరమనే షిప్‌యార్డుకు విచ్చేసిన సందర్భంగా కార్మికులు 5ఫ్లిట్ సపోర్టు నౌకల నిర్మాణం చేపడతామని ఆర్డర్లు ప్రవేట్ వారికి ఇవ్వకుండా ఛైర్మని ఆదేశించాలని కోరి యాజమాన్యం ప్రభుత్వం ఎల్ అండ్ టీ కి2నౌకల నిర్మాణం అప్పగించే చర్యలు చేపట్టడం గర్హనీయం, ఈ చర్యలు నిలుపుదల చేయమని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము అంతేకాకుండా రెండు సంవత్సరాలత క్రితమే స్లిప్‌వే మౌలిక సదుపాయాలు కల్పించే దిశగా నేటికి చర్యలు తీసుకోలేదు. వడ్డీలు మాత్రం ప్రతీనెల బ్యాంకులకు చెల్లిస్తున్నది. గత 20సంవత్సరాలలో షిప్‌యార్డ్‌కు వచ్చిన భారీ వర్క్ ఆర్డర్‌ను షిప్‌యార్డ్ ఎందుకు ఉపయోగించుకోలేక పోతున్నదో సిఎండి సమాధానం చెప్పాలి ఈ వర్క్ ఆర్డర్ల ఆధారంగా పూర్వ వైభదానికి పుంజుకునే ఆవకాశం షిప్‌యార్డుకు వచ్చింది.ఎఫ్ఎస్ఎస్ 5షిప్పులను సిఫ్‌యార్డ్ లోనే కట్టాలని ఎల్అండ్‌టీఎస్ఇడి ఎస్‌కోఛ్చిన్‌కు అలాగే ఫిన్కాంటియరీ సంస్థకు ఇచ్చిన ఆర్డర్లు వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# గీతంలో కాటన్ 221వ జయంతి

విశాఖపట్నం, మే 15, ప్రభాతవార్త



ప్రముఖ ఇంజనీరింగ్ నిపుణు డు గోదావరి ఆనకట్ట రూపశిల్పి సర్ ఆర్థర్ కాటన్ 221వ జయ ంతి సందర్భంగా గీతం డీమ్డ్ విశ్వ విద్యాలయం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ సివిల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో బుధవారం సర్ ఆర్థర్ కాటన్ భవనంలో జయంతి సభను నిర్వహించారు గీతం ప్రొ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై గౌతమ్‌రావు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి గుణశేఖరన్ సివిల్ ఇంజనీరింగ్ విభాగం అధిపతి డాక్టర్ ముకుంద్ సీనియర్ ప్రొఫెసర్‌లు ఎమ్ రమేష్, తదితరులు పాల్గొని కాటన్ విగ్రహం వద్ద పుష్పగుచ్ఛాలు ఉంచిని వాళు అర్పించారు. ఈ సందర్భంగా గీతం ప్రొవైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై గౌతమ్‌రావు మాట్లాడుతూ ప్రజల బాగు కోసం తపన పడి ఆంధ్రరాష్ట్రాన్ని పచ్చగా ఉంచడానికికాటన్ నిర్మించిన ఆనకట్టలు దోహదపడ్డాయిని అన్నారు. ఇంజనీరింగ్ విద్యను అభ్యసించే యువత కాటన్ వంటి నిస్వార్థ నిపుణుల ను ఆదర్శంగా తీసుకోవాని సూచించారు. కార్యక్రమంలో వివిధ కళాశాల అధ్యాపకులు పరిశోధకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మానవ విలువలపై గీతం ఎఫ్‌డిపి

విశాఖపట్నం, మే 15, ప్రభాతవార్త



విద్యార్థులకు కోర్సులకు సంబందిం చిన అంశాలతో పాటు విశ్వజనీనమైన మానవ తా విలువలను ప్రస్తుత సమాజంలో వాటి ప్రాధాన్య తను తెలియజెప్పాల్సిన అవసరం ఉందని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ప్రొవైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై గౌతమ్‌రావు పేర్కొ న్నారు. గీతం తో పాటు నగరంలోని వివిధ కళాశాల అధ్యాప కులకు విశ్వజనీ నమైన మానవత విలువలతో కూడిన విద్యాబోధన అనే అంశంపై ఫ్యాకల్టీ డవలప్‌మెంట్ కార్య క్రమాన్ని బుధవారం ఆయన ముఖ్య అతిధిగా హాజరై ప్రారంబించారు ప్రస్తుత సమాజంలో యువతరంపై ముఖ్యంగా విద్యార్థులలో సమాజం పట్ల బాధ్యత వృత్తి విలువలు పాటించడం జీవితంలో ఉన్నత వ్యక్తిత్వంతో ఎదగడం వంటివి అధ్యాపకులే మార్గదర్శి కం చేయాలని సూచిచంఆరు నూతన విద్యా విధానంలో భాగంగా సైన్స్ ఇంజనీరింగ్ మేనేజమెంట్ కోర్సుల అభ్యసించే విద్యార్థులకు మానవతా విలువలను బోధించాలని తీసుకున్న నిర్ణయం అభినంద నీయం అన్నారు. కార్యక్రమానికి డాక్టర్ పి వి లక్ష్మి కోఆర్డినేటర్‌గా వహించారు నేషనల్ కోఆర్డినేషన్ కమిటి నిపుణులు ఉమేష్ జాదవ్, డాక్టర్ జగదీష్‌బాబు, డాక్టర్ శ్రీజ ముధు, హాజరై దిశా నిర్దేశ్యం చేశారు.

# కూచిపూడి నృత్యంలో ప్రణవి అద్భుత ప్రదర్శన

## థాయ్‌లాండ్ క్లాన్‌కేవ్‌లో విజేతగా గెలుపు

విశాఖపట్నం, మే 15, ప్రభాతవార్త



నగరానికి చెందిన చిన్నారి పినిశెట్టి ప్రణవి కూచిపూడి నృత్యంలో అద్భుత ప్రదర్శన చేసి విజేతగా నిలిచింది. ఇటీవల అంతర్జాతీయ స్థాయిలో థాయ్‌లాండ్‌లోని అలెయన్స్ ఫ్రాన్సిస్‌లో జరిగిన కల్చరల్ క్లాన్‌క్లేవ్ 2024లో కూచిపూడి నృత్య ప్రదర్శన చేసి విజేతగా నిలవడమే కాకుండా గెలుపు సొంతం చేసుకున్నారు. ఇప్పటికే ఎన్నో అవార్డులు మెడల్స్ పొందిన ఈ చిన్నారి భవిష్యత్తులో మరిన్ని అవార్డులు గెలవాలని గురువు కూచిపూడి నాగేంద్ర ఆకాంక్షించారు. అయితే ఈ చిన్నారి ఆరేళ్ల వయస్సు నుంచం కూచిపూడి నృత్యాన్ని చేస్తూ ఎంతో ప్రదర్శనలు చేయడంతోంది సందర్భంగానే చిన్నారి తల్లిదండ్రులు పినిశెట్టి రమేష్ బాబు నవ్యతో పాటు పలువురు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# వచ్చేది ఎన్‌డిఏ కూటమి ప్రభుత్వమే

## ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు

జగదాంబ, మే 15,ప్రభాతవార్త



ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికలసందర్భంగా విశాఖజిల్లా బిసి సమైక్యసంక్షేమ సంఘం అధ్యక్షులు పెబ్బిలి రవికుమార్ ఆధ్వర్యంలో ఎన్‌డిఏ కూటమికి అనుకూలంగా పనిచేసిన బిసి నాయకులు సమక్షంలో రాష్ట్ర బిసి నాయకులు ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సభ్యులు దువ్వారపు రామారావు నివాసంలో కేక్ కటింగ్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దువ్వారపురామారావు మాట్లాడుతూ వచ్చే ప్రభుత్వం ఎన్‌డిఏ కూటమి ప్రభుత్వం అని ప్రజలంతా ఎదురు చూస్తున్నారన్నారు. ప్రభుత్వం వచ్చిన తర్వాత నాతోటి బిసి కుటుంబ సభ్యులకు అండదండలుగా ఉంటానన్నారు. పి.రవికుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో చంద్రబాబునాయుడు దేశంలో నరేంద్రమోడీ పిఎమ్ ప్రమాణస్వీకారం చేయడం ఖాయమన్నారు. విశాఖ పార్లమెంట్ సంబంధించిన ఏడు నియోజకవర్గాల్లో అత్యధికంగా బిసిలు తెలుగుదేశంకు ఓటు వేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. త్వరలో విజయం సాధించబోతున్న విశాఖ ఎంపి అభ్యర్థి శ్రీభరత్ ఎమ్మెల్యే అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో కులసంఘ నాయకులు అనసూరిమధు, నక్కల కనకమహాలక్ష్మి, పాల్గొన్నారు.

# 15మిలియన్ యూనిట్ల విక్రయాలను అధిగమించిన రెడ్‌మీ నోట్ 13.5జీ సిరీస్

విశాఖపట్నం, మే 15, ప్రభాతవార్త

షావోమీ రూ15,499నుంచి ప్రారంభమయ్యే సిరీస్‌లో భారీ తగ్గింపు ధరలో అవిష్కరించి ంది.ప్రత్యేకంగా రెడ్‌మీ నోట్ 13 ప్రోప్లస్5జి వరల్డ్ ఛాంపియన్స్ ఎడిషన్ ను విడుదల చేసింది. షావోమీ మొత్తం శ్రేణిలో గతంలో ఎన్నడూ చూడని ధరలను ప్రకటించింది. అత్యుత్తమ శ్రేణి సాంకేతికతను అస్వాదించే దరు మరింత ఎక్కువ మంది వినియోగదారులకుసరసమైనదిగా కల్పించడం లక్ష్యంగా పెట్టుకుంది. రెడ్‌మీ నోట్ 13ప్రో 5జి ఇప్పుడు ధరలో 27,999 8జిబిప్లస్256జిబి, ఆ12జిబిప్లస్256జిబికి రూ.29,999ఆఫర్‌లతో సహా రూ.31,999కి 12జిబిప్లస్512జిబికి అందుబాటులో ఉంటుంది. భారతదేశంలో ముఖ్యమైన 10వ వార్షికోత్సవాన్ని జరుపుకుంటున్నందుకు ముందస్తుగా షావోమీ రెడ్‌మీ నోట్ ఛాంపియన్స్ ఎడిషన్ ను ప్రారంభించింది. ధూళి, నీటి నిరోధకత కోసం ఐపి68రక్షణ, నిజమైన 200మెగాపిక్సెల్ కెమెరా కార్నింగ్ గొరిల్లా గ్లాస్ విక్టస్ ద్వారా రక్షించబడిన 3డికర్వ్డ్ అమోల్డ్ డిస్‌ప్లేతో పాటు టాప్ ఆఫ్ ది లైన్ఫీచర్లతో ప్యాక్ చేయబడింది.

# సూత్రా సమ్మర్ ఫ్యాషన్

ఆరిలోవ, మే 15, ప్రభాతవార్త

ఈ వేసవికాలంలో విస్తృత శ్రేణిలో సమ్మర్ స్పెషల్ దుస్తుల ప్రదర్శన, అమ్మకాలు వైజాగ్ లోని నోవాటెల్ హోటల్ నందు మే నెల 17,18 తేదీల్లో రెండు రోజులు పాటు సూత్రా ఎగ్జిబిషన్ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఉత్తమ ఫ్యాషన్స్, లైఫ్ స్టైల్ వస్త్రాలను భారతదేశంలోని వివిధ ప్రదేశాల నుండి తెప్పించి వేలాది రకాల అన్నింటిని ఒకే చోట అందుబాటులో ఉంచుతుందని సూత్రా ఎగ్జిబిషన్ నందు దుస్తులు, గౌన్లు, చీరలు, గృహా అలంకరణ వస్తువులు, కాస్మెటిక్స్, పాదరక్షలు, ఉపకరణాలు వగైరా మరెన్నో విభిన్న డిజైనర్ ఉత్పత్తులను ప్రదర్శిస్తారన్నారు.

# పాడేరు శ్రీ మోదకొండమ్మఅమ్మవారి ఉత్సవాలకు ముస్తాబు అవుతున్న అమ్మవారి ఆలయం

## ప్రత్యేక ఆకర్షణీయంగా ఆలయానికి రంగులు

పాడేరు,మే15,ప్రభాతవార్త:



ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్యదేవత,మన్య ప్రజల ఇలవేల్పు పాడేరు శ్రీ మోదకొండమ్మ తల్లి అమ్మవారి జాతర మహోత్సవాలు ఈనెల 19,20,21 తేదీల్లో అత్యంతవైభవంగా ఘనంగా నిర్వహించేందుకు ఉత్సవ కమిటీ, ఆలయ కమిటీ ఉత్సవాలు ఏర్పాటులో నిమగ్నమై ఉంది. ఉత్సవాల్లో అమ్మవారిని దర్శించుకోవడానికి వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఉండేలా అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.అమ్మవారి మూల్‌విరాట్ విగ్రహానికి రంగులు వేసే పనులు జరుగుతున్నాయి,అలాగే అమ్మవారి ఆలయంలో లోపల,ప్రాంగణంలో ఉన్న దేవతులు, దేవుళ్ల విగ్రహాలకు ప్రత్యేక రంగులు వేస్తూ ఆకర్షణీయంగా రూపొందిస్తున్నారు. అలాగే ఆలయం ప్రాంగణంలో ఆకర్షణీయమైన రంగులతో ప్రత్యేక రంగులతో అలంకరిస్తూ భక్తులకు ఆకర్షణీయంగా ఉండేలా ఆలయాన్ని రూపుదిద్దుతున్నారు.ఆలయం ఆకర్షణీయంగా రంగులు ఉండేలా అలాగే మూల్‌విరాట్‌లో అమ్మవారి విగ్రహం ఆకర్షణీయంగా భక్తులకు దర్శనం ఇచ్చేలా ఉండేందుకు అమ్మవారి ఆలయ కమిటీ ప్రధానకార్యదర్శి కొట్టగుల్లి సింహాచలంనాయుడు, ఉత్స కమిటీ అధ్యక్షులు కొట్టగుల్లి రామారావు,ఉత్సవ కమిటీ ప్రధానకార్యదర్శి యాదగిరి శ్రీనివాస్, ఉత్సవ కమిటీ ప్రధానకార్యదర్శి తమర్బ ప్రసాదనాయుడు, కొమ్మోజి వెంకటరమణ పర్యవేక్షిస్తూ ఉన్నారు. అలాగే ఉత్సవాలు మూడు రోజులూ భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఉండేలా దర్శన ఏర్పాట్లుపై ఆలయకమిటీ సభ్యులకు పలు సూచనలు చేస్తూ ఎప్పటి కప్పుడు ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ ఆలయ కమిటీ ప్రధానకార్యదర్శి కొట్టగుల్లి సింహాచలంనాయుడు అమ్మవారి ఉత్సవ జాతర ఏర్పాట్లులో నిమగ్నమై ఉన్నారు.అలాగే పాడేరు మెయిన్ రోడ్డులో అమ్మవారి ఘటాలు,పాదాలు,ఉత్సవ విగ్రహం భక్తుల దర్శనార్థం ఉంచేందుకు సతకంపట్టు ప్రత్యేక ఆకర్షణీయంగా రూపొందిస్తున్నారు.

# పాడేరు నియోజకవర్గంలో 1లక్ష 58 వేల 477 మంది ఓటు హక్కును వినియోగించుకున్న ఓటర్లు

పాడేరు,మే15,ప్రభాతవార్త:



సార్వత్రిక ఎన్నికల్లో పాడేరు అసెంబ్లీ నియోజకవర్గంలో 2లక్షల 48 వేల378 మంది ఓటర్లు ఉండగా 1లక్షల 58 వేల 477 మంది ఓటర్లు మాత్రమే తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. నియోజకవర్గంలో 63.91 శాతం ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోగా గత అసెంబ్లీ ఎన్నికల్లో 61 శాతం మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకోగా ఈ సారి జరిగిన ఎన్నికల పోలింగ్‌లో సుమారుగా మూడు శాతం ఓటర్లు అదనంగా ఓటు హక్కును వినియోగించు కున్నారు.పాడేరు నియోజకవర్గంలో మండలాల వారిగా నమోదు అయిన ఓటర్లు వివరాలు ఈవిధంగా ఉన్నాయి.పాడేరు మండలంలో 44,280 మంది ఓటర్లు ఉండగా 31,752 మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకుని71.71 శాతం మంది ఓటును వేయగా జి.మాడుగుల మండలంలో 44,224 మంది ఓటర్లు ఉండగా 28,586 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకు న్నారు.ఈ మండలంలో 64.64 శాతం ఓట్లు నమోదు కాగా అలాగే చింతపల్లి మండలంలో 64,784 మంది ఓటర్లు ఉండగా 38,023 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.ఈ మండలంలో 58.70 శాతం ఓట్లు నమోదు కాగా,అలాగే జికెవీధి మండలంలో 51,666 మంది ఓటర్లు ఉండగా 30,840 మంది ఓటర్లు ఓటుహక్కును వినియోగించుకున్నారు.ఈ మండలంలో 59.70 శాతం ఓట్లు నమోదు కాగా, కాగా కొయ్యూరు మండలంలో 43,433 మంది ఓటర్లు ఉండగా 29546 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ మండలంలో 68.03 శాతం ఓట్లు నమోదుఅయ్యియి.నియోజకవర్గంలో 80,618 మంది మహిళా ఓటర్లు,78,127 మంది పురుష ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

# గుండెపోటుతో గిరిజనుడు మృతి

రాజవొమ్మంగి, మే 15, ప్రభాతవార్త




గుండెపోటుకు గురై వైద్యసేవలకు తరలిస్తుండగా మార్గ మద్యంలో గిరిజనుడు మరణించడం జరిగింది. మారేడుబాక పంచాయతీ అదే గ్రామానికిచెందిన చిట్టోజు చిన్నారావు మంగళవారం రాత్రి అకస్మాత్తుగా గుండె నొప్పి వస్తుందని చెప్పడంతో ప్రవేటు వాహనంలో తరలిస్తుండగా మరణించినట్లు సర్పంచ్ తొంటా ఆదిరాజు తెలిపారు. మృతునికి భార్య ఉమాదేవి, సాయిదుర్గ, సాయిసూర్య అనే ఇరువురు సంతానం ఉన్నారు.గిరిజనుడు మృతి పట్ల సర్పంచ్ ఆదిరాజు, వైకాపా శ్రేణులు మంపా నరసింహ, సిహెచ్.అక్కమ్మ, సిహెచ్.బాలమ్మ సంతాపం తెలిపారు. వైకాపా పార్టీలో చురుకైన కార్యకర్తగా చిన్నారావు పనిచేసారని ఆదిరాజు అన్నారు. అంత్య క్రియలు అదే గ్రామంలో జరిగాయి.

# అందరికీ 'నేత'..ఇంట్లో ఓట్లకు పర'కోత'..!

## సార్వత్రిక ఎన్నికల్లో కొంతమందినేతలకు వింతఅనుభవం




కొయ్యూరు, మే15, ప్రభాతవార్త

సార్వత్రిక ఎన్ని కల్లో తమపా ర్టీల గెలుపుకై ముమ్మ రప్రచారం నిర్వ హించిన వివిధ పార్టీలకు చెందిన కొంతమంది నేతల కు వింత అనుభ వం ఎదురైనట్టు పోలింగ్‌సరళిబట్టి వ్యక్తమవుతోం ది. ఊరంతా ప్రచారంచేసివచ్చిన ఆ నేతల ఇంట్లోని కుటుంబ సభ్యులే ప్రత్యర్థిపార్టీలకు ఓట్లు వేసినట్టు స్పష్టమవుతోంది. దీనితో ఖంగుతిన్ననేతలు చేసేదిలేక తేలుకుట్టిన దొంగల్లా ఉండకతప్పలేదు. ఈనెల13న జరిగిన సార్వత్రిక ఎన్నికల పోలింగ్‌లో మండలంలోని 56పోలింగ్‌బూత్‌లలో 43,178 మంది ఓటర్లకుగాను 29,001మంది ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. అయితే పోలింగ్ అనంతరం పోలింగ్‌సరళిని బట్టి తమ పార్టీల గెలుపుఓటములపై పోస్టుమార్టం చేసుకుంటున్న నేతలు బూత్‌వారీగా లెక్కలు కడుతుండగా, కొంతమంది నేతల కుటుంబసభ్యులే ప్రత్యర్థిపార్టీలకు ఓటేసినట్టు ఒక్కొక్కటిగా బయట పడుతున్నాయి. అయితే దీనికి ఆ నేతలు చేసేదిలేక రకరకాల కారణాలుచెబుతూ సర్దిచెప్పుకునే ప్రయత్నం చేస్తున్నప్పటికీ ఆ పార్టీల కార్యకర్తలు మాత్రం ఇది తెలుసుకుని ఖంగుతింటున్నారు. దీనితో ఆ నేతలు పార్టీగెలుపుకై ఏమేర విశ్వాసంతో పనిచేసారో అర్థమవుతుందంటూ గుసగుసలాడుకుంటున్నారు.

# నేడు మండలపరిషత్ సర్వసభ్య సాదారణ సమావేశం

రాజవొమ్మంగి, మే 15, ప్రభాతవార్త

16తేదీన మద్యాహ్నం రాజవొమ్మంగి మండలపరిషత్ సర్వసభ్య సాధారణ సమావేశం యంపిపి గోము వెంకటలక్ష్మి అద్యక్షతన జరుగుతుందని యంపిడిఓ యల్.యాదగిరేశ్వరరావు తెలిపారు. ఈసమావేశంలో ఏవిధమైన చర్చలు ఉండవని యంపిడిఓ అన్నారు. నిబంధనల ప్రకారం సమావేశం జరుపుతున్నామని యంపిడిఓ వెల్లడించారు.

# జెడ్డంగి పిహెచ్‌సిలో కంటి వైద్యసేవలను వినియోగించుకోండి

## అరవింద్ పణికుమార్

రాజవొమ్మంగి, మే 15, ప్రభాతవార్త




జెడ్డంగి పిహెచ్‌సిలో నిర్వహిస్తున్న కంటి పరీక్షలను సంబందిత రోగులు వినియోగించుకోవాలని కంటి వైద్యనిపుణులు అరవింద్ పణికుమార్ తెలిపారు. పిహెచ్‌సిలో ప్రతీ రోజూ అందుబాటులో ఉంటానని అన్నారు. కంటి సమస్యతో బాధపడుతున్నవారు వచ్చి పరీక్షలను చేయించుకో వాలన్నారు.కంటి సమస్య రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఏపోషకాహారం తీసుకుంటే దృష్టిలోపం నివారణ చేయవచ్చునో రోగులకు అవగాహన కల్పిస్తామన్నారు.

# అధికసంతానంతో 'అనర్థం'..చిన్నకుటుంబంతో 'ఆరోగ్యం'

## పాడేరుసబ్‌కలెక్టర్ దాత్రిరెడ్డి, చింతపల్లిఎఎస్పీ ప్రతాప్‌శివకిశోర్

## పోలీసుశాఖ అధ్వర్యంలో కుటుంబనియంత్రణపై అవగాహన

గూడెంకొత్తవీధి, మే15, ప్రభాతవార్త



చింతపల్లి పోలీసుశాఖ ఆధ్వర్యంలో పాడేరుసబ్‌కలెక్టర్ దాత్రిరెడ్డి సహకారంతో చింతపల్లి ఎఎస్పీ కె.ప్రతాప్‌కిశోర్ నేతృత్వంలో 'సేతు' కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని గూడెంకొత్త వీధిలో కుటుంబనియంత్రణ శస్త్రచికిత్స పై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చింతపల్లి ఎఎస్పీ, సబ్‌కలెక్టర్‌లు మారుమూల గ్రామాలను సందర్శించగా, ఆయాగ్రామాల్లోని గిరిజనులు ఎక్కువగా రక్తహీనత, అంగవైకల్యంతో బాధపడటం, మాతాశిశుమరణాలు ఎక్కువగా సంభవించడంవంటి సమస్యలు అధికారులు దృష్టికి వచ్చాయి. దీనితో వాటన్నింటికి ముఖ్యకారణం కుటుంబనియంత్రణ పద్ధతులు పాటించకుండా అధికసంతానం కలిగియుండటమేనని గుర్తించారు. ఆ సమస్య పరిష్కార దిశగా వైద్య ఆరోగ్యశాఖ, పోలీసుశాఖ సిబ్బంది సంయుక్తంగా ప్రజల్లో అవగాహన కల్పించి, కుటుంబని యంత్రణ కార్యక్రమాన్ని ప్రజలు ఎక్కువ దూరం వెళ్లకుండా అందుబాటులో ఉంటే స్థానిక పిహెచ్‌సిల్లో నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని అధికారులు సూచించారు. పాడేరు ఇతర ప్రాంతవైద్యబృందాలను రప్పించి కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయించడం జరుగుతుందని అన్నారు. ఇందులోభాగంగా బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో 130మంది పురుషులకు ముందుగా అవగాహన కల్పించి కుటుంబనియంత్రణ శస్త్రచికిత్సలు నిర్వహించారు. ఈ సంధర్భంగా సబ్‌కలెక్టర్, ఎఎస్పీలు మాట్లాడు తూ-ఏజన్సీప్రాంతంలో కుటుంబనియంత్రణపై అవగాహన లోపంవల్ల ఎక్కువమంది పిల్లలకు జన్మనిచ్చి, అటుపై తల్లి,పిల్లలు బలహీనపడి రక్తహీనతవంటి అనారోగ్యసమస్యలకు లోనవుతున్నారన్నారు. ఎక్కువమంది సంతానాన్ని కనడంవల్ల వారు అంగవైకల్యంతో జన్మిస్తున్నారన్నారు. అధికకాన్పులు జరగడంవల్ల మాతాశిశుమరణాలు జరుగుతున్నాయన్నారు. పిల్లలు ఎక్కువగా పుట్టడంవల్ల వారికి సరైన పౌష్టికాహారం విద్య, మంచి భవిష్యత్ అందించలేక అనేకరకాలైన సామాజిక, ఆర్థిక సమస్యలు ఎదుర్కో వాల్సి వస్తుందన్నారు. అయితే ఈ కుటుంబనియంత్రణ ఆపరేషన్లు మగ, ఆడవారికి కూడా చేయవచ్చు నన్నారు. ఆడవారికి చేస్తే చాలా క్లిష్టపరమమైన ప్రసీజర్ అవసరమని, కోలుకోవడానికి ఆరునెలలు పడుతుందన్నారు. అలాగే కొన్నిసమస్యలు కూడా తలెత్తే అవకాశముందన్నారు. అదే మగవారైతే సునాయాసంగా ఆపరేషన్లు అవుతాయన్నారు. కేవలం 10ని.ల్లో చిన్నపాటి ఆపరేషన్ పూర్తవుతు ందన్నారు. ఎటువంటి అనారోగ్యసమస్యలు తలెత్తవని. మరుసటిరోజునుండే అన్ని పనులు చేసుక్కోవచ్చునన్నారు. ఈ ఆపరేషన్ చేయించుకున్నవారికి ప్రభుత్వంద్వారా రూ.1100లు వారి బ్యాంకుఖాతాల్లో జమచేయబడతాయన్నారు. ఒకవేళ ఎవరికైనా ఆరోగ్యపరమైన సమస్యతలెత్తితే రూ.33వేలు వరకు ఇన్సూరెన్సు ప్రభుత్వమే ఇస్తుందన్నారు. పాడేరుజిల్లా ఆసుపత్రి వైద్యాధికారి డా.కృష్ణారావు, దారకొండ పిహెచ్‌సి వైద్యాధికారి డా.హిమబిందు, జికెవీధి పిహెచ్‌సి వైద్యాధికారి డా.అచ్చుతరావు, లోతుగెడ్డ పిహెచ్‌సి వైద్యాధికారి డా.లక్ష్మీకాంత్ తదితర సిబ్బంది పాల్గొని ఆపరేష న్లవల్ల కలిగే ప్రయోజనాలను ప్రజలకు వివరించారు. సిఐ అశోక్‌కుమార్, అప్పలనాయుడు, ఎస్ఐ కె.అప్పలసూరి, ఇతరసిబ్బంది పాల్గొన్నారు.

# మహిళా ఓటర్లు ముందంజ : 75.98 శాతం పోలింగ్

## అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసరు డి.వి.సత్యనారాయణ

రాజవొమ్మంగి, మే 15, ప్రభాతవార్త




ఈనెల 13న జరిగిన సార్వత్రిక ఎన్నికల పోలింగ్‌లో మండలంలో మహిళా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవడంలో ముందంజలో ఉన్నారు. రాజవొమ్మంగి మండలంలో గల 52 పోలింగ్ కేంద్రాలు పరిధిలో 32,000 మంది ఓటర్లు ఉండగా వారిలో 24,482 మంది ఓటుహక్కును వినియోగించుకున్నారని మండల అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసరు డి.వి.సత్యనారాయణ తెలిపారు. 76.50 శాతం పోలింగ్ నమోదు కావడం జరిగింది. పురుష ఓటర్లు 15,555 మంది ఓటర్లుకు 12,014 మంది ఓట్లను వేసారు. మహిళా ఓటర్లు 16,445 మందికి 12,468 మంది ఓట్లను వేయడం జరిగింది. మండలంలో 52 పోలింగ్ కేంద్రాలు పురుష ఓటర్లు కంటే మహిళా ఓటర్లు 454 మంది ఓట్లను వేయడంలో ముందంజలో ఉన్నారు. మండలంలో ఓటుహక్కు వినియోగించుకోలేని వారిలో పురుషులు 3,541 మంది, మహిళా ఓటర్లు 3,977 మంది ఉన్నారు. 7,518 మంది మండలంలో మొత్తం ఓట్లను వేయలేదు.

### ఎన్నికల కోడ్ అమలులో ఉంది : అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసరు

సార్వత్రిక ఎన్నికల కౌటింగ్ ముగిసిన పిదప అధికారులు ఉత్వర్వులు జారీ అయ్యే వరకూ ఎన్నికల కోడ్ అమలులో ఉంటుందని మండల తహాశీల్దారు, అసిస్టెంట్ రిటర్నింగ్ ఆపీసరు డి.వి.సత్యనారాయణ అన్నారు. కోడ్ కొనసాగుతున్న నేపద్యంలో సభలు, సమావేశాలు, ర్యాలీలను నిర్వహించకూడదన్నారు.


बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda

## బ్యాంక్ ఆఫ్ బరోడా

అనకాపల్లి (మెయిన్) బ్రాంచ్, డోర్ నెం.14-8-12 & 14-9-58, సత్యనారాయణ థియేటర్ ఎదురుగా, మెయిన్ రోడ్డు, అనకాపల్లి, ఆంధ్రప్రదేశ్ - 531001.

## సంక్షిప్త డిమాండ్ నోటీసు

(సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 సెక్షన్ 13(2) క్రింద - జారీ చేయబడిన నోటీసు)

1 I) ఋణగ్రహీత పేరు మరియు చిరునామా : శ్రీ ఆదారి నాగేశ్వరరావు (ఋణగ్రహీత), ఇ.నెం.20-2-126, కర్రి వారి వీధి, చిన్నరామస్వామి గుడి దగ్గర, గవరపాలెం, అనకాపల్లి, విశాఖపట్నం - 531002. శ్రీమతి ఆదారి సరస్వతి (సహ-ఋణగ్రహీత), భర్త : లేటు ఆదారి గంగరాజు, ఇ.నెం.20-2-126, కర్రి వారి వీధి, చిన్నరామస్వామి గుడి దగ్గర, గవరపాలెం, అనకాపల్లి, విశాఖపట్నం - 531002.
II) లోన్ ఖాతా మరియు అకౌంట్ నెం: టెర్మ్‌లోన్ (బరోడా హోమ్ లోన్ - PMAY) అకౌంట్ నెం.39080600016471.
III) చెల్లించవలసిన బాకీ మొత్తము: తేది.13-04-2024 నాటికి రూ.4,13,127/- + అన్ సర్వీస్‌డ్ వడ్డీ రూ.9,453.35 పై + వర్తించని వడ్డీ రూ.3,850.44 పై మరియు తేది.13.04.2024 నుండి వర్తించని వడ్డీ మరియు ఇతర ఛార్జీలు మొదలైనవి.
IV) డిమాండ్ నోటీసు తేది: 16-04-2024. ఎన్‌పిఏ తేది: 09-04-2024.
V) అస్తి వివరములు: షెడ్యూలు-ఏ : విశాఖపట్నం డిస్ట్రిక్ట్ రిజిస్ట్రేషన్, అనకాపల్లి సబ్ రిజిస్ట్రేషన్, అనకాపల్లి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో, సత్యనారాయణపురం ఏరియా, సర్వే నెం.360/పి & 385/పిలోని మొత్తం కలిపి 28.18 ఎకరాల విస్తీర్ణం గల భూమి.
షెడ్యూలు- బి (ఫ్లాట్) : అనకాపల్లి, సత్యనారాయణపురం PMAY(U) - వైఎస్ఆర్ జగనన్న నగర్, సర్వే నెం.360/పి లోని 441.58 చ॥గ॥ల మొత్తం బ్లాక్ ఏరియాలోని 22 చ॥గ॥లు లేదా 18.39 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా భూమి దీనిలో బిల్డింగ్ ఏరియా / నిర్మాణం 3974.14 చ॥అ॥లు లేదా 369.21 చ॥మీ॥ల విస్తీర్ణంలోని మూడవ అంతస్తు నందు 430 చ॥అ॥లు (కామన్ ఏరియాలలోని దామాషా వాటాతో సహా) విస్తీర్ణంతో గల బ్లాక్ నెం.సి3 లోని ఒక ఫ్లాట్ నెం.టిఎఫ్-6. బ్లాక్ (సి3 బ్లాక్) హద్దులు : తూర్పు : సి4, దక్షిణం: సి1, పడమర : 9 మీ॥ల రోడ్డు, ఉత్తరం : 9 మీ॥ల రోడ్డు. మూడవ అంతస్తులోని ఫ్లాట్ నెం.టిఎఫ్-6 హద్దులు : తూర్పు : కారిడార్, దక్షిణం : టిఎఫ్-5, పడమర : ఓపెన్ టు స్కై, ఉత్తరం : మెట్లు. సేల్ డీడ్ నెం.15650/2022, తేది.27.12.2022 ప్రకారం.

2 I) ఋణగ్రహీత పేరు మరియు చిరునామా : శ్రీమతి కొమ్మోజు లీలావతి, భర్త : కొమ్మోజు మన్మధరావు, ఇ.నెం.6-233/బి, గోశాల దగ్గర, ఆయిల్ మిల్ దగ్గర, అడివివరం, సింహాచలం, విశాఖపట్నం - 530028.
II) లోన్ ఖాతా మరియు అకౌంట్ నెం: టెర్మ్‌లోన్ (బరోడా హోమ్ లోన్ - PMAY) అకౌంట్ నెం.39080600016470.
III) చెల్లించవలసిన బాకీ మొత్తము: తేది.13-04-2024 నాటికి రూ.4,17,186/- + అన్ సర్వీస్‌డ్ వడ్డీ రూ.9,955/- + వర్తించని వడ్డీ రూ.4,039.32 పై మరియు తేది.13.04.2024 నుండి వర్తించని వడ్డీ మరియు ఇతర ఛార్జీలు మొదలైనవి.
IV) డిమాండ్ నోటీసు తేది: 16-04-2024. ఎన్‌పిఏ తేది: 09-04-2024.
V) అస్తి వివరములు: షెడ్యూలు-ఏ : విశాఖపట్నం డిస్ట్రిక్ట్ రిజిస్ట్రేషన్, అనకాపల్లి సబ్ రిజిస్ట్రేషన్, అనకాపల్లి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో, సత్యనారాయణపురం ఏరియా, సర్వే నెం.360/పి & 385/పిలోని మొత్తం కలిపి 28.18 ఎకరాల విస్తీర్ణం గల భూమి.
షెడ్యూలు- బి (ఫ్లాట్) : అనకాపల్లి, సత్యనారాయణపురం PMAY(U) - వైఎస్ఆర్ జగనన్న నగర్, సర్వే నెం.385/పి లోని 441.58 చ॥గ॥ల మొత్తం బ్లాక్ ఏరియాలోని 22 చ॥గ॥లు లేదా 18.39 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా భూమి దీనిలో బిల్డింగ్ ఏరియా / నిర్మాణం 3974.14 చ॥అ॥లు లేదా 369.21 చ॥మీ॥ల విస్తీర్ణంలోని రెండవ అంతస్తు నందు 430 చ॥అ॥లు (కామన్ ఏరియాలలోని దామాషా వాటాతో సహా) విస్తీర్ణంతో గల బ్లాక్ నెం.సి3 లోని ఒక ఫ్లాట్ నెం.ఎస్ఎఫ్-7. బ్లాక్ (సి3 బ్లాక్) హద్దులు : ఉత్తరం: 9 మీ॥ల రోడ్డు, దక్షిణం: సి1, తూర్పు : సి4, పడమర : 9 మీ॥ల రోడ్డు. రెండవ అంతస్తులోని ఫ్లాట్ నెం.ఎస్ఎఫ్-7 హద్దులు : ఉత్తరం : ఎస్ఎఫ్-8, దక్షిణం : మెట్లు, తూర్పు : కారిడార్, పడమర : ఓపెన్ టు స్కై. సేల్ డీడ్ నెం.6865/2022, తేది.07.06.2022 ప్రకారం.

3 I) ఋణగ్రహీత పేరు మరియు చిరునామా : శ్రీమతి షేక్ ఇమ్రానా బేగం, భర్త : షేక్ నిజాముద్దీన్, ఇ.నెం.5-1-5, లక్ష్మీదేవి పేట, రైల్వే గేట్ డౌన్, అనకాపల్లి, విశాఖపట్నం - 531001.
II) లోన్ ఖాతా మరియు అకౌంట్ నెం: టెర్మ్‌లోన్ (బరోడా హోమ్ లోన్ - PMAY) అకౌంట్ నెం.39080600016482.
III) చెల్లించవలసిన బాకీ మొత్తము: తేది.13-04-2024 నాటికి రూ.4,14,687/- + అన్ సర్వీస్‌డ్ వడ్డీ రూ.9,789/- + వర్తించని వడ్డీ రూ.3,973.53 పై మరియు తేది.13.04.2024 నుండి వర్తించని వడ్డీ మరియు ఇతర ఛార్జీలు మొదలైనవి.
IV) డిమాండ్ నోటీసు తేది: 16-04-2024. ఎన్‌పిఏ తేది: 09-04-2024.
V) అస్తి వివరములు: షెడ్యూలు-ఏ : విశాఖపట్నం డిస్ట్రిక్ట్ రిజిస్ట్రేషన్, అనకాపల్లి సబ్ రిజిస్ట్రేషన్, అనకాపల్లి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో, సత్యనారాయణపురం ఏరియా, సర్వే నెం.360/పి & 385/పిలోని మొత్తం కలిపి 28.18 ఎకరాల విస్తీర్ణం గల భూమి.
షెడ్యూలు- బి (ఫ్లాట్) : అనకాపల్లి, సత్యనారాయణపురం PMAY(U) - వైఎస్ఆర్ జగనన్న నగర్, సర్వే నెం.360/పి లోని 441.58 చ॥గ॥ల మొత్తం బ్లాక్ ఏరియాలోని 22 చ॥గ॥లు లేదా 18.39 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా భూమి దీనిలో బిల్డింగ్ ఏరియా / నిర్మాణం 3974.14 చ॥అ॥లు లేదా 369.21 చ॥మీ॥ల విస్తీర్ణంలోని క్రింది అంతస్తు నందు 430 చ॥అ॥లు (కామన్ ఏరియాలలోని దామాషా వాటాతో సహా) విస్తీర్ణంతో గల బ్లాక్ నెం.సి8 లోని ఒక ఫ్లాట్ నెం.జిఎఫ్-3. బ్లాక్ (సి8 బ్లాక్) హద్దులు : ఉత్తరం: ఓపెన్ స్పేస్, దక్షిణం: 9 మీ॥ల రోడ్డు, తూర్పు : ఇప్పుడు ఉన్న భవనములు, పడమర : 12 మీ॥ల రోడ్డు. క్రింది అంతస్తులోని ఫ్లాట్ నెం.జిఎఫ్-3 హద్దులు : ఉత్తరం : జిఎఫ్-4, దక్షిణం : మెట్లు, తూర్పు : కారిడార్, పడమర : 12 మీ॥ల రోడ్డు. సేల్ డీడ్ నెం.4696/2023, తేది.26.05.2023 ప్రకారం.

పైన చెప్పబడిన ఋణగ్రహీతలు/సహ ఋణగ్రహీతలు/హామీదార్లు బ్యాంక్ ఆఫ్ బరోడా, అనకాపల్లి బ్రాంచ్, అనకాపల్లి, విశాఖపట్నం. వారి నుండి ఋణం పొంది ఉన్నారు. సదరు ఋణమునకు పైన పేర్కొన్న అస్తిని హామీగా ఇచ్చియున్నారు. ఋణము యొక్క నియమ నిబంధనలననుసరించి సకాలంలో చెల్లించకపోవుటచే సదరు ఖాతాను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి నియమనిబంధనల ప్రకారము నిరర్థక ఖాతాగా పరిగణింపబడినది. బ్యాంకు వారు రిజిష్టర్ పోస్టుద్వారా పంపించిన డిమాండు నోటీసు తిరిగి వచ్చినందున/ సదరు నోటీసుకు సంబంధించిన తిరుగు రశీదులు/ ఋణగ్రహీత/హామీదారు సంతకములు సరిగా లేనందున పత్రికా మూలకముగా మీకు మరల నోటీసు జారీ చేయడమగుచున్నది. కావున సదరు ఋణగ్రహీత / సహ ఋణగ్రహీత / హామీదార్లు పైన పేర్కొన్న మొత్తములను ఇప్పటి నుండి 60 రోజులలోగా, వడ్డీ మరియు ఇతర ఖర్చులతో సహా చెల్లించవలసినదిగా కోరడమైనది. లేని పక్షంలో పైన పేర్కొన్న చట్టము ప్రకారము బ్యాంకు బకాయిని రాబట్టుకొను నిమిత్తం తదుపరి చర్యలు గైకొనుట దిగువ సంతకందారునికి అనివార్యమవుతుంది.

తేది : 15-05-2024
ప్రదేశం : అనకాపల్లి

సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
బ్యాంక్ ఆఫ్ బరోడా

## కష్టించి పనిచేసిన వారందరికీ ధన్యవాదాలు



మునగపాక, మే 15, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో యలమంచిలి అసెంబ్లీ వైసీపీ అభ్యర్థిగా పోటీలో నిలిచిన తనకు పోలింగ్ ముగిసేవరకు వెన్నంటే ఉండి మీలో ఒక్కడిగా కుటుంబ సభ్యుడిగా భావించి వైసీపీ విజయమే లక్ష్యంగా పనిచేసిన వారందరికీ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఉప్పలపాటి రమణ మూర్తి రాజు (కన్నబాబు రాజు) ధన్యవాదాలు తెలిపారు. అలాగే మండల పార్టీ అధ్యక్షులు, జడ్పిటిసిలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, నియోజకవర్గ ప్రజల అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

## విజయ దుందుభి మ్రోగించనున్న వైఎస్సార్సీపీ


అనకాపల్లి, మే 15, ప్రభాతవార్త



జరిగిన ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ 123అసెంబ్లీ, 21పార్లమెంటు స్థానాల్లో విజయ దుందుభి మ్రోగించనున్నదని, మరల జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా విశాఖలో ప్రమాణస్వీకారం చేయడం ఖాయమని వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సూరిశెట్టి రమణ అప్పారావు అన్నారు. స్థానిక రింగ్ రోడ్డులో వున్న పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ గత ఎన్నికల్లో చాలామంది ఓటర్లు తమ ఓటు కోసం సరియైన అవగాహన లేక పోలింగ్ స్టేషన్‌ల చుట్టూ తిరిగే వారని, కాని ఈసారి సచివాలయ సిబ్బంది పుణ్యమా అని ప్రతి ఒక్కరికి ఓటరు స్లిప్ లు అందాయని, వారి సేవలతో ఓటు హక్కు వినియోగించు కున్నారని అన్నారు. తెల్లవారక ముందే ఇంటి తలుపు తట్టి పెన్షన్లు అందుకుంటున్న ప్రతి పెన్షన్ దారు, ఉదయం ఆరు గంటలకే పోలింగ్ స్టేషన్‌లకు వచ్చి, ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి జగన్మోహన్‌రెడ్డి ఋణం తీర్చుకున్నార న్నారు. ముఖ్యంగా తమ పిల్లల భవిష్యత్తును తీర్చి దిద్దిచున్న జగన్‌మోహన్ రెడ్డి గెలుపు కోసం ప్రతి మహిళ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారన్నారు. ఆదిపత్యంతో స్థానిక అధికార నాయకుల మధ్య కొంత ఇబ్బందులు వచ్చిన, ప్రజలు అవేమి పట్టించుకోకుండా, సంక్షేమ పథకాలు అందుకున్న ప్రతి కుటుంబం జగన్‌కే ఓటు వేశారని, మరల జగన్మోహన్రెడ్డి ముఖ్యమంత్రి కావడం ఖాయమని రమణ అప్పారావు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏడువాకల నారాయణరావు, రాపేటి మహాలక్ష్మి నాయుడు, పి.కృష్ణపరమాత్మ, సత్యన్నారాయణ మాష్టారు, బుజ్జి పాల్గొన్నారు.

## మీరు చూపిన అభిమానం నన్ను కదిలించింది

### జిల్లా ప్రజల రుణం తీర్చుకుంటా : సీఎం రమేష్ భావోద్వేగం



అనకాపల్లి, మే 15, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా ప్రజలు చూపించిన అభిమానం నన్ను కదిలించిందని, జిల్లా ప్రజల రుణం తీర్చుకుంటానని కూటమి ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్ భావోద్వేగంతో అన్నారు. బుధవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ తాను అనకాపల్లి పార్లమెంట్ అభ్యర్థిగా అధిష్టానంతో ప్రకటించబడి, అనకాపల్లి వచ్చినప్పటి నుంచి ఇక్కడి బీజేపీ నాయకులు కార్యకర్తలే కాకుండా, కూటమి పార్టీలైన టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు కూడా తనపట్ల చూపించిన అభిమానం మరచిపోలేనిదని అన్నారు. తన విజయాన్నీ కోరుతూ రాత్రీ, పగలూ తేడా లేకుండా కష్ట పడి పనిచేసిన ప్రతీ ఒక్కరికీ పేరు పేరు నా కృతజ్ఞతలు తెలిపారు. అనకాపల్లి పార్లమెంట్ పరిధిలో గల 7 శాసనసభ నియోజకవర్గాలలో ఉన్న కూటమి నాయకులు, కార్యకర్తలు కూడా తనతో బాటు, ఆయా శాసనసభ ఉమ్మడి కూటమి అభ్యర్థుల విజయానికి అహోరాత్రులూ శ్రమించారని కొనియాడారు. అలాగే తనతో బాటు కూటమి అభ్యర్థుల విజయానికి కష్టించి పనిచేసిన మేధావులు, డాక్టర్లు, లాయర్లు, వివిధ సంఘాలు, అసోసియేషన్‌లు, శ్రేయోభిలాషులు అందరికీ పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు. అభిమానం చూపిన ప్రజలకు ఋణపడి ఉంటానని, ముఖ్యంగా అనకాపల్లి వచినప్పటినుంచి, ప్రచారంలో ఎక్కడికి వెళ్లినా ప్రజలు తనను తమ ఇంట్లో మనిషిలా ఆదరించారని, వారందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని పేర్కొన్నారు. అదే అభిమానాన్ని పోలింగ్ ప్రక్రియ వరకూ చూపించారని తాను విజయం సాధించిన తరువాత అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేసి ప్రజల ఋణం తీర్చుకుంటానని అన్నారు. మీడియా సైతం.. ప్రారంభం నుంచి పోలింగ్ వరకూ తన ఎన్నికల ప్రచార కార్యక్రమాలను అద్భుతంగా కవర్ చేసిన ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు కూడా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని సీఎం రమేష్ తెలిపారు.

## సబ్ జైల్‌లో ఘనంగా పదవీ విరమణ వీడ్కోలు అభినందన

అనకాపల్లి, మే 15, ప్రభాతవార్త



స్థానిక సబ్ జైల్‌లో జిల్లా ఉపకారాగారముల శాఖ అధికారి బి.కృష్ణారావు పదవీ విరమణ వీడ్కోలు కార్యక్రమం బుధవారం ఘనంగా జరిగింది. సబ్ జైల్ పర్యవేక్షణాధికారి వై.ఎన్.గణేశ్ రెడ్డి చేతుల మీదుగా కృష్ణా రావుకి దుశ్శాలువా, పూలమాల వేసి జ్ఞాపికను అందజేసి సత్కరించారు. అనంతరం సబ్ జైల్ సిబ్బంది కూడా ఆయనకు శాలువా కప్పి, పూలమాల వేసి పూల బోకేలతో, మెమొంటోను అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సబ్ జైల్ పర్యవేక్షణాధికారి గణేష్ రెడ్డి మాట్లాడుతూ ఈ నెలలో పదవీ విరమణ చేస్తున్న కృష్ణారావు గత 31 ఏళ్లుగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వివిధ జైళ్లలో వివిధ హొదాలలో పనిచేసి ఏ విధమైన రిమా ర్కులు లేకుండా తను పని చేసిన కాలంలో జైళ్ల శాఖలో అనేక సంస్కరణ, సంక్షేమ కార్యక్రమాలు చేప ట్టారని అన్నారు. జైళ్లలో ఖైదీల పరివర్తన సంస్కరణల కోసం విశేష కృషి చేసి ఉన్నతాధికారుల మన్న నలు అందుకుని ఉత్తమ అధికారిగా మంచి పేరును సంపాదించుకున్న మంచి మనసున్న గొప్ప వ్యక్తని అన్నారు. ఈ కార్యక్రమ కన్వీనర్ సిద్ధార్థ సోషల్ సర్వీస్ అండ్ కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షులు బల్లా నాగభూషణం మాట్లాడుతూ జైళ్లలో ఖైదీల మధ్యనే ఉంటూ తమ వృత్తిలో భాగంగా ఖైదీల పరి వర్తన సంస్కరణల కోసం కృషి చేశారని అన్నారు. జిల్లా సబ్ జైల్స్ శాఖ అధికారిగా గత గత ఐదేళ్లుగా పని చేస్తూ జైళ్ల శాఖ అధికారులు, సిబ్బంది మన్ననలు అందుకొన్నారని కొనియాడారు. బి.కృష్ణారావు మాట్లా డుతూ ఇంత ఘనంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించి ఘన సన్మానం ఏర్పాటు చేసిన జైల్ అధికారి గణేష్ రెడ్డికి జైల్‌సిబ్బందికి కృతజ్ఞతలని అన్నారు.కార్యక్రమంలో జైలు సిబ్బంది, రిమాండ్ ఖైదీలు పాల్గొన్నారు.

## నేతల రాజకీయ భవిష్యత్తు నిర్ణయించే ఈవీఎంలు లెక్కలు తేలేది జూన్ 4న

### ఎవరికివారు గెలుపుపై ధీమా -ప్రజల నాడి ఎటువైపు -అధిక శాతంలో ఓటు హక్కును వినియోగించుకున్న యువత, మహిళలు



యలమంచిలి, మే 15, ప్రభాతవార్త

యలమంచిలి నియోజకవర్గంలోని జరిగిన ఎన్నికల్లో ఓటింగ్ శాతం అధికంగా నమోదయింది సుమారు 85% ఓటింగ్ నమోదు కావడంతో ప్రధాన పక్షాలు గెలుపుపై ధీమాగా ఉన్నాయి. యలమంచిలి నియోజకవర్గంలోని యలమంచిలి, రాంబిల్లి, అచ్యుతాపురం, మునగపాక, మండలాల్లో ఓట్ల శాతం సుమారు 85శాతం నమోదయింది. యలమంచిలి రూరల్ మండలంలో అత్యధికంగా ఓట్లు శాతం నమోదవడంతో ప్రధాన పక్షాలైన వైఎస్‌ఆర్సిపి, కూటమి (జనసేన తెలుగుదేశం, బీజేపీ) అభ్యర్థులు విజయం తమనే వరిస్తుందంటూ ధీమా వ్యక్తం చేస్తున్నారు. మరి జూన్ 4వ తారీఖు వరకు ఫలితాలు కోసం ఎదురు చూడవలసిన పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా మున్సిపాలిటీ పరిధి గ్రామీణ పరిధిలో ఓటింగ్ శాతం అధికంగా పెరగడంతో ఈసారి పెరిగిన ఓట్ల శాతం ఎవరికి అదృష్టం కలిసి వస్తుందని వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది. రాజకీయ పక్షాలు గెలుపు తమదే అంటే తమదే అంటే దిమా వ్యక్తం చేస్తున్నారు. భారీగా యువత తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మహిళలు ఎండను సైతం లెక్కచేయ కుండా క్యూలైన్లో నుంచి తమ ఓటు హక్కును వినియోగించుకోవడం విశేషం. ఇప్పటికే పందెం రాయుళ్లు తమ నేత ఎన్నికల్లో గెలుస్తారంటూ పందాలకు దిగుతున్నారు. ఈ దఫా ఎన్నికల్లో అభ్యర్థుల మెజార్టీ పైనే పందెం రాయుళ్లు పందాలకు మొగ్గు చూపుతున్నారు.

## పశువులకు వ్యాక్సిన్ తప్పనిసరి వేయించుకోవాలి

### పశుసంవర్ధక శాఖ వైద్య అధికారి రాజశ్రీ

డుంబ్రిగుడ రూరల్, మే 15, ప్రభాతవార్త



పశువులకు బి క్యూ యాక్షన్ తప్పనిసరిగా గిరిజన రైతులు వేయించుకోవాలని సుస్వార్థక శాఖ వైద్య అధికారి రాజశ్రీ అన్నారు. మండలంలోని అరుకు సంత బయలు, కురిడి పంచాయితీ జంగిడి వలస, కురిడి, నారింజ వలస, నేరడివలస గ్రామంలో బుధవారం ఉన్న పశువులకు వైద్య శిబిరం ఏర్పాటు చేసి బి క్యు వ్యాక్సిన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. 380 పశువులకు ఈ వ్యాక్సిన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఉన్న పశువులకు వ్యాధులు సోకకుండా ఉండేందుకు ప్రతి రైతు కూడా ఈ వ్యాక్సినేషన్ వేయించుకునేలా దృష్టి సారించాలని హామీ అన్నారు. ప్రతి గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి పశువులకు తప్పనిసరిగా వ్యాక్షన్ వేసుకోవాలని ఆమె సూచించారు. మూగజీవులకు ఎటువంటి వ్యాధులు సోకిన సిబ్బందిని సంప్రదించి మందులను తీసుకుని వ్యాధులు రాకుండా జాగ్రత్త పడాలని అని అన్నారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ సిబ్బంది త్రినాధరావు, సంజీవ్, రమేష్, లోకేష్, అనంతరావు, అప్పారావు, జయరాజు, జానకి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

డుంబ్రిగుడ, మే 15, ప్రభాతవార్త

మండలంలోని అరకు పాడేరు జాతీయ రహదారి సమీపంలో పంతల చింత వద్దు బైక్ ప్రమాదం జరిగింది. బుధవారం ఉపాధి పనులకు వెళ్లి వస్తుండగా విజయనగరం నుంచి ఇద్దరు పర్యాటక ప్రాంతం చాపరాయి తిలకించినందుకు వస్తుండగా కూలీలను తప్పించబోయి అదుపుతప్పి మలుపు వద్ద ప్రమాదానికి గురైంది దీంతో బైక్ ప్రయాణం వ్యక్తికి గాయాలయింది. స్థానికుల సాయంతో అరకులో ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఎవరికి ఎటువంటి ప్రాణాపాయం ప్రమాదం లేకపోవడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.

## కరాసా తదితర ప్రాంతాల్లో రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం

మాధవధార, మే 15, ప్రభాతవార్త

ఈ నెల 17న శుక్రవారం నిర్వహణ పనుల కోసం 2కెవి కరస ఫీడర్, 11కెవి తెన్నేటి నగర్ ఫీడర్‌లో మరమ్మత్తు పనులు నిర్వహిస్తున్నందున 8గం.ల నుండి 12గం.ల వరకు 11కెవి కరాసా ఫీడర్, పాత కరాసా, కొత్త కరస, 11కెవి తెన్నేటి నగర్ ఫీడర్స్, కనక దుర్గా ఫంక్షన్ హాల్ జంక్షన్, మాధవధార, గాయత్రీ విద్యా మందిర్ రోడ్, జనతా గ్యారేజ్ జంక్షన్, గ్యాస్ గోడౌన్ జంక్షన్, తెన్నేటి నగర్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఏపిఈపిడిసిఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి.కె.నాయుడు తెలిపారు.

## దోమల నివారణ పిచికారి తప్పనిసరి

ముంచంగిపుట్టు, మే 15, ప్రభాతవార్త



ఇళ్ల లోపల బయట దోమల నివారణ పిచికారి తప్పనిసరిగా చేయించుకోవాలని కిలగాడ వైద్యాధికారి రమేష్ అన్నారు. మండలంలో గల కించాయిపుట్టు పంచాయితీ దారపల్లి గ్రామంలో మొదట విడత మలేరియా దోమల నివారణ మందు పిచికారీలో భాగంగా బుధవారం వైద్యాధికారి రమేష్ పర్యవేక్షణలో ఇళ్ల లోపల, బయట పిచికారి చేయించారు. అనంతరం దోమల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి రమేష్ మాట్లాడుతూ మండలంలో మొదటి విడతలో లబ్బూరు, కిలగాడ పీహెచ్‌సీ పరిధిలోని 128 గిరిజన గ్రామాలకు ముందస్తుగా గుర్తించిన దోమల నివారణ పిచికారి పిచికారి చేస్తామన్నారు. ఇప్పటికై 50 గ్రామాల్లో పిచికారి పూర్తి చేయడం జరిగిందని, గిరిజనులంతా వైద్య సిబ్బందికి సహకరించి, ఇళ్ల లోపల ఖచ్చితంగా పిచికారీ చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుభాష్ చంద్ర, మండల మలేరియా సబ్ యూనిట్ అధికారి టి.నాగేశ్వరరావు, ఎంపీహెచ్ఈవో కె.సుబ్రహ్మణ్యం, హెల్త్ అసిస్టెంట్ అశోక్, ఆశా కర్యా కర్తలు, వార్డు మెంబర్లు, వాలంటీర్లు పాల్గొన్నారు.

## పీచు పరిశ్రమలో అగ్ని ప్రమాదం

### విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల అగ్నికి ఆహుతి అయిన కొబ్బరి పీచు, మిషనరి -మంటలను అదుపు చేసిన అగ్నిమాపక సిబ్బంది -పన్నెండు లక్షల ఆస్తి నష్టం అంచనా

ఎస్.రాయవరం, మే 15, ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా ఎస్.రాయవరం మండలం కోరుప్రోలు గ్రామంలో గల వీర వెంకట సత్యనారాయణ ఫైబర్స్ కొబ్బరి పీచు పరిశ్రమలో అగ్ని ప్రమాదం జరిగింది. బుధవారం మధ్యాహ్నం సుమారు 2గం.ల సమ యంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల ప్రమాదం జరిగినట్లు తెలుస్తుంది. ఈ ప్రమాదంలో కొబ్బరి పీచుతో సహా కన్వేయర్ బెల్ట్, ఇతర మిషనరీ సామాగ్రి మొత్తం అగ్నికి ఆహుతయ్యింది. సమాచారం అందించిన వెంటనే నక్కపల్లి అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపుచేశారు. ఈ ప్రమాదం కారణంగా సుమారు రూ.12లక్షల ఆస్తినష్టం జరిగినట్లు అంచనా వేస్తున్నామని యజమాని ప్రత్తిపాటి సత్యనారాయణ తెలిపారు.

## విద్యుత్ షాక్‌తో ఆవులు మృతి



ముంచంగిపుట్టు, మే 15, ప్రభాతవార్త

మండలంలో గల కుమడ పంచాయితీ సిరిమెట్ట గ్రామ సమీపంలో తెగపడి ఉన్న విద్యుత్ వైర్లు అంటుకొని రెండు ఆవులు విద్యుత్ షాక్‌తో మృతి చెందాయి. సిర్లిమెట్ట గ్రామానికి చెందిన వంతాల ముపునా, కిల్లో రాందాసులు ఆవులు బుధవారం ఉదయం ఆవుల శాల నుంచి మేత కోసం వదిలారు. ఆవులు రెండు కొండ ప్రాంతం వైపు వెళుతుండగా రాత్రి ఈదురు గాలులకు తెగిపడి ఉన్న విద్యుత్ వైర్లను అంటుకున్నాయి. దీంతో విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే ప్రాణాలు విడిచాయి. ఆవులు మృతి చెందిన ప్రదేశం నుంచి మంటలు వస్తుండడంతో దీనిని గమనించిన సిర్లిమెట్ట గ్రామస్తులు విద్యుత్ శాఖ అధికారులకు ఫోన్‌లో సమాచారం అందించి విద్యుత్‌ను నిలుపుదల చేశారు. వారం రోజుల క్రితమే ఒక్కొక్క ఆవును రూ.30వేల చొప్పున కొన్నామని, ఇప్పుడు అవి ప్రమాదంలో మృతి చెందడంతో ఆర్థికంగా నష్టపోయామని ప్రభుత్వ అధికారులు ఆదుకోవాలని బాధిత రైతులు రాందాసు, ముపునాలు కోరారు.

## మేము గెలుస్తాం: మత్స్యకార నాయకులు..





నక్కపల్లి, మే 15, ప్రభాతవార్త



పాయకరావుపేట అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన కంబాల జోగులు, ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసిన బూడి ముత్యాల నాయుడు విజయం ఖాయమని మత్స్యకారు గ్రామాల నాయకులు అభిప్రాయం వ్యక్తం చేశారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేసిన సంక్షేమ కార్యక్రమాలను దృష్టిలో ఉంచుకొని పెద్ద ఎత్తున వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేశారని అభిప్రాయం వ్యక్తం చేశారు. జడ్పిటిసి సభ్యురాలు గోసల కాసులమ్మ, మత్స్యకారు నాయకులు ఎరుపల్లి నగేష్, మైలపల్లి అప్పలరాజు తదితరులు స్థానికులు మాట్లాడారు. పాయకరావుపేట నియోజకవర్గంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడంతోపాటు రాష్ట్రంలో అధికారంలోకి రాబోతున్నామని రానున్న కాలం మరింత అభివృద్ధి జరుగుతుందని అన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

నక్కపల్లి, మే 15, ప్రభాతవార్త

మండలంలోని వెదుళ్ళ పాలెం జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందాడు. ఒడిశాలోని పరదీప్‌కు చెందిన గవ్వల తాతయ్య(29), రాజయ్యపేటలో బంధువుల ఇంటికి వచ్చాడు.13 వా తేదీ రాత్రి వెదుళ్లపాలెం నక్కపల్లి నుంచి తుని వెళ్లే మార్గంలో గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలయ్యాయి. నక్కపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స చేసిన అనంతరం పరిస్థితి విషమించడంతో విశాఖపట్నం కెజిహెచ్‌కు తరలించగా అక్కడ చికిత్స పొందు మృతి చెందినట్లు హెచ్‌సి శ్రీను తెలిపారు. కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నారు.

## వంగలపూడి అనితను మర్యాద పూర్వకంగా కలిసిన వరహాలు



పాయకరావుపేట, మే 15, ప్రభాతవార్త

జనసేన ప్రధాన కార్యదర్శి కొణిదెల నాగబాబు సమక్షంలో జనసేన పార్టీలో చేరిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అక్కిరెడ్డి వరహాలు బుధవారం ఉదయం పాయకరావుపేట కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వంగలపూడి అనిత ను మర్యాద పూర్వకంగా కలిశారు. పాయకరావుపేట జనసేన సీనియర్ నాయకులు, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ తోట నగేష్ ఆధ్వర్యంలో నాగబాబు సమక్షంలో జనసేన కండువా వేసుకున్న మరుసటి రోజు నుండి కూటమి విజయానికి మా వంతు కృషి చేస్తానని నాగబాబుకు మాట ఇచ్చిన నాటినుండి కూటమి గెలుపు కోసం అహర్నిశలు కృషి చేయడం జరిగిందని మీ గెలుపు ఖాయమని అక్కిరెడ్డి వరహాలు వంగలపూడి అనితకు తెలిపారు. కాసేపు పాయకరావుపేట నియోజకవర్గ ఓటర్ల పరిస్థితి గురించి అనిత అడిగి తెలుసుకున్నారు. అలాగే ఆయా గ్రామాల్లో నాయకులు, కార్యకర్తల అభిప్రాయాలు ఎలా ఉన్నాయి ఏంటి అనే అంశాలపై చర్చించుకున్నారు. ప్రభుత్వం ఏర్పాటు అయిన తరువాత పాయకరావుపేట నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని ఆమె అన్నారు.

## చిన్నదొడ్డిగల్లు గ్రంథాలయంలో వేసవి శిబిరం

నక్కపల్లి, మే 15, ప్రభాతవార్త



వేసవి సెలవుల్లో విద్యార్థులు గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలని గ్రంథాలయాధికారి కె.జనార్ధన్ కోరారు. నక్కపల్లి మండలంలోని చినదొడ్డిగల్లు శాఖ గ్రంథాలయంలో బుధవారం పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు వేసవి శిక్షణ శిబిరం నిర్వహణ కార్యక్రమాన్ని నిర్వహించారు. వేసవి శిబిరం ఈ నెల 15 నుంచి జూన్ 7వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు జనార్ధన్ తెలిపారు. ఈ శిబిరంలో విద్యార్థులతో పుస్తకాలు చదివించడం, కథలు చెప్పడం జరిగింది. ముగింపు రోజున విద్యార్థులకు బహుమతులు అందజేస్తామన్నారు. విద్యార్థులు ఈ శిబిరాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## అనితమ్మను కలిసిన బుచ్చిరాజుపేట గ్రామస్తులు..



నక్కపల్లి, మే 15, ప్రభాతవార్త

పాయకరావుపేట అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసిన వంగలపూడి అనితను మండలంలోని బుచ్చి రాజుపేట గ్రామానికి చెందిన సర్పంచ్ కాళ్ల శ్రీను ఆధ్వర్యంలో ఆ గ్రామస్తులు మర్యాద పూర్వకంగా కలిసి విజయం మనదేనని ఆమెకు తెలిపారు. కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు అనిత వారికి చెప్పారు.

## హాకీ విద్యార్థులకు పాలు పంపిణీ..

నక్కపల్లి, మే 15, ప్రభాతవార్త



నక్కపల్లి హాకీ క్లబ్ క్రీడాకారులకు తన కుమారుడు జన్మదిన సందర్భంగా నక్కపల్లి వార్డు సభ్యులు కొలనాటి నానాజీ పాలు, బ్రెడ్స్ పంపిణీ చేశారు. బలిరెడ్డి సత్యవతి హాకీ క్లబ్ మరింతగా విజయం సాధించాలని నానాజీ విద్యార్థులకు ప్రోత్సహించారు.

## పార్టీ శ్రేణులకు కృతజ్ఞతలు

### ఎన్నికల్లో పార్టీ కోసం ఎంతో శ్రమించారు -ప్రజలు, కార్యకర్తల అండతో అధికారం తథ్యం -గెలుపుపై ధీమా వ్యక్తం చేసిన కంబాల

ఎస్.రాయవరం, మే 15, ప్రభాతవార్త



సార్వత్రిక ఎన్నికలు సందర్భంగా సహకరించిన పార్టీ నాయకులకు కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని పాయకరావుపేట నియోజకవర్గ వైకాపా అభ్యర్థి కంబాల జోగులు అన్నారు. బుధవారం నాడు అడ్డురోడ్డులో గల తన క్యాంపు కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ వైకాపా అధినేత వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో రాజాం నుండి పాయకరావుపేట నియోజకవర్గంలో అడుగుపెట్టానని ఆ క్షణం నుండి ఎన్నికలు పూర్తయ్యేవరకు అడుగడుగునా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, వెన్నంటే ఉండి సహకరించారని, జగనన్న చరిష్మా,పార్టీ సమిష్టి కృషి వల్లే నియోజకవర్గ ప్రజల ఆదరణ, అభిమానం చూరగొన్నామని, అభివృద్ధి, సంక్షేమ పథకాలు మరలా వైకాపా ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకువస్తుందని ఆశాభావం వ్యక్తం చేసారు.ఓటింగ్ పర్సంటెజీ పెరగడానికి కారణం ప్రజలకు జగనన్న మీద ప్రభుత్వం మీద ఉన్న నమ్మకానికి నిదర్శనమని, పాయకరావుపేట నియోజకవర్గంలో మెజార్టీతో గెలుస్తున్నామని దీనికి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నానని, కష్టపడి సహకరించిన ప్రతీ ఒక్కరి వృద్ధికి తనవంతు సహాయ సహకారాలు అందజేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నక్కపల్లి పార్టీ సీనియర్ నాయకులు వీసం రామకృష్ణ, నక్కపల్లి వైకాపా పార్టీ మండల అధ్యక్షులు శీరం నరసింహామూర్తి, తిమ్మాపురం సర్పంచ్ కర్రి సత్యన్నారాయణ, పార్టీ సీనియర్ నాయకులు శ్రీపతిరాజు, అల్లాడ నాగరాజు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## అరకు అసెంబ్లీ నియోజకవర్గంలో 71.12శాతం పోలింగ్ నమోదు

### రిటర్నింగ్ అధికారి, ఐటిడిఏ పిఓ వి.అభిషేక్ వెల్లడి



అరకులోయ, మే 15, ప్రభాతవార్త


అరకు అసెంబ్లీ నియోజక వర్గం పరిధిలో 71.12శాతం పోలింగ్ నమోదయ్యిందని అరకు వ్యాలీ అసెంబ్లీ నియోజక వర్గం రిటర్నింగ్ అధికారి ఐటిడిఏ పి.ఓ వి.అభిషేక్ బుధవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. నియోజక వర్గం పరిధిలో ఉన్న ఆరు మండలాలలో డుంబ్రిగుడ 48 పోలింగ్ కేంద్రాలలో 38 536 మంది ఓటర్లలో 29406 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారని అత్యధికంగా 76.31 శాతం పోలింగ్ శాతం నమోదయ్యిందన్నారు. పెదబయలు మండలంలో 42,863 మంది ఓటర్లకు 27729 మంది ఓటు వేయగా అత్యల్పంగా 64.69 శాతం నమోదయ్యిందని పేర్కొన్నారు. ముంచంగిపుట్టు మండలంలో 38,486 మంది ఓటర్లలో 26,550 మంది ఓటు వేశారని 68.99 శాతం ఓట్లు పోలయ్యాయని చెప్పారు. హుకుంపేట మండలం 45,380 ఓటర్లలో 32,971 మంది ఓటు వేయగా 72.66 శాతం నమోదయ్యిందని తెలిపారు. అరకులోయ మండలంలో 42,494 మంది ఓటర్లలో 31,916 మంది తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోగా 75.11 శాతం, అనంతగిరి మండలంలో37,730 మంది ఓటర్లకు 26,016 మంది ఓటు వేసారని 68.95 శాతం నమోదయ్యిందని అన్నారు. నియోజక వర్గంలో 2,45, 469 మంది ఓటర్లలో 1,74,588 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారని చెప్పారు.

### అధికారులకు ఎన్నికల సిబ్బందికి అభినందనలు...

సార్వత్రిక ఎన్నికలను విజయవంతం చేసిన అధికారులకు, సిబ్బందికి రిటర్నింగ్ అధికారి అభినందనలు తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో నిరంతరం నామినేషన్ల స్వీకరణ నుండి పోలింగ్ నిర్వహణ వరకు తోడుగా ఉండి ఎన్నికల విజయవంతానికి సహాయ సహకారాలు అందించారని చెప్పారు. ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి ఎం.వేంకటేశ్వరరావు, అరకువ్యాలీ తహశీల్దారులు సుధాకర్, సోమేశ్వరరావు, అనంతగిరి, డుంబ్రిగుడ, హుకుంపేట, పెదబయలు, ముంచంగిపుట్టు తహశీల్దారులు, డిప్యూటీ తహశీల్దారులు, రెవెన్యూ సిబ్బంది, ఐటిడిఏ సిబ్బంది, పోలింగ్ అధికారులకు, సిబ్బందికి శుభాకాంక్షలు, ఎటువంటి అవాంఛనీయ సంఘనలు జరగకుండా తగిన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసిన పోలీసు అధికారులకు, సిబ్బందికి అభినందనలు తెలిపారు.

## భీమిలి నియోజకవర్గం పీఠం ఎవరిది?..

భీమునిపట్నం, మే 15, ప్రభాతవార్త






భీమిలి నియోజకవర్గంలో ఒకవైపు టీడీపీ అభ్యర్థి గంటా శ్రీనివాసరావు మరోవైపు వైఎస్ఆర్‌సిపి అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాస రావు ఇద్దరు ఇద్దరూ ఓటమి తెలియనటువంటి అభ్యర్థులే ఇటువంటి శ్రీనివాసులు ఇద్దరూ భీమిలిలో పోటీ చేసి ప్రచారాలలో కూడా ఎక్కడ రాజీ పడకుండా ఒకరిని మించి ఇంకొకరు మండుటెండలో ప్రచారాలు చేశారు. అలాగే మే 13న జరిగిన ఎలక్షన్లలో నాయకులు కార్యకర్తలు కూడా ఎక్కడ తగ్గకుండా పనిచేశారు ఇప్పుడు భీమిలి ఎవరు విజయం సాధిస్తారో అని నియోజకవర్గపు ప్రజలంతా ఎదురుచూపులు చూస్తున్నారు.

## కూటమి అభ్యర్థి పల్లాదే విజయం : గాజువాక బీజేపీ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు

గాజువాక, మే15, ప్రభాతవార్త



గాజువాక జనసేన, బీజేపీ, తెదేపా కూటమి అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు, విశాఖ పార్లమెంట్ అభ్యర్థి శ్రీభరత్‌ల విజయం తథ్యం అని గాజువాక బీజేపీ కన్వినర్ కర్ణంరెడ్డి నరసింగరావు స్పష్టం చేశారు. గాజువాక పంతులు గారి మేడ బీజేపీ కార్యాలయంలో బుధవారం ఎన్నికల సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా గాజువాక బీజేపీ కన్వీనర్ కర్ణంరెడ్డి నరసింగరావు మాట్లాడుతూ ఇరవై వార్డుల్లో 302 బూతుల్లో కూటమి ఎంపి, ఎమ్.ఎల్ఏ అభ్యర్ది శ్రీభరత్, పల్లా శ్రీనివాసరావుకి ఏజెంట్లుగా 152 మంది మద్దతుగా బయట 375 మంది బీజేపీ తరపున పని చేసినట్లు తెలిపారు. కేంద్రంలో ప్రధాని మోదీ రాష్ట్రంలో బీజేపీ, జనసేన, టీడీపీ కూటమి ప్రభుత్వం రావడం ఖాయమని అన్నారు. బీజేపీ తరపున నిస్వార్థంగా నిజాయితీగా పని చేసిన ప్రతి నాయకునికి కార్యకర్తలకు అభినందనలు తెలిపారు. సమావేశంలో కో-కన్వీనర్ సోంబాబు, గూటూరు శంకరరావు, ముసలయ్య, కట్టా పద్మ, ములకలపల్లి ప్రకాష్, గరికిన పైడిరాజు, నాగేశ్వరరావు, పేర్ల అప్పారావు, సోమశేఖర్, వెంకట్రావు, గీతాసింగ్, గురప్ప, ఇందల అప్పారావు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన గ్రామాల్లో దాహం కేకలు

రామభద్రపురం, మే 15, ప్రభాతవార్త

మండలంలోని రావివలస పంచాయతీ పెద్దశాలగం, ఆర్.చింతలవలస గిరిజన గ్రామాల్లో దాహం కేకలతో గిరిజనులు అల్లాడిపోతున్నారు. గ్రామీణ గిరిజన ప్రజలు ఈ వేసవి తాపానికి తట్టుకోలేక ఇక్కట్లు పడుతున్నారు. గిరిజనులకు రక్షిత మంచినీటి పథకం అమలు చేయకపోవడంతో తాగునీటి సమస్యను ఎదుర్కొంటున్నామని బోయిన అప్పయ్య అనే గిరిజనుడు వాపోయాడు. ఒక బోరు ఉండటంతో ప్రజలు దాహార్తిని తీర్చలేక పోతుందని అధికారులు స్పందించి గిరిజనులకు తాగునీటి సమస్య పరిష్కరించాలని కోరారు. ప్రజాప్రతినిధులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ఫలితం శూన్యం. కనీసం అధికారులైన మా గోడు విని గిరిజనులందరికీ తాగునీటి సమస్యను తీర్చాలని వారు కోరుతున్నారు.

## స్ట్రాంగ్ రూంల వద్ద భద్రతా ఏర్పాట్లు తనిఖీ

పార్వతీపురం, మే 15, ప్రభాతవార్త



ఉద్యాన కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద భద్రతా ఏర్పాట్లను జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి నిశాంత్‌కుమార్, ఎస్పీ విక్రాంత్ పాటి బుధవారం తనిఖీ చేశారు. స్ట్రాంగ్ రూమ్‌లకు కల్పించిన మూడెంచల భద్రత, బందోబస్తు పరిశీలించారు. మొదటి స్థాయిలో స్థానిక పోలీలు, రెండస్థాయిలో రాష్ట్ర సాయుధ బలగాలు, మూడస్థాయిలో కేంద్ర సాయుధ బలగాల పహారా ఏర్పాటు చేశారు. రేయింబవళ్లు పహారాతో పాటు సిసి కెమెరాలు ఏర్పాటు చేశారు. అప్రమత్తంగా ఉండాలని భద్రతా అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్.ఎస్.శోబిక, పార్వతీపురం ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి సి.విష్ణుచరణ్, ఎన్డీసీ వి.సూర్యనారాయణ అదనపు ఎస్పీ డాక్టర్ ఒ దిలీప్‌కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## 2019 ఫలితాలు పునరావృతం :చిన్నశ్రీను

విజయనగరం, మే 15, ప్రభాతవార్త ప్రతినిధి




రాష్ట్రంలోను, ఉమ్మడి విజయనగరం జిల్లాలో 2019 ఫలితాలు పునరావృతం అవుతాయని జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు (చిన్నశ్రీను) అన్నారు. బుధవారం మధ్యాహ్నం తన స్వగృహంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు పెద్ద ఎత్తున, స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకున్నారన్నారు. ఉమ్మడి విజయనగరం జిల్లా వ్యాప్తంగా ప్రశాంతంగా ఎన్నికలు జరగడం ఆనందంగా ఉందన్నారు. అధికార యంత్రాంగం సమర్థవంతంగా పనిచేశారన్నారు. నాయకులు, కార్యకర్తలు పార్టీ కోసం తీవ్రంగా కష్టపడ్డారన్నారు. ప్రతిపక్ష పార్టీల బెదిరింపులు, కుట్రలను లెక్క చేయకుండా పని చేశారన్నారు. జగన్మోహన్‌రెడ్డి చిత్తశుద్ధి వల్లే పార్టీకి మంచి పేరు వచ్చిందన్నారు. జగన్‌ని ప్రజలు బలంగా నమ్ముతున్నారన్నారు. ప్రజలను ఇబ్బంది పెట్టేందుకు రాష్ట్రంలో ప్రతిపక్షాలు కొన్ని హింసాత్మక ఘటనలను పాల్పడ్డాయన్నారు. జిల్లాలో పోలింగ్ శాతం పెరగడం మరో శుభపరిణామమన్నారు. పెరిగిన పోలింగ్ శాతంతో వైసీపీకి కలిసొచ్చే అవకాశం ఉందన్నారు. ఉత్తరాంధ్రలో మరోసారి వైసీపీ ప్రభావం కనిపిస్తుందన్నారు.

## భూమికి సారవంతం - నవధాన్యాలతో సాధ్యం

గరుగుబిల్లి, మే 15, ప్రభాతవార్త



మండలంలోని ఖడ్గవలస గ్రామంలో ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులు ఈ ఖరీఫ్ సీజన్‌లో వేసుకోవడానికి సిద్ధంగా ఉన్న నవధాన్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో ఆయన మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులు భూమిని సారవంతం చేసుకోవాలన్నారు. అధిక దిగబడులు సాధించడానికి, నేలలో నీటి తేమను నిల్వ చేసుకోవడానికి, 20 నుంచి 30 విత్తన రకాలైన మిశ్రమం కలిగిన, నవధాన్యాలు వేసుకుని 45 రోజుల్లోపు భూమిలో కలియ దున్నాలన్నారు. దానివల్ల ప్రదాన పంటకు అవసరమైన సూక్ష్మ స్థూల పోషకాలు సమృద్ధిగా లబిస్తాయన్నారు. నవధాన్యాలు వేసుకోవడానికి రైతులను, కార్యకర్తలను సిద్ధం చేయడం జరుగుతుందని, వరి, రాగి వేసి రైతులు శ్రీ పద్ధతిలో వేసుకోవడం వల్ల అధిక దిగుబడులు సాధించడానికి ఆస్కారం కలుగుతుందన్నారు. వరి గట్లులపై చిక్కుడు, బెండ, బీర, బంతి తదితర వేసుకోవడం వల్ల అదనపు ఆదాయం లబిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎఫ్.జి.అన్నపూర్ణ, మండల ఇన్‌చార్జి వి.పోలినాయుడు, బి.ధనుంజయ, ఎన్.ప్రసాద్ రైతులు ఎరుకునాయుడు, పాలినాయుడు తదితరులు పాల్గొన్నారు.

## మృతి చెందిన వెలుగు సిసి కుటుంబానికి ఆర్థిక సాయం

పాచిపెంట, మే 15, ప్రభాతవార్త



వెలుగు ప్రాజెక్టులో పని చేసిన ఐ.అప్పల రాజు మృతికి మన్యం జిల్లా పార్వతీపురం వెలుగు సిబ్బంది సంతాపం తెలియజేస్తూ వారి కుటుంబానికి ఆర్థిక సహాయంగా రూ.60,600 అందజేశారు. మృతి చెందిన వెలుగు సిసి మక్కువ మండలంలో పని చేస్తున్నారని వెలుగు ఎపిఎం సన్నిబాబు తెలిపారు. పాచిపెంట వెలుగు ఎపిఎం జయకుమార్, జిల్లా వెలుగు సిబ్బంది, పాల్గొన్నారు.

## కాశీపట్నం ఆర్‌బికెలో చోరీ

మక్కువ, మే 15, ప్రభాతవార్త



మండలంలోని కాశీపట్నం రైతు భరోసా కేంద్రంలో రెండు రోజుల కిందట కంప్యూటర్, ప్రింటర్, టీవీ చోరీకి గురైనట్లు స్థానిక పోలీస్టేషన్‌లో ఆర్‌బికె సిబ్బంది ఫిర్యాదు చేశారు. అలాగే వెల్నెస్ సెంటర్‌లో పది రోజుల క్రితం కూడా డెస్కటాప్,మౌస్‌లు చోరీకీ గురయ్యాయి. వైద్యాధికారి హరికృష్ణ కూడా పోలీసులను సమాచారం అందజేశారు. ఈ మేరకు ఎస్.ఐ వెల్నెస్ సెంటర్‌ను పరిశీలించడం జరిగిందని వైద్యాధికారి తెలిపారు. ఈ మేరకు ఎస్.ఐ నర్సింహమూర్తి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## మండల ప్రజా ప్రయోజనాలపై సమీక్ష

ఆముదాలవలస, మే 15, ప్రభాతవార్త



మండలంలోని గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీరు, పారిశుద్ధ్యం అంశాలపై మండల సమావేశంలో సమీక్ష నిర్వహించారు. బుధవారం ఎంపీపీ తమ్మినేని శారదమ్మ అధ్యక్షతన అత్యవసర ప్రజా ప్రయోజనాల అంశాన్ని సమీక్షించేం దుకు ఈ సమావేశాన్ని నిర్వహించారు.



ఈ సందర్భంగా అక్కులపేట, బొబ్బిలిపేటల మధ్య రోడ్డు నిర్మాణం మధ్యలో ఆగడంతో ప్రయాణీకులకు ఇబ్బంది కలుగుతుందని ఎంపీటీసీ బొడ్డేపల్లి సుగుణ తెలిపారు. అలాగే అక్కులపేటలోని సిమెంట్ రహదారి నిర్మాణం చేపట్టడంతో పెద్దవీధి ఆ వెనుక ఉన్న వీధుల్లో మురికినీరు చేరి ఇబ్బంది కలిగిస్తుందని వివరించారు. పరిశీలించి తక్షణమే పరిష్కరించాలని ఎంపీపీ ఆదేశించారు. ఏర్పాటు చేసిన జలజీవన్ మిషన్ పనుల్లో ఏర్పడిన ఇబ్బందులను పరిష్కరించాలని ఎంపీటీసీలు, సర్పంచ్‌లు కోరారు. వేసవిని దృష్టిలో ఉంచుకుని తాగునీరు లేమి తలెత్తకుండా చూడాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో ప్రత్యేక ఆహ్వానితులు తమ్మినేని శ్రీరామ్మూర్తి, ఎంపీడీఓ ఎస్.వాసుదేవరావు, సర్పంచ్‌లు ఎన్ని రామచంద్రరావు, ఏఈ కె.రాంబాబు, ఎలక్ట్రికల్ ఏఈ రవికుమార్, ఉపాధిహామీ ఈసీ జి.రాము, తదితరులు పాల్గొన్నారు.

## 18వ వార్షికోత్సవ వేడుక జీ మహోత్సవం

గార మే 15, ప్రభాతవార్త

ఆసక్తికరమైన కథలతో, ఆకట్టుకునే కథనాలతో సాగుతున్న సీరియల్స్‌తో పాటు భిన్నమైన కాన్సెప్ట్‌లతో రూపొందుతున్న రియాల్టీ షోలు, ప్రత్యేక కార్యక్రమాలతో ప్రేక్షకులకు వినోదాన్ని పంచుతున్న జీ తెలుగు విజయవంతంగా 19 సంవత్సరాలు పూర్తి చేసుకుందని మీడియా ప్రతినిధి తెలిపారు. సరికొత్త కార్యక్రమాలతో అన్ని వయస్సుల ప్రేక్షకులను అలరించడమే లక్ష్యంగా సాగుతున్న జీ తెలుగు 19 వసంతాల వేడుక ప్రత్యేక కార్యక్రమం జీ మహోత్సవం మే 19న సాయంత్రం 6 గంటలకు ప్రసారం కానున్నదని తెలిపారు. ఈ వేడుకలో జయప్రద, రమ్యకృష్ణ, కాజల్ అగర్వాల్ వంటి ప్రముఖ సెలబ్రిటీలు పాల్గొన్నారని 19ఏళ్ల ప్రయాణం గురించి యాంకర్లు రవి, సిరి ఆసక్తికర విషయాలను పంచుకున్నారని, సీనియర్ జట్టుకి జయప్రద, జూనియర్ జట్టుకి రమ్యకృష్ణ నాయకత్వం వహించారని, ఈ ఇద్దరి గ్రాండ్ ఎంట్రీతో ఘనంగా మొదలైన పోటీ డ్రామా జూనియర్స్ అంత్యాక్షరి స్కిట్, 1980, 1990 దశకాల్లోని హిరో హిరోయిన్ల గెటప్‌లతో సాగిన ప్రదర్శనలతో ఆసక్తికరంగా సాగిందన్నారు. ఈ వేదికపై డ్రామా జూనియర్స్ పిల్లల అద్భుత ప్రదర్శనతో కె.విశ్వనాథ్, చంద్రమోహన్, శరత్‌బాబు వంటి తెలుగు సినిమా దిగ్గజ కళాకారులకు నివాళులు అర్పించారన్నారు. వైభవంగా జరిగిన ఈ కార్యక్రమం పాత, కొత్త, గతం, వర్తమానాన్ని ఏకతాటిపైకి తెచ్చిందని ఈ వేడుక జీ తెలుగు 19 సంవత్సరాలు విజయవంతమైన ప్రయాణానికి ప్రతీకగా నిలిచిందన్నారు.

## స్కూటీ డిక్కీలో నగదు చోరీ

ఇచ్ఛాపురం, మే 15, ప్రభాతవార్త

స్థానిక దాసన్నపేటకి చెందిన సింగింశెట్టి శ్రీను అనే వ్యక్తి స్కూటీలో రూ.3.50 లక్షలు చోరీకి గురైనట్లు పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. బ్యాంక్ నుంచి నగదు డ్రా చేసి డిక్కీలో పెట్టి దినవారి బజారులోకి వెళ్లి వచ్చేలోపు చోరీ జరిగింది. ఈ విషయంపై పోలీసులు పరిసరాల్లో సిసి ఫుటేజి పరిశీలిస్తున్నారు.

## ఎంపీ అభ్యర్థికి ముందస్తు శుభాకాంక్షలు

కోటబొమ్మాళి, మే 15, ప్రభాతవార్త



శ్రీకాకుళం పార్లమెంట్ నియోజకవర్గం టీడీపీ ఎంపీ అభ్యర్థి కింజరాపు రామ్మోహన్‌నాయుడుకు స్థానిక టీడీపీ నాయకులు ముందస్తు శుభాకాంక్షలు తెలిపారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బోయిన గోవిందరాజులు ఆధ్వర్యంలో పుష్పగుచ్ఛాలు అందజేసి దుశ్శాలువతో సత్కరించారు. వీరిలో టీడీపీ మండల అధ్యక్షుడు బోయిన రమేష్, సకలాభక్తుల వైకుంఠరావు, లాడి దాలెప్ప, బోయిన వెంకటేశ్వరరావు, కోరాడ గోపి, ఎస్.గణపతి తదితరులు ఉన్నారు.

## దంతలో ప్రశాంతంగా పోలింగ్



కోటబొమ్మాళి, మే 15, ప్రభాతవార్త

మండలం దంత గ్రామంలో పీఎస్ నెంబర్ 244లో సోమవారం ప్రశాంతంగా పోలింగ్ జరిగినట్లు టీడీపీ సీనియర్ కార్యకర్త (సివిల్ కాంట్రాక్టర్) చల్ల సింహాచలం బుధవారం తెలిపారు. ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు తన ఓటును రాత్రి వరకు క్యూలైన్‌లో ఉండి వినియోగించుకున్నం దుకు అందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

## పారాపురం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌లో పడి బాలుడు మృతి

### రిజర్వాయర్ సమీపంలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలంటూ స్థానికులు విన్నపం

కొత్తూరు, మే 15, ప్రభాతవార్త



కొత్తూరు మండలం పారాపురం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌లో మంగళవారం సాయంత్రం పదమూడు ఏళ్ల బాలుడు స్నానానికి దిగి మృతి చెందిన ఘటన చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే చీమలవలస జయమ్మ తన కన్నవారి స్వగ్రామమైన కొత్తూరు (రెల్లివీధి) ఓటు వేయడానికి ఆముదాలవలస మండలం బూర్జ గ్రామం నుంచి కుమారుడితో కలిసి వచ్చింది. ఉదయం పూట వేసవి వేడికి తట్టుకోలేక వీధిలోని కొంత మంది కుమారుడు అభితో కలిసి రిజర్వాయర్ గట్టుకు వెళ్లారు. రిజర్వాయర్‌లోని నీరును చూసి తల్లి జయమ్మ వద్దని చెబుతున్నా స్నానానికి దిగి లోతును తెలుసుకోలేక మునిగి అనంతలోకాలకు వెళ్లిపోయాడు. కుమారుడు మునిగిపోతున్న సమయంలో తల్లి రక్షించండంటూ కేకలు వేసినట్లు స్థానికులు చెబుతున్నారు. అదే సమయంలో స్థానిక యువకులు కొంత మంది



వచ్చి బయటకు తీసి వైద్యం కోసం స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. డ్యూటీలో ఉన్న వైద్యాధికారులు విద్యార్థి అభికి చికిత్సలు చేపట్టి అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. సమాచారం తెలుసుకున్న స్థానిక పోలీసులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసారు. అనంతరం శవ పంచనామా జరిపి పోస్టుమార్టం నిమిత్తం పాతపట్నం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఇదిలా ఉండగా మృతుడు అభి తండ్రి బూర్జలో ఎలక్ట్రికల్ లైన్‌మేన్‌గా పని చేస్తున్నట్లు తెలిసింది. కళ్లెదుటే కుమారుడు తిరిగిరాని లోకాలకు వెళ్లిపోవడంతో తల్లి జయమ్మ రోదన పలువురిని కంటతడి పెట్టింది. ఆమె రోధనను నిలువరించడం ఎవరి తరం కాలేదు. పారాపురం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌లో పడి మృత్యువాత పడిన మొదటి ఘటనగా చెప్పవచ్చు. ఘటన తెలుసుకున్న స్థానికులు తక్షణమే రిజర్వాయర్ సమీపంలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఇరిగేషన్ అధికారులను కోరుతున్నారు.

## బి.పి.నాయుడుకు ఘన సత్కారం

వీరఘట్టం, మే 15, ప్రభాతవార్త



జనసేన పార్టీ ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా కార్యదర్శిగా నియమితులైన బి.పి. నాయుడుకి బుధవారం మండలంలోని గిరిజన గ్రామమూన కుంబిడిలో జనసైనికులు ఘనంగా సత్కరించారు. ఈయనతో పాటు గ్రామ సర్పంచ్ గౌరీనాయుడు, జనసేన జిల్లా సంయుక్త కార్యదర్శి జనసేన జానిలను కూడా దుశ్శాలువలతో సత్కరించి మెమెంటోలను కూడా అందజేశారు. ఈ సందర్భంగా బి.పి.నాయుడు మాట్లాడుతూ జనసేన పార్టీ అభ్యర్థి నిమ్మక జయకృష్ణ గెలుపు కోసం ప్రచారం చేసిన జనసైనికులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో రానున్న రోజుల్లో జనసైనికులు దూసుకుపోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ క్రియాశీలక వలంటీర్ మత్స పుండరీకం, దత్తి గోపాలకృష్ణ, కోడూరు హరీష్‌కుమార్, మురళి, ఢిల్లేశ్వర్, శ్రీను, కుంబిడి జనసేన పార్టీ క్రియాశీలక సభ్యులు పాల్గొన్నారు.



## హరిజన వీధిలో నీటి కష్టాలు !

రాజాం, మే 15, ప్రభాతవార్త

రాజాం పురపాలక సంస్థ పరిధిలో ఉన్న పెద్ద హరిజనవీధిలో మంచినీటి పైపు మూడురోజుల క్రితం మరమ్మతులకు గురి కావడంతో మంచినీటి సరఫరా లేకపోవడంతో వీధివాసులు నానా అవస్థలు పడుతున్నారు. ఈ విషయాన్ని మున్సిపల్ అధికారులకు తెలియపర్చగా ఇంత వరకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో ఈ సమస్య ఎదురైందని స్థానికులు మున్సిపల్ అధికారుల తీరుపై మండి పడుతున్నారు. తక్షణమే మున్సిపల్ అధికారులు స్పందించి మరమ్మతులకు లోనైన పైపుల స్థానంలో కొత్తవాటిని అమర్చి నీటి సరఫరా పునరుద్ధరణ చేయవల్సిందిగా స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## ఓంద్రుజోల రైతు భరోసా కేంద్రంలో రైతులకు నవధాన్యాలు పంపిణీ



కొత్తూరు, మే 15, ప్రభాతవార్త

కొత్తూరు మండలం ఓంద్రుజోల సర్పంచ్ ప్రతినిధి గంధవరపు నాగేంద్ర ఆధ్వర్యంలో బుధవారం పలువురు రైతులకు పిఎండిఎస్‌లో భాగంగా నవధాన్యాలు పంపిణీ చేసినట్లు లబ్బ యూనిట్ ఇన్‌చార్జ్ కె.గోవిందరావు స్థానిక విలేకర్లకు తెలిపారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ రుతుపవనాలకు ముందు పంట పొలాల్లో నవధాన్యాలు (పిఎండిఎస్) సాగు చేయడం వలన వ్యవసాయ క్షేత్రాలకు కావల్సిన పోషక పదార్థాలు మొక్క వేర్లు నుంచి అందుతాయన్నారు. ముఖ్యంగా ప్రధాన పంటకు అయ్యే ఖర్చు రైతుకు తగ్గుతుందన్నారు. పిఎండిఎస్ వేసిన పొలంలో కలియదున్నడం వలన ప్రకృతి వ్యవసాయం సులువుగా చేయవచ్చని హాజరైన రైతులకు యూనిట్ ఇన్‌చార్జ్ గోవిందరావు వివరించారు. కార్యక్రమంలో ఓంద్రుజోల సర్పంచ్ ప్రతినిధి గంధవరపు నాగేంద్ర, లబ్బ యూనిట్ ఇన్‌చార్జ్ కె.గోవిందరావు, ఐసిఆర్‌పి ఎస్.ఆనందరావుతో పాటు ఎంపీటీసీ, రైతులు పాల్గొన్నారు.




వేసవి కాలం దృష్టిలో పెట్టుకుని కృత్విక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పూజారిపేటలో చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. గత 15 రోజులుగా ప్రతిరోజు చల్లని మజ్జిగను పంపిణీ చేయడం జరుగుతుందని కృత్విక్ ఫౌండేషన్ చైర్మన్ చిగురుపల్లి చిన్నా అన్నారు.
ప్రభాతవార్త-ఆముదాలవలస

శ్రీకాకుళం వార్త



## టెక్కలి మనదే !

### కార్యకర్తల సమావేశంలో దువ్వాడ శ్రీనివాస్



కోటబొమ్మాళి, మే 15, ప్రభాతవార్త

టెక్కలి నియోజకవర్గంలో వైసీపీ 15వేలు మెజార్టీతో గెలుస్తామని, రాష్ట్రంలో మళ్లీ జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అవుతారని టెక్కలి నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్ అన్నారు. బుధవారం స్థానిక వంశధార విద్యాసంస్థల ఆవరణలో నిర్వహించిన వైసీపీ కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఎన్నికల్లో కష్టపడి పని చేసిన ప్రతి కార్యకర్తకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ సంక్షేమ పథకాలు నచ్చి గతంలో కంటే ఎక్కువ శాతం ఓటర్లు ఎండను కూడా లెక్క చేయకుండా ఓటు హక్కును వినియోగించుకున్నారని వారి ముఖంలో తమ కార్యకర్తలను చూసి చిరునవ్వును చిందించడం తమ పార్టీకి సంతోషం నిచ్చిందని, ఈసారి టెక్కలి నియోజకవర్గానికి వైసీపీ ఎమ్మెల్యేగా నన్ను, పార్లమెంటు సభ్యునిగా పేరాడ తిలక్ అధిక మెజార్టీతో గెలుస్తామనే నమ్మకం మాకు కలిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రోణంకి ఉమామల్లేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు నూక సత్యరాజు, వైస్ ఎంపీపీలు దుక్క రోజా రామకృష్ణ, బోయిన నాగేశ్వరరావు, పీఏసిఎస్ అధ్యక్షులు బాడాన మురళి, వైఎస్సార్ సీపీ నాయకులు అన్నెపు రామారావు, బొడ్డు అప్పన్న, గడ్డవలస నాగభూషణరావు, సంపతిరావు హేమసుందరరాజు, పేడాడ వెంకటరావు, బమ్మిడి గణపతి, కవిటి రామరాజు, గురువెల్లి కేశవరావు, పూజారి సత్యం, బగాది దివాకర్, కాళ్ల సంజీవరావు, మెట్ట సింహాచలం, అల్లు కళ్యాణి, సింగుపురం వినోద్, నేతింటి అప్పలస్వామి, హనుమంతు గోవింద్, గొద్దు చిరంజీవి, కాళ్ల గణపతి, నేతింటి సింహాచలం, బల్లి కామరాజు, మెట్ట శాంతారావు, పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఘనంగా విమలాంబ పోలుబోతు ఈశ్వరీ మాత

## తృతీయ వార్షికారాధన కార్యక్రమం

### అధిక సంఖ్యలో హాజరైన భక్తులు

నెల్లిమర్ల, మే 15, ప్రభాతవార్త




నగర పంచాయితీ పరిధిలోని జరజాపుపేటలో ఆ గ్రామానికి చెందిన విమలాంబ ఈశ్వరి మాత మూడో వర్ధంతి వేడుకలు, వార్షిక ఆరాధన కార్యక్రమాలు బుధవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమం ఆమె భర్త, గరివిడి మండల విద్యాశాఖాధికారి అచలానంద పోలుబోతు రామారావు ఆర్యులు, వారి శిష్యులు ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా 4.30 గంటలకు మేలుకొలుపు, ప్రభాతసేవ నిర్వహించారు. అనంతరం 5.30 గంటలకు నగర సంకీర్తన కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే విమలాంబ ఈశ్వరి మాత చిత్ర పటాన్ని పల్లకిలో ఉంచి గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. 7 గంటలకు పతాకావిష్కరణ చేశారు. తర్వాత విమలాంబ ఈశ్వరి మాత సమేత శ్రీ అచలానంద పోలుబోతు రామారావార్యులు పాదుకా పూజను ఘనంగా నిర్వహించారు. తర్వాత జరజాపుపేటలోని ఆమె స్వగృహం వద్ద వైజ్ఞానిక, వేదాంత మహాసభ ను నిర్వహించారు. ఈ మహా సభకు విజయనగరానికి చెందిన శ్రీ నిత్య నిర్మలాంబ సీతామహలక్ష్మమ్మ సమేత శ్రీ బోధానంద చింతల రాజశేఖరాచార్యులు సర్వాధ్యక్షులుగా వ్యవహరించగా, బొబ్బిలికి చెందిన శ్రీ పూర్ణానంద మారోతు భావనా రుషి ఆర్యులు సభాధ్యక్షులుగా వ్యవహరించారు. కాగా దమరసింగికి చెందిన శ్రీపూర్ణానంద మొయిద సత్యం ఆర్యులు ఉపాధ్యక్షులుగా, కళింగపట్నంకు చెందిన శ్రీ నిష్కల్మషానంద తొండ్రంగి అప్పారావు ఆర్యులు గౌరవాధ్యక్షులుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో మహిబూబ్ నగర్ జిల్లా చిన్న చింతకుంటకు చెందిన శ్రీసచ్చిదానంద గంజి శ్రీనివాసాచార్యులు, తగరపువలస కు చెందిన బోధానంద పెంటపల్లి రామకృష్ణ తదితరులు కూడా ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మానవ జన్మను సార్ధకం చేసుకునేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. పెద్దల పట్ల గౌరవ భావం, మానవ సేవ పై ప్రత్యేక శ్రద్ధ, మానవత్వంతో వ్యవహరించడం, ఇతరులకు సహాయం, సేవ చేసే గుణాన్ని అలవర్చుకోవడం తదితర అంశాలను జీవితంలో భాగం చేసుకోవాలని సూచించారు. ఈ వర్ధంతి వేడుకలకు విజయనగరం, బొబ్బిలి, రణస్థలం, తగరపువలస, రెల్లివలస , విశాఖపట్నం ప్రాంతాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి హాజరైన వారికి కార్యక్రమ నిర్వాహకుడు, అచలానంద పోలుబోతు రామారావు ఆర్యులు, ఆయన కుమారులు, కుటుంబీకులు కృతజ్ఞతలు తెలిపారు.

## అంతు పట్టని ఓటరు నాడి.. గెలుపుపై ఎవరి ధీమా వారిదే



గజపతినగరం, మే 15, ప్రభాతవార్త

2024 సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి పోలింగ్ ప్రక్రియ ముగియడంతో ప్రస్తుతం గజపతి నగరం నియోజక వర్గంలో పోటీలో నిలిచిన ప్రధాన పార్టీ అభ్యర్దులు తమ తమ గెలుపు అవకాశాలపై కూడకలు, తీసివేతలు మొదలు పెట్టారు. ఇందులోభాగంగా మంగళ వారం రెండు పార్టీలు ప్రత్యేక సమావేశాలు నిర్వహించి పోలింగ్ బూత్‌లు వారీగా తమ తమ గ్రామ నాయకుల నుంచి ఓటర్లకు సంబంధించి వివరాలుసేకరించారు. ఏఏ బూత్‌లలో ప్లస్‌మైనస్ ఉందో వంటి లెక్కలతో తల మునకలయ్యారు. అయితే గెలుపుపై మాత్రం వౌకాపా ఆ్యర్ధి అప్పలనరసయ్య ఇటు కూటమి అభ్యర్ధి కొండపల్లి శ్రీనివాస్ సైతం ధీమాగా ఉన్నారు. గతంలో కంటే పోలింగ్ శాతం కూడా పెరగడం వల్ల ఎవరికి అనుకూలత, ఎవరి ప్రతి కూలత ఉందోనన్న చర్చ సాగుతన్నది. ప్రధానంగా ఆ నియోజక వర్గంలో మహిళలు ఓటింగ్ గణనీయంగా పెరగడం తమకు అనుకూలంగా మారుతుందన్న అంచనాలతో అధికార వైకాపా ఉంది. పోలింగ్ శాతం పెరగడం వల్ల తమకు అనుకూలిస్తుందని టిడిపి కూటమి వర్గీయులు లెక్కలు కడుతున్నారు. గత ఎన్నికల్లో 27వేల మెర్టీ సాధించిన బొత్స అప్పలరస్పయ్య ఈ ఎన్నికల్లో తాము తక్కువ మెజార్టీతోనైనా గెలుస్తామనే భావన బలంగా రాజకీయ విశ్లేషకుల నుంచి వినిపిస్తున్నది. ఉద్యోగులు, జన సైనికులు ఓటర్లు 90 శాతం తమ వైపే మొగ్గు చూపడంతో గెలుపు తమదే నన్న వాదన కూటమి వర్గీయుల నుంచి అదే స్థాయిలో వినిపిస్తూ ఉన్నది. ఏది ఏమయినా ఓటరు నాడిమాత్రం అంతు బట్టని విధంగా ఉంది. పోలింగ్ వరకు ఓటర్లు గుంభనంగానే ఉన్నారు. రెండు పార్టీలు ఇచ్చిన బహుమతులు సమానంగా స్వీకరించారు. ఈ రండు పార్టీల్లో ఏ ఒక్కరిని తిరస్కరించినట్లు కూడా కనిపించలేదు. పోలింగ్ కేంద్రాల వద్ద కూడా ఎటువంటి హడావుడిని కూడా ఈ సారి కనిపించలేదు. నిశ్శబ్దంగానే ఓటేశారు. ఎవరికి ఓటు వేశామని విషయాన్ని కూడావెల్లడించలేదు. తమ మనుసలో మాటని బయట పెట్టలేదు. ఎటువంటి అత్యుత్సాహం ప్రదర్శించలేదు. దీంతో రెండు ప్రధాన పార్టీలు గెలుసుపై బైటికి మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నాలోలోపల ఎవరి టెన్షన్ వారికి ఉందనే వాదనకూడా లేదకపోలేదు. మరి ఎవరి అంచనాలు నిజమవుతాయో చూడాలి. ఈ టెన్షన్ వీడాలంటే జూన్ 4 వరకు వేచిచూడల్సిందే.

## ఈసారి రాజాంలో పాగా వేసిందెవరు?

### కొద్ది రోజుల్లో తేలనున్న అభ్యర్థుల భవితవ్యం

రాజాం, మే 15, ప్రభాతవార్త

సార్వత్రిక ఎన్నికలు ముగిసిన వేళ అధికార పార్టీకి సంబంధించిన విశ్లేషకులు, అటు ప్రతిపక్ష కూటమి పార్టీకి సంబంధించిన విశ్లేషకులు గెలుపు మాదే అంటూ తెగేసి చెప్పుకొస్తున్నారు. వైసీపీ పార్టీ విశ్లేషకులు మాత్రం ఈసారి మాత్రం మళ్లీ ముచ్చటగా మూడోసారి నియోజకవర్గంలో వైసీపీ జెండా ఎగరడం ఖాయమంటున్నారు. అదే విధంగా కూటమి సంబంధించిన విశ్లేషకులు కూడా మాదే విజయమంటూ కేరింతలు కొడుతున్నారు. మరికొద్ది రోజుల్లో ఈవీఎంలో నిక్షిప్తం కాబడిన అభ్యర్థుల భవిత తేలనుంది. ఈసారి రాజాం నియోజకవర్గం ఎవరి వశం అవుతుందో తేలాల్సి ఉంది.

16-4pg10.qxd:16-4pg10.qxd 1/1/02 6:14 AM Page 1





# జాతీయ ఫెడరేషన్ కప్‌లో తజిందర్‌కు స్వర్ణం

**ఢిల్లీ:** జాతీయ ఫెడరేషన్ కప్ సీనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ షాట్‌పుటర్ తజిందర్‌పాల్ సింగ్ తూర్ పసిడి పతకంతో మెరిశాడు. భువనేశ్వర్ జరిగిన పురుషుల షాట్‌పుట్‌లో తజిందర్‌పాల్ ఇనుప గుండును 20.38 మీటర్ల దూరం విసిరి అగ్ర స్థానంలో నిలిచాడు.
ఇది తన వ్యక్తి గత మార్క్ 21.77 మీటర్లతో పాటు, ఒలింపిక్ క్వాలిఫయింగ్‌లోని 21.50 మీటర్ల కంటే తక్కువ కావడం విశేషం. మరోవైపు పురుషుల లాంగ్ జంప్‌లో జెస్విన్ ఆల్డ్రిన్ 7.99 మీటర్ల దూరంతో స్వర్ణం ఖాతాలో వేసుకున్నాడు.

# టేబుల్ టెన్నిస్‌లో మనికా అద్భుతం

## తొలి మహిళా ప్లేయర్‌గా రికార్డ్




**ఢిల్లీ:** టేబుల్ టెన్నిస్‌లో భారత ఐకాన్, యువ ప్లేయర్ మనిక బత్రా సంచలనం సృష్టించింది. తన కెరీర్‌లో మరో అరుదైన రికార్డును సృష్టించింది. సింగిల్స్‌లో అత్యుత్తమ ర్యాంకు అందుకున్న మొదటి మహిళగా రికార్డు కెక్కింది. ఇంటర్నేషనల్ టేబుల్ టెన్నిస్ ఫెడరేషన్ (ఐటిటిఎఫ్) విడుదల చేసిన టేబుల టెన్నిస్ ర్యాంకింగ్స్‌లో ప్రపంచ నంబర్ 24కు మనిక చేరుకుంది. అంతకు ముందున్న 39వ స్థానం నుండి ఏకంగా 15 స్థానాలు మెరుగుపర్చుకుంది. ఆకుల శ్రీజని అధిగమించి మరోసారి భారత్ టాప్ ర్యాంక్డ్ ప్లేయర్‌గా స్టేటస్ పొందింది. అంతే కాకుండా 25 ఏళ్ల వయసులో, టాప్ 25 సింగిల్స్ ర్యాంకింగ్స్‌లోకి ప్రవేశించిన మొట్టమొదటి భారతీయ మహిళా చరిత్ర క్రియేట్ చేసింది. 2019లో 24వ ర్యాంక్ అందుకుని సత్యన్ జ్ఞానశేఖరన్ రికార్డు సాధించాడు. భారతీయుడు సాధించిన అత్యుత్తమ సింగిల్స్ ర్యాంక్ ఇదే కావడం గమనార్హం. ఇప్పుడు ఇదే ఫీట్‌ని మనిక రిపీట్ చేసింది. కాగా గత వారం సౌదీ అరేబియా స్మాష్ టోర్నమెంట్‌లో మనిక, అద్భుతమైన ఆట తీరుతో ఆకట్టుకుంది. ఈ ప్రదర్శనతోనే ఆమె మెరుగైన ర్యాంక్ సాధించింది. టోర్నీలో ప్రపంచ నంబరు 2, చైనాకు చెందిన ఒలింపిక్ పతక విజేత వాంగ్ మాన్యును మనిక మట్టికరిపించింది. అనంతరం క్వార్టర్ ఫైనల్స్‌లో స్థానం సంపాదించడానికి ప్రపంచ వ్యాప్తంగా 14వ ర్యాంకింగ్‌లో ఉన్న నినా మిట్టల్ హామ్‌ను ఓడించింది. అయితే క్వార్టర్ ఫైనల్‌ల జపాన్‌కు చెందని హీనా హయాటాతో పోటీ పడి ఓడిపోయింది. ఇక మహిళల డబుల్స్‌లో సుతీర్థ ముఖర్జీ, ఐహికా ముఖర్జీ ఒక స్థానం మెరుగుపరుచుకుని 1వ స్థానానికి చేరుకున్నారు. అయితే థక్కర్, మనుష్ షా పురుషుల డబుల్స్ విభాగంలో మూడు స్థానాలు కోల్పోయి 15వ స్థానంలో నిలిచాడు. మిక్స్‌డ్ డబుల్స్‌లో మనిక, సత్యన్ జనోడీ ఒక స్థానం తగ్గి 24వ ర్యాంక్ పొందారు. కాగా పురుషుల సింగిల్స్ ర్యాంకింగ్స్‌లో ఆచంట శరత్ కమల్, సీజన్డ్ క్యాంపెయినర్, మూడు స్థానాలు కోల్పోయాడు. అయితే 40వ ర్యాంక్‌లో అత్యధిక ర్యాంక్‌లో ఉన్న భారతీయుడిగా తన హోదాను నిలబెట్టుకున్నాడు. అదే సమయంలో, మానవ్ ఠక్కర్, హర్మీత్ దేశాయ్ వరుసగా 62, 63 స్థానాల్లో నిలిచారు.

# అత్యాచారం కేసులో నేపాల్ క్రికెటర్‌కు ఊరట




**ఢిల్లీ:** అత్యాచారం కేసులో నేపాల్ క్రికెటర్ సందీప్ లామిచ్చెన్‌కు ఆ దేశ హైకోర్టులో ఊరట లభించింది. జిల్లా కోర్టు ఇచ్చిన ఎనిమిదేళ్ల జైలు శిక్ష తీర్పును కొట్టేస్తూ, అతడిని నిర్దోషిగా ప్రకటిస్తూ బుధవారం హైకోర్టు తీర్పు చెప్పింది. కాగా 2022లో కాఠ్ మాండూలోని ఓ హోటల్‌లో సందీప్ తనపై అత్యాచారానికి పాల్పడ్డాడంటూ ఓ మైనర్ బాలిక కోర్టును ఆశ్రయించింది. దీనిపై విచారణ చేపట్టిన నేపాల్ జిల్లా కోర్టు ఈ ఏడాది జనవరిలో సందీప్‌కు 8 సంవత్సరాల జైలు శిక్ష, జరిమానా విధించింది. ఈ తీర్పును సవాల్ చేస్తూ సందీప్ హై కోర్టును ఆశ్రయించాడు. తాజాగా విచారణ చేపట్టిన జస్టిస్ సూర్య దర్శన్, దేవ్ భట్టాతో కూడిన డివిజన్ బెంగ్ గతంలో జిల్లా కోరున ఇచ్చిన తీర్పును తోసిపుచ్చింది. మరోపక్క జూన్‌లో ప్రారంభం కానున్న టీ 20-2024 వరల్డ్ కప్ ఎంపికకు సందీప్ అందుబాటులో ఉండనున్నట్లు సమాచారం. అయితే ఇప్పటికే నేపాల్ 15 మందితో కూడిన జట్టును ప్రకటించింది. కానీ జట్టులో మార్పులు చేసుకునేందుకు ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ ఈ నెల 25 వరకూ సమయం ఇచ్చింది.

# టి 20 రెండో సెమీస్‌లో రిజర్వ్ డే నిల్

## వరల్డ్ కప్ సెమీస్‌లో షెడ్యూల్ మార్పు

## సమయం పొడిగింపుపై ఐసిసి సంచలన నిర్ణయం



**ఢిల్లీ:** టీ 20 ప్రపంచ కప్ 9వ ఎడిషన్‌కు కౌంట్ డౌన్ ప్రారంభమైంది. ప్రస్తుతం ఉత్కంఠ భరితంగా సాగుతున్న ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 17వ సీజను మరికొద్ది రోజుల్లో ముగియనుండగా, జూన్ 1 నుండి టీ 20 వరల్డ్ కప్ టోర్నీ ప్రారంభమవుతుంది. వెస్టిండీస్, అమెరికా గడ్డపై జరుగున్న ఈ ప్రపంచ కప్ టోర్నీలో 20 జట్లు పాల్గొంటున్నాయి. దీంతో లీగ్‌లో ఉత్కంఠ పెరిగింది. దీనికి సంబంధించిన షెడ్యూల్‌ను ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) ఇప్పటికే విడుదల చేసింది. దీని ప్రకారం జూన్ 1 నుండి ప్రారంభం కానున్న ఈ టోర్నీ అదే నెల 29న జరిగే ఫైనల్ మ్యాచ్‌తో ముగుస్తుంది. కాగా టోర్నమెంట్‌లో భాగంగా జూన్ 26, 27 తేదీల్లో సెమీ ఫైనల్ మ్యాచ్‌లు జరగనున్నాయి. తాజాగా వీటి షెడ్యూల్ విషయంలో ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ సంచలన నిర్ణయం తీసుకుంది. టి 20 ప్రపంచ కప్‌లో రెండవ సెమీ ఫైనల్ మ్యాచ్ 4 గంటలకు బదులుగా 8 గంటలు షెడ్యూల్ చేసింది. అంటే అదనంగా మరో 4 గంటల వ్యవధిని పొండిగించింది. ఈ లెక్కన రెండో సెమీ ఫైనల్ మ్యాచ్‌కు రిజర్వ్‌డ్ డే లేకుండా చేసింది. దీనికి బదులు మ్యాచ్ షెడ్యూల్ చేయబడిన రోజునే ఆటను పూర్తి చేయాలని ఐసీసీ భావిస్తోంది. ఈ నేపథ్యంలో రెండవ సెమీ ఫైనల్ మ్యాచ్ కోసం రిజర్వ్ డే లేకుండా పోయింది. ఈ మ్యాచ్ ముగిసిన మరుసటి రోజునే అంటే జూన్ 29వ తేదీన ఫైనల్ మ్యాచ్ జరగడమే ఇందుకు కారణం. మొదటి సెమీ ఫైనల్ జూన్ 26న ట్రినిడాడ్‌లో జరుగుతుంది. ఈ మ్యాచ్‌లో వర్షం కురిస్తే అంతర్జాతీయ క్రికెట మండలి దీనికి రిజర్వ్ డే ఉంచింది. ఒక వేళ అనుకున్న తేదీన వర్షం కారణంగా మ్యాచ్ రద్దయితే జూన్ 27న మ్యాచ్ జరగనుంది. రెండవ సెమీ ఫైనల్ మ్యాచ్ జూన్ 27న గయానాలో జరుగనుంది. ఈ మ్యాచ్ రాత్రి 8.30 గంటలకు ప్రారంభమవుతుంది. అదే రోజున మ్యాచ్ ముగియాల్సి ఉంటుంది. ఇందుకు గాను మ్యాచ్‌ను నాలుగు గంటల పాటు పొడిగించింది. అంటే రెండో సెమీ ఫైనల్ మ్యాచ్‌లో వర్షం పడితే ఈ టీ 20 మ్యాచ్ నిడివి ఎనిమిది గంటలు అవుతుంది. కాబట్టి రిజర్వ్ డే అవసరం లేదని ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ అంటోంది. కాగా ఈ ప్రపంచ కప్‌లో భారత్ గ్రూప్ ఎలో చోటు దక్కించుకుంది. ఈ గ్రూప్‌లో భారత్‌తో పాటు, పాకిస్థాన్, నెదర్లాండ్స్, కెనడా, అమెరికా జట్లు ఉన్నాయి. జూన్ 5వ తేదీన ఐర్లాండ్‌తో టీమిండియా తన తొలి మ్యాచ్ ఆడ నుంది. జూన్ 9వ తేదీన పాకిస్థాన్‌తో భారత్ హై ఓల్టేజీ మ్యాచ్ ఆడనుంది.

# ఇండియా, సౌతాఫ్రికా మధ్య మహిళా మ్యాచ్‌లు


## షెడ్యూల్ ఖరారు చేసిన బిసిసిఐ



**ఢిల్లీ:** దక్షిణాఫ్రికా, టీమిండియా మధ్య మహిళా క్రికెట్ మ్యాచ్‌లు ఖరారయ్యాయి. ఈ రెండు దేశాల మధ్య జూన్ 16 నుండి మ్యాచ్‌లు ప్రారంభం కానున్నాయి. దీనికి సంబంధించి భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) షెడ్యూల్ విడుదల చేసింది. ఈ రెండు దేశాల మధ్య మూడు వన్డేలు, ఒక టెస్ట్, మూడు టీ 20ల టోర్నీలో ఈ రెండు జట్లు పాల్గొనున్నాయి. ఈ నేపథ్యంలో సఫారీల అమ్మాయిల జట్టు వచ్చే నెలలో భారత్‌కు రానున్నారు. ముందుగా జూన్ 13వ తేదీన బెంగుళూరులో దక్షిణాఫ్రికా మహిళా జట్టు, బోర్డు ప్రెసిడెంట్ ఎలెవన్ టీమ్‌తో వన్డే వార్మప్ మ్యాచ్ ఆడనుంది. బెంగుళూరు వేదికగా జూన్ 16, 19, 23 తేదీల్లో మూడు వన్డే క్రికెట్ మ్యాచ్‌లు జరగనున్నాయి. అనంతరం టీమిండియా, దక్షిణాఫ్రికా రెండు జట్లు చెన్నై వెళతాయి. అక్కడ జూన్ 23వ తేదీ నుండి జూలై 1వ తేదీ వరకూ ఏకైక టెస్టులో పోటీ పడతాయి. ఇది పూర్తయిన తదుపరి చెన్నై వేదికగానే ఇండియా, దక్షిణాఫ్రికా రెండు జట్లు జూలై 5, 7, 9 తేదీల్లో మూడు టీ20 టోర్నీల్లో తలపడనున్నాయని భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు వెల్లడించింది.

# వాణిజ్యం

# 19.1 బిలియన్ డాలర్లకు చేరిన వాణిజ్యలోటు



**న్యూఢిల్లీ, మే 15:** భారత్ వాణిజ్య లోటు గత నెలలో 19.1 బిలియన్ డాలర్లుగా ఉంది. మార్చినెలలో 15.6 బిలియన్ డాలర్లు ఉన్న వాణిజ్య లోటు ఈసారి కొంతమేర పెరిగి 19.1 బిలియన్ డాలర్లకు పెరిగింది. వాణిజ్య ఎగుమతులు స్వల్పంగా పెరిగాయి. 1,06 శాతం పెరిగి 34.99 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. అంతకు ముందు ఏడాది ఇదే నెలలో 34.62 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. అలాగే భారత్‌కు దిగుమతులు 54.09 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. పదిశాతం పెరిగి 49.06 బిలియన్ డాలర్లుగా ఉన్నట్లు తేలింది. కొత్త ఆర్థిక సంవత్సరం ఎగుమతుల వృద్ధితో బోణీ జరిగిందని వాణిజ్యశాఖకార్యదర్శి సునీల్ భర్త్వాల్ అన్నారు. ఈ ఏడాది మార్చి నెలలో ఎగు మతులు 41.68 బిలియన్ డాలర్లకు తగ్గాయి. అంతకుముందు ఏడాది ఇదేనెలలో 41.96 బిలియన్ డాలర్ల వరకూ జరిగిన ఎగుమతులు మార్చిలో స్వల్పంగా తగ్గాయి. అలాగే ఏప్రిల్ నెలలో బంగారం దిగుమతులు కూడా గణనీయంగా పెరిగాయి. 3.11 బిలియన్ డాలర్ల దిగుమతులు జరిగినట్లు తేలింది. అదే మార్చిలో 1.53 బిలియన్ డాలర్లుంటే రెట్టింపుస్థాయిలో దిగుమతులు పెరిగాయి. ఇక చమురు దిగుమతులు పరంగాచూస్తే స్వల్పంగా తగ్గాయి. 17.23 బిలియన్ డాలర్ల నుంచి 16.46 బిలియన్ డాలర్లకు తగ్గినట్లు వాణిజ్యశాఖప్రకటించింది. సగటు ధోరణుల ఆధారంగానే బంగారం దిగుమతులు పెరుగుతున్నాయని, ఒక్కసారిగా అనూహ్యపెరుగుదల కాదని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా పసిడికి డిమాండ్ పెరుగుతోంది. భౌగోళిక వివాదాలు పెరుగుతున్న నేపథ్యంలో సురక్షితపెట్టుబడుల స్థావరాలవైపు మొగ్గుచూపిస్తున్న ఇన్వెస్టర్లు బంగారంపైనే ఎక్కువ పెట్టుబడులు పెడుతున్నారు. ప్రపంచదేశాల సెంట్రల్ బ్యాంకులు కూడా బంగారం నిల్వలను పెంచుకుంటున్నాయి. మార్చినెలాఖరునాటికి 8.15 శాతంపెరిగినట్లు తేలింది. ఇక సేవలరంగంలో ఎగుమతులు ఏప్రిల్‌నెలలో 29.576 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. దిగుమతుల పరంగా చూస్తే 16.97 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. మార్చినెలలో చూస్తే 28.54 బిలియన్ డాలర్ల ఎగుమతులు, 15.84 బిలియన్ డాలర్ల దిగుమతులు నమోదయినట్లు వాణిజ్యశాఖ కార్యదర్శి వెల్లడించారు.

# ఎల్ఐసికి సెబి గ్రీన్ సిగ్నల్..

**ముంబై, మే 15:** ప్రభుత్వ యాజమాన్యంలోని అతిపెద్ద బీమా సంస్థ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సంస్థ. బుధవారం కంపెనీకి సెబి నుంచి కీలకమైన అనుమతి లభించడంతో స్టాక్ ఇంట్రాడేలో 4శాతానికిపైగా లాభపడింది. వివరాల్లోకి వెళితే మార్కెట్ రెగ్యులేటర్ సెబి ఎల్ఐసికి కంపెనీలో 10 శాతం పబ్లిక్ షేర్ హోల్డింగ్ కలిగి ఉండేందుకు గడువును 3యేళ్లపాటు పొడిగించింది. ఎల్ఐసి షేర్ హోల్డింగ్ నిబంధనను అందుకునేందుకు డెడ్ లైన్ తాజా పరిణామాలతో మే 16, 2027 వరకు పొడిగించబడింది. వాస్తవానికి కంపెనీ ఐపిఒ ద్వారా దేశీయ స్టాక్ మార్కెట్లలోకి అరంగేట్రం చేసి పబ్లిక్‌గా మారిన దాదాపు రెండు సంవత్సరాల తర్వాత తాజా పరిమాణం చోటు చేసుకుంది. దీంతో ఎన్ఎస్ఇలో కంపెనీ షేరు ధర ఒక్కోటి 4.15శాతం లాభంతో రూ.969.65 వద్ద ట్రేడింగ్ కొనసాగించాయి. వాస్తవానికి మార్చి31, 2023 నాటికి ఇన్సూరెన్స్ దిగ్గజంలో పబ్లిక్ షేర్‌హోల్డింగ్ 3.5శాతంగా ఉంది. అయితే సెబి సూచన ప్రకారం కంపెనీ 10శాతం కనీస పబ్లిక్ వాటాను సాధించడానికి రానున్న మూడేళ్ల కాలంలో 6.5శాతం వాటాను తగ్గించుకోవాల్సి ఉంది. కనీస పబ్లిక్ షేర్ హోల్డింగ్ నిబంధనలు అన్ని లిస్టెడ్ కంపెనీలకు కనీసం 25శాతం

భారతీయ జీవన బీమా నిగమ
LIFE INSURANCE CORPORATION OF INDIA

పబ్లిక్ ఫ్లోట్‌ను తప్పనిసరిగాఉంది. మే 2022లో ఎల్ఐసి కంపెనీ దేశంలోనే అతిపెద్ద ఐపిఒను ఈక్విటీ మార్కెట్లలోకి ఫ్లోట్ చేసింది. దీనిలో భారత ప్రభుత్వం కంపెనీలోని తన 3.5 శాతం వాటాని ఏకంగా రూ.21వేల కోట్లకు విక్రయించింది. అయితే కంపెనీ షేర్ల లిస్టింగ్ పెట్టుబడిదారులకు కన్నీటిని మిగిల్చిన విషయం ఇప్పటికీ చాలా మంది మర్చిపోలేదు.

# ఇన్వెస్టర్లకు నిర్మలమ్మ హామీ..

**న్యూఢిల్లీ, మే 15:** బిజెపి కూటమి ఎన్డీఏ దేశంలో ఊహించిన స్థాయిలో మెజారిటీ సీట్లను గెలవకపోవచ్చనే అంచనాలు మార్కెట్లలో కల్లోలం సృష్టిస్తున్నాయి. వాస్తవానికిఎన్నికలకు ముందు స్టాక్ మార్కెట్లు ఫలితాలకు అనుగుణంగా ప్రతిస్పందిస్తుంటాయి. రెండు రోజుల కిందట దేశీయ ఈక్విటీ మార్కెట్లలో పతనంపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఒక ఇంటర్వ్యూలో స్పందించారు. షేర్ మార్కెట్ల పతనాన్ని నేరుగా ఎన్నికలతో ముడిపెట్టలేమని చెప్పారు. అలాగే ఎన్నికల ఫలితాల రోజుల స్టాక్ మార్కెట్లు భారీగా పెరుగుతాయని, మళ్లీ అధికారంలోకి బిజెపి కూటమి ఎన్డీఏ వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. 400 కంటే ఎక్కువ సీట్ల మెజారిటీతో తిరిగొస్తామన్న ఆయన ఇన్వెస్టర్లు కొనుగోళ్లను కొనసాగించొచ్చని చెప్పకనే చెప్పారు. దీంతో మార్కెట్లు ఒక్కసారిగా నష్టాల నుంచి తిరిగి పుంజుకున్న విషయం విదితమే. తాజాగా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ దేశీయ స్టాక్ మార్కెట్లలో కొనసాగుతున్న అస్థిరతపై స్పందించారు. భారత మార్కెట్లు, ఇన్వెస్టర్లు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. స్టాక్ మార్కెట్ పాలసీ స్థిరత్వం, పన్ను స్థిరత్వం, కచ్చితత్వంపై పనిచేస్తున్నారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో కూడా బిజెపి మళ్లీ మంచి సంఖ్యాబలంతో అధికారంలోకి తప్పక వస్తుందని, ఈ విషయంలో ఎలాంటి సందేహాలు అవసరం లేదని హామీ ఇచ్చారు. ప్రధానిగా మోడీ మూడో విడత కూడా వస్తారనే నమ్మకం తనకు పూర్తిగా ఉందని నిర్మలమ్మ ధీమా వ్యక్తం చేశారు. సుస్థిరమైన ఆర్థికానికి మార్కెట్‌కు స్థిరత్వం అవసరమని, దానిని ప్రధాని మోడీ అందిస్తారన్నారు. భారత స్టాక్ మార్కెట్ ఊహించిన దాని కంటే మెరుగైన పనితీరును కనబరిచిందన్నారు. ప్రపంచవ్యాప్తంగా అనేక మార్కెట్లలో అనిశ్చితి ఉన్నప్పటికీ, భారత్ మంచి పనితీరు కనబరుస్తోందని ఆర్థిక మంత్రి వెల్లడించారు.



ద్రవ్యోల్బణం తగ్గుముఖం పడుతునవేళ దేశీయ వృద్ధి అంచనాలు బాగున్నాయని పేర్కొంటూ ఇన్వెస్టర్లలో బలంనింపే ప్రయత్నం చేశారు. బలమైన భారత మార్కెట్లలో విదేశీ ఇన్వెస్టర్లు తమ సొమ్మును ఉంచేందుకు ఆసక్తిగా ఉన్నట్లు తెలిపారు. విదేశీ స్టాక్ మార్కెట్లలోని ఇన్వెస్టర్లు టి ప్లస్ ఒ సెటిల్‌మెంట్ లాంటి వ్యవస్థను ఊహించలేరని ఆర్థికమంత్రి అన్నారు. సాంకేతికత వినియోగం భారత మార్కెట్లలో సామర్థ్యాన్ని పెంచినట్లు చెప్పారు. అలాగే ఎంఎస్‌సిఐ ఇండెక్స్‌లో భారతదేశం వాటా గతంలో 6శాతం నుంచి ప్రస్తుతం 14శాతానికి పెరిగిందని వెల్లడించారు. ఈ క్రమంలోనే కాంగ్రెస్ సంపద పునర్విభజన విధానం మొత్తం ఆర్థిక వ్యవస్థను పాడు చేస్తుందన్నారు. ప్రతి వ్యక్తి ప్రతి ప్రొఫెషనల్ ముందుకు వెళ్లాని కోరుకుంటారని చెప్పారు. ఇదే క్రమంలో ప్రభుత్వ బ్యాంకుల్లో పెట్టుబడుల ఉపసంహరణ ప్రణాళికలో ఎలాంటి మార్పులు ఉండబోవని పేర్కొన్నారు.

# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మే 15:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం నష్టాల్లో ముగిసాయి. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకులో అమ్మకాల ఒత్తిడి, విదేశీ ఇన్వెస్టర్ల విక్రయాలు సూచీలను పడేశాయి. దీంతో మూడు రోజుల వరుస లాభాలకు బ్రేక్ పడింది. ఉదయం 73,200.23 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమై, చివరికి 117.58 పాయింట్లు నష్టపోయి 72,987.03 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 17.30 పాయింట్లు క్షీణించి 22,200.55 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ 83.50 రూపాయలుగా ఉంది. భారతీఎయిర్ టెల్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఎన్‌టిపిసి, మహీంద్రా అండ్ మహీంద్రా, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్ వంటి షేర్లు లాభపడగా, ఏసియన్ పెయింట్స్, టాటా మోటార్స్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, సన్‌ఫార్మా వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లలో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 82.46 డాలర్ల వద్ద కొనసాగుతోంది. ఆసియా మార్కెట్లలో టోక్యో లాభపడగా, షాంఘై మార్కెట్లు నష్టపోయాయి.




# కొత్త వ్యాపారంలోకి అంబానీ డాటర్..

**ముంబై, మే 15:** దేశంలో అత్యంత సంపన్న వ్యాపార సంస్థల్లో ఒకటి రిలయన్స్ గ్రూప్. అంబానీ నేతృత్వంలో కంపెనీ అనేక కొత్త వ్యాపారాల్లోకి గత కొన్నేళ్లుగా ప్రవేశించిన విషయం విదితమే. అయితే అంబానీ వారసులు పగ్గాలు చేపట్టిన తర్వాత ఈ దూకుడు మరింత వేగవంతం అయింది. ముఖ్యంగా ఇషా అంబానీ చేతిలో పడిన తర్వాత రిలయన్స్ రిటైల్ వ్యాపారం ఊహించని ఎదుగుదలను చూస్తోంది. ఈ క్రమంలోనే రిలయన్స్ గ్రూప్ మరో కొత్త వ్యాపారంలోకి అడుగుపెట్టాలని చూస్తోంది. రిలయన్స్ రిటైల్ వెంచర్స్ 150 బిలియన్ డాలర్ల డయాగ్నస్టిక్ హెల్త్ కేర్ రంగంలో తన వ్యాపారాన్ని విస్తరించేందుకు సిద్ధమవుతోందని వెల్లడైంది. ఈ రంగంలో రూ.వెయ్యి నుంచి రూ.3వేల కోట్లను పెట్టుబడిగా పెట్టడం ద్వారా ఈ వ్యాపారంలో ఉన్న ఏదైనా కంపెనీని కొనుగోలు చేయాలని ప్రయత్నిస్తోంది. కొత్త కంపెనీని ఏర్పాటు చేయడం కంటే డెడికేటెడ్ డయాగ్నోస్టిక్ సర్వీసెస్ సంస్థలో మెజారిటీ వాటాను కొనుగోలు ఉత్తమమని కంపెనీ భావిస్తోంది. ఇందుకోసం ముఖేష్‌అంబానీకి చెందిన సంస్థ ప్రస్తుతం దేశ వ్యాప్తంగా ఉనికిని కలిగి ఉన్న ప్లేయర్ కోసం వెతుకుతున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే రిలయన్స్ గ్రూప్ ఆన్‌లైన్ ఫార్మసీ నెట్‌మెడ్స్‌ను కలిగి ఉంది. ఇది థైరోకేర్, హెల్తీయన్స్ వంటి ఇతర సంస్థలతో టై-అప్‌ల ద్వారా పాథాలజీ సేవలను అందిస్తుంది. నెట్‌మెడ్స్ ఇప్పటికే ఇతర సంస్థల సహకారంతో పాథాలజీ సేవలను అందచేస్తుండగా, రిలయన్స్ రిటైల్‌వెంచర్స్ భారతదేశం అంతటా ఫిజికల్ లాబొరేటరీల నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేయడానికి, విస్తృత శ్రేణి రోగ నిర్ధారణ సేవలను అందించడానికి, స్కేలబిలిటీని పెంచడానికి సొంతంగా డయాగ్నస్టిక్ కంపెనీని స్థాపించాలని భావిస్తోంది. దీనికి ముందు 2020లో రిలయన్స్ రిటైల్ వెంచర్స్ మెజారిటీ వాటాను రూ.620 కోట్లకు కొనుగోలు చేసింది. డయాగ్నొస్టిక్ హెల్త్‌కేర్ రంగం వృద్ధికి సిద్ధంగా ఉండడంతో దేశంలోని పెద్దఆటగాళ్లు ఈ రంగంపై ప్రస్తుతం దృష్టిసారిస్తున్నారు. రేటింగ్ ఏజెన్సీ క్రిసిల్ ఏప్రిల్‌లో విడుదలచేసిన నివేదిక ప్రకారం డయాగ్నోస్టిక్ కంపెనీలు 2025 ఆర్థిక సంవత్సరంలో ఆదాయంలో 10-11 శాతం వృద్ధిని నమోదు చేయడానికి సిద్ధంగా ఉన్నాయని అంచనా వేసింది. ప్రధానంగా టైర్-2,3 నగరాల్లో సమగ్ర నివారణ ఆరోగ్య ప్యాకేజీల కోసం పెరుగుతున్న డిమాండ్‌ఇందుకుకారణం.



# గో డిజిట్ ఐపిఒ షురూ..

**ముంబై, మే 15:** ఆన్‌లైన్ వేదికగా బీమా ఉత్పత్తులను విక్రయించే 'గో డిజిట్ ఇన్సూరెన్స్ లిమిటెడ్' ఐపిఒ బుధవారం ప్రారంభ మైంది. మే 17 వరకు ఇన్వెస్టర్లు షేర్ల కోసం బిడ్లు దాఖలు చేయొచ్చు. షేరు ధరల శ్రేణి రూ.258-272. గరిష్ట ధర వద్ద రూ.2,615 కోట్లు సమీకరించేందుకు కంపెనీ సిద్ధమైంది. రిటైల్ ఇన్వెస్టర్లు రూ.14,960తో కనీసం 55 షేర్లకు బిడ్లు దాఖలు చేయాల్సి ఉంటుంది. ఈ ఐపిఒలో గో డిజిట్ రూ.1,125 కోట్లు విలువ చేసే కొత్త షేర్లను జారీ చేస్తోంది. మరో రూ.1,490 కోట్ల షేర్లను ఆఫర్ ఫర్ సేల్ కింద అందుబాటులో ఉంచుతోంది. క్లెయింట్ల సర్దుబాటు, మూలధనం, సాధారణ కార్పొరేట్ అవసరాలకు ఈ నిధులను వినియోగించనున్నట్లు కంపెనీ తెలిపింది. ఈ కంపెనీలో గో డిజిల్ ఇన్ఫోవర్క్స్ సర్వీసెస్‌కు 83.3 శాతం వాటాలున్నాయి.




ప్రముఖ క్రికెటర్ విరాట్ కోహ్లి, ఆయన సతీమణి అనుష్క శర్మకు ఇందులో పెట్టుబులు ఉన్నాయి. ఈ ఐపిఒలో వారు తమ వాటాలేమీ విక్రయించడం లేదు. ఈ ఐపిఒలో అర్హత గల సంస్థాగత ఇన్వెస్టర్లకు 75శాతం, సంస్థాగతేతర ఇన్వెస్టర్లకు 15శాతం, రిటైల్ ఇన్వెస్టర్లకు 10శాతం వాటాలను రిజర్వ్ చేశారు. గో డిజిట్ వాహన, ఆరోగ్య, ప్రయాణ, ఆస్తి, మెరైన్ సహా వివిధ రకాల బీమా ఉత్పత్తులను విక్రయిస్తుంది. భారత్‌లో ఏర్పాటైన తొలి జీవిత బీమాయేతర కంపెనీ ఇది. 2022 ఆగస్టులో ఈ కంపెనీ ఐపిఒకు దరఖాస్తు చేసుకుంది. కానీ ఉద్యోగుల స్టాక్ అప్రియేషన్ రైట్స్ స్కీమ్‌లో కొన్ని నిబంధనల అమలు కారణంగా అప్పుడు పట్టాలెక్కలేదు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.